


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :150 బుధవారం , సెప్టెంబర్ 17, 2025, పేజీలు -20 వెల :5/-


## నేడు ప్రజాపాలన దినోత్సవం

**పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సిఎం**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)తెలంగాణ విమోజన దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఈనెల 17వ తేదీ బుధవారం నాడు ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లా ఇంచార్జీ మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది .సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని - మిగతా2లో

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

**-మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి**
**-సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష**

**రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన**



సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులకు సూచిం చారు . డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం నాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం లో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జటిలం చేయవద్దని అటవీశాఖ అధికా రులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50- మిగతా2లో

## ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం.. రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



**మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు 20మందికి నియామక పత్రాలు అందచేత**

### అంధ విద్యార్థులకు సిఎం చేతుల మీదుగా వాద్యపరికరాలు అందచేత

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

అంధ విద్యార్థులకు సంగీత వాయిద్య పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లు పంపిణీ చేసారు. 2

### ప్రిజన్ డ్యూటీమీట్ విజేతలకు సిఎం అభినందనలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

7వ ఆలిండియా ప్రిజన్ డ్యూటీ మీట్‌లో వివిధ పోటీలలో పతకాలు సాధించిన వారిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. - మిగతా2లో



## విమోచనపై మాటమార్చిన నేతలు

**-తెలంగాణ చరిత్రపై వక్రభాష్యం -బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) సెప్టెంబర్ 17ను విమోచన దినంగా జరుపుకోవడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని గౌరవించడమేనని మాజీ ఎమ్మెల్సీ, బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అన్నారు. బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా దీనిని విస్మరించిందని అన్నారు. వీరికి కూడా మజ్లిస్ భయం పట్టుకుందన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి - మిగతా2లో



## రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

**పాక్‌తో క్రికెట్ ఆడడంపై కెటిఆర్ విమర్శలు**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు.పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు.వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు - మిగతా2లో

## జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

**ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి**
**ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన**



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. ►► 2లో



## త్వరలో మహిళా పాలసీ ప్రకటిస్తాం మంత్రులు సీతక్క, సురేఖ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని రాష్ట్ర మంత్రులు డి. అనసూయ సీతక్క, కొండా సురేఖలు అన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించే దిశలో పని చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రులు సూచించారు. మంగళవారం సచివాలయంలో జరిగిన తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం లోగో ఆవిష్కరణ, సర్వ సభ్య సమావేశంలో మంత్రులు సీతక్క, సురేఖ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ్యులుగా ఎన్నికైన మహిళ ఉద్యోగులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి డి. అనసూయ సీతక్క మాట్లాడుతూ, మహిళలకు 2లో

## ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి



**కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు తుమ్మల వినతి**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వాలని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌ను కోరామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రులతో సమావేశం అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు. ఎరువుల విషయంలో రైతులకు వచ్చిన ఇబ్బందులను కూడా ప్రస్తావించాం. - మిగతా2లో

### కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి

**బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి**
**కేంద్రమంత్రులను కోరిన మంత్రి తుమ్మల**

## పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

**గ్రూప్-1 ర్యాంకర్లు కష్టపడి చదివారు**
**వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు**
**మీడియా సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దని గ్రూప్-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే కోట్లు పెట్టి కొన్నారని అభాండాలు వేస్తున్నారని వాపోయారు. రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత డబ్బే ఉంటే తమ పిల్లఉ ఉద్యోగాలు కొనుక్కోవాల్సిన ఖర్మ లేదన్నారు. ఇటీవలి హైకోర్టు తీర్పు, వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గ్రూప్-1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు కొందరు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. 2లో

## బెట్టింగ్ యాప్స్ కేసు

**సోనూసూద్ సహా ఇద్దరు క్రికెటర్లకు ఇడి సమన్లు** 2

## నల్లగొండ ఫోక్సో కోర్టు సంచలన తీర్పు

**బాలికపై అత్యాచారం కేసులో కామంధుడికి 24 ఏళ్ల జైలు**

## విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఎసిబి సోదాలు 2

**200 కోట్ల మేర ఆస్తుల గుర్తింపు**
**2కోట్ల నగదు పట్టివేత**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ ఇల్లు, ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ (ఆఈఇ) అధికారులు సోదాలు నిర్వహించారు. 2

## వివేకా హత్య కేసులో మళ్లీ దర్యాప్తు

**సిబిఐకి సుప్రీం ధర్మాసనం అనుమతి**
**ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలుకు సునీతకు ఆదేశం**



(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కాంగ్రెస్ మాజీ ఎంపీ, దివంగత నాయకుడు వైఎస్ వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఐ దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేయాలని సునీతకు సుప్రీం ధర్మాసనం సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. పిటిషన్ దాఖలు చేసిన ఎనిమిది వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ట్రయల్ కోర్టును జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం ఆదేశించింది.మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ధర్మాసనం ఆదేశించింది. సీబీఐ తదుపరి దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టు నిర్ణయం వెలువడే వరకు అన్ని బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ వాయిదా వేసింది సుప్రీంకోర్టు. మంగళవారం నాడు వివేకానంద రెడ్డి హత్య కేసుపై సుప్రీంకోర్టు లో విచారణ జరిగింది. 2లో


12

## నేడు ప్రధాని మోడీ జన్మదినం

## ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్ 12

**మెరుపు వరదలతో ఇళ్లు,రోడ్లు ధ్వంసం**

## నేడు ప్రజాపాలన దినోత్సవం

-మొదటి పేజీ **తరువాయి:** సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. పబ్లిక్ గార్డెన్ జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశం ఇస్తారు. డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనుండగా మంత్రులు వివేక్ మెదక్ జిల్లాలో, కొండా సురేఖ, వరంగల్‌లో, అడ్లూరి లక్ష్మణ్, కరీంనగర్‌లో, భద్రాద్రి కొత్తగూడెం తుమ్మల నాగేశ్వరరావు, మహబూబ్‌నగర్ జూపల్లి కృష్ణారావు, ములుగు సీతక్క, రంగారెడ్డిలో శ్రీధర్‌బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహా తదితరులు జెండా ఎగురేయనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తుండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తోంది.

### త్వరలో మహిళా పాలసీ ప్రకటిస్తాం : మంత్రులు సీతక్క, సురేఖ

-మొదటి పేజీ **తరువాయి:** మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో అద్భుతంగా ప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తున్నారని అన్నారు. మహిళకు ఉద్యోగం అంటేనే అదనపు బాధ్యత అని, ఒకవైపు కుటుంబ బాధ్యతలు, మరొకవైపు వృత్తి బాధ్యతలు రెండిటిని ఏకకాలంలో నెరవేర్చుతున్న మహిళా ఉద్యోగులను ప్రశంశించారు. కుటుంబ బాధ్యతలు, వృత్తి బాధ్యతల్లో మహిళలు నిత్యం ఒత్తిడిలకు గురువుతున్నారని, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా చూసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించేందుకు మహిళ ఉద్యోగులందరితో ఈనెల 22న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు ఇచ్చే సూచనలు, సలహాల మేరకు ఒక నూతన మహిళా పాలసీని తేవడానికి పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు 67 లక్షల మంది మహిళలతో పని చేస్తున్నాయని వివిధ రంగాలలో మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నాయని, ఇటీవలనే మహబూబ్ నగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కేవలం ఒక నెలలో 13 లక్షల రూపాయలు అర్జించారని తెలిపారు.

### ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

-మొదటి పేజీ **తరువాయి:** అధికంగా దిగుమతులపై ఆధారపడినందున ఇబ్బందులు వస్తున్నాయి. రైతులను కాపాడే విషయంలో కొన్ని చర్చలు జరిగాయి. 1968లో చేసిన విత్తన చట్టానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన చట్టాన్ని ఆమోదించాలని కోరాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు దిగుమతి సుంకాలు పెంచాలని కోరాం.కొత్తగూడెం విమానాశ్రయం గురించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో చర్చించాం. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధంచి భూ సేకరణ పూర్తయిందని తెలిపాం. కేంద్ర ఉక్కుశాఖమంత్రి కుమారస్వామిని కలిసి బయ్యారం స్టీల్ విషయంలో రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

### బెట్టింగ్ యాప్స్ కేసు

-మొదటి పేజీ **తరువాయి:** మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనెల 22న మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూసూద్ విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించింది. నిషేధిత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లావాదేవీల్లో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడీ ఉతప్పను ప్రశ్నించనుంది. ఈ కేసులో ఇప్పటివరకు ముగ్గురు మాజీ క్రికెటర్లకు సమన్లు అందాయి. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవలే ఈడీ ప్రశ్నించింది. ఇదే కేసులో టీఎంసీ మాజీ ఎంపీ, నటి మిమి చక్రవర్తిని ఈడీ సోమవారం విచారించి ఆమె వాగ్మూలం నమోదు చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ- చేసినట్లు- దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు రూ.కోట్లు- దండుకొని పన్నులు ఎగవేసినట్లు- వెల్లడైంది. వెబ్‌సైట్ ప్రకారం గత 18 ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. స్పోర్ట్స్ ఈవెంట్లపై పందెం కాస్తే ఎక్కువ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. 70 భాషల్లో ఈ యాప్ ఉండటం గమనార్హం.

### నల్లగొండ ఫోక్సో కోర్టు సంచలన తీర్పు

-మొదటి పేజీ **తరువాయి:** మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పోక్సో, నిర్భయ, దిశ లాంటి ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా వారిపై అఘాయిత్యాలు మాత్ర ఆగడం లేదు. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా కొందరు కామాంధులు రాక్షసత్వంగా ప్రవర్తిస్తున్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు ఒడిగడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆడవారు ఒంటరిగా కనిపిస్తే చాలు అత్యాచారాలకు పాల్పడుతన్నారు. విచక్షణ మరచి దారుణాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్గొండ పోక్సో న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. 2023 సంవత్సరం మార్చి నెలలో అన్నెపర్రి గ్రామానికి చెందిన మర్రి ఊషయ్య అనే 60 ఏళ్ల వ్యక్తి, 4వ తరగతి విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నల్లగొండ పోక్సో కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. అయితే తాజాగా విచారణ ముగియడంతో.. కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఊషయ్యకు 24 ఏళ్ల కారాగార శిక్ష, రూ. 40 వేల జరిమానా విధిస్తూ.. కోర్టు తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.పోక్సో కోర్టు తీర్పుపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

### విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఎసిబి సోదాలు

-మొదటి పేజీ **తరువాయి:** ఈ దాడుల్లో అక్రమ ఆస్తులు భారీగా బయటపడ్డాయి. ఏసీబీ బృందాలు ఒకేసారి 18 చోట్ల సోదాలు నిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఇంకా అంబేద్కర్, ఆయన బినామీలు, బంధువులకు సంబంధించిన ఇళ్లలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు రూ. 200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉన్నట్లు- ఏసీబీ గుర్తించింది. ప్రతి పనికి లంచం తీసుకునే అలవాటు అంబేద్కర్‌కు ఉన్నట్లు- ఆరోపణలున్నాయి. గచ్చిబౌలిలో ఉన్న అంబేద్కర్ బినామీ సతీష్ ఇంట్లో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రూ. 2 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, గచ్చిబౌలిలో ఒక ఖరీదైన భవనాన్ని కూడా గుర్తించారు. అంతేకాకుండా, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో అంబేద్కర్‌కు 10 ఎకరాల వ్యవసాయ భూమి, వెయ్యి గజాల్లో ఫామ్‌హౌస్ ఉన్నట్లు-గా అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో లభించిన వ్యవసాయ భూముల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు భాగం పంచుకున్నారనే దానిపై విచారణ కొనసాగుతోంది.

### వివేకా హత్య కేసులో మళ్లీ దర్యాప్తు

-మొదటి పేజీ **తరువాయి:** ఈ విచారణ సందర్భంగా తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కోర్టుకు సీబీఐ తెలిపింది. పిటిషనర్ ఈ కేసులో ఇంకా దర్యాప్తు చేయాలని కోరుతున్నారని.. అందుకు కోర్టు తగిన ఆదేశాలిస్తే తాము దర్యాప్తు కొనసాగిస్తామని సీబీఐ పేర్కొంది. సీబీఐ అభిప్రాయాన్ని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో ఇంకా దర్యాప్తు చేయాలని పిటిషనర్ కోరుతున్నారని, అందుకు కోర్టు తగిన ఆదేశాలు ఇస్తే.. దర్యాప్తు కొనసాగించేందుకు సీబీఐ సిద్ధంగా ఉందని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం.. సీబీఐ దర్యాప్తు విషయంలో ట్రయల్ కోర్టులో మరో పిటిషన్ వేయాలని సునీతకు సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతించింది. పిటిషన్ వేసిన 8 వారాల్లో మెరిట్స్ ఆధారంగా నిర్ణయం ప్రకటించాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది.

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

-మొదటి పేజీ **తరువాయి:** నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు

-మొదటి పేజీ **తరువాయి:** హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్లను తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ- గార్డులుగా నియమిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు. సెక్యూరిటీ- గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

## అంధ విద్యార్థులకు సిఎం చేతుల మీదుగా వాద్యపరికరాలు అందచేత

-మొదటి పేజీ **తరువాయి:** కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు సంగీతంలో జిల్లా యంత్రాంగం శిక్షణ అందించింది. ఈ క్రమంలో వీరంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట పాట పాడి వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన పాటల సీడీని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రిజన్ డ్యూటీమిాట్ విజేతలకు సిఎం అభినందనలు

-మొదటి పేజీ **తరువాయి:** దేశంలోని వివిధ రాష్ట్రాలతో జరిగిన పోటీలలో 133 పతకాల్లో 28 సాధించారు. ఇందులో 21 బంగారు, 4 రజతం, 3 కాంస్యంపతకాలను తెలంగాణ కైవసం చేసుకున్నది. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, జైళ్ల విభాగం డీజీ సౌమ్య మిశ్రా, ఐజీ మురళి బాబు, వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, ఎస్పీలు శివ కుమార్ గౌడ్, కళాసాగర్, డ్యూటీ- మీట్ పోటీ విజేతలు పాల్గొన్నారు.

# విమోచనపై మాటమార్చిన నేతలు

-మొదటి పేజీ **తరువాయి:** ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదనిసంతుష్టీకరణ చర్యలు తారస్థాయికి చేరుకున్నా యనడానికి కూడా ఇదో నిదర్శనమని అన్నారు. ఉమ్మడి ఎపిలో పాలకుల తీరులోనే కెసిఆర్ వ్యవహరించారు. ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి అలాగే వ్యవహరిస్తున్నారు తప్ప తెలంగాణ వ్యక్తిలాగా వ్యవహరించడంలేదన్నారు. తెలంగాణ విమోచన దినాన్ని మరచిపోయి మాట్లాడుతున్న వారు గతంలో ఏం మాట్లాడారో గుర్తుకు తెచ్చుకుంటే మంచిదని రామచంద్రరావు అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో విమోనోత్సవాలను జరపాలని డిమాండ్ చేసిన వారు, అధికారంలోకి రాగానే మాట మార్చడం తెలంగాణ ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే వరకు ఉద్యమాలు చేపట్టామని అన్నారు. చివరకు కేంద్రం ముందుకు రావడంతో విధిలేకనే ఉత్సవాల నిర్వహణకు ముందుకు వచ్చారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ అమరవీరుల త్యాగాలు వృథా అవుతున్నాయని, వాటి గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరముందని చెప్పారు. అమరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా చేసి నేటి యువతకు తెలియ జెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. అధికారంలోకి రాగానే విమోచనా దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్న సీఎం కేసీఆర్ మజ్లిస్ పార్టీకి భయపడి మాట మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస ఆయన దారిలోనే నడుస్తోందని,. ఇలాంటి చర్యలను బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలను చెట్టుకు కట్టేసి కాల్చడం, మహిళలపై అత్యాచారాలు చేసి బంగారాన్ని, ధనం, ధాన్యాన్ని లూటీ చేయడం వంటి ఘటనలు, రజాకార్ల ఆకృత్యాల గురించి నేటి తరానికి తెలియాల్సి ఉందన్నారు. నిర్మల్‌లో ఆ ప్రాంతంలో నిజాం రాక్షస పాలనకు అడుగడుగునా అడ్డుపడుతున్న రాంజీ గోండు, ఆయన అనుచరులు వెయ్యిమందిని మర్రి చెట్టుకు ఉరితీసిన నిజాం దుర్మార్గాల గురించి కూడా తెలంగాణ విద్యార్థులకు తెలవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే నాటి హైదరాబాద్ సంస్థానంలోని ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా చరిత్రను తెలియచేయాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి పది సంవత్సరాలు గడిచినా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకునేందుకు ఇష్టపడటం లేదు. ఇతర రాజకీయ పార్టీలు కూడా విమోచన దినాన్ని జరుపుకునే విషయంలో అర్థంలేని ప్రకటనలు చేస్తున్నాయి. నిజాంకు వ్యతిరేకంగా చాలా మంది ముస్లింలు కూడా పోరాడారని అన్నారు. నిజాంకు కంటిమీద కునుకులేకుండా చేసిన షోయబుల్లాఖాన్‌ను రజాకార్లే క్రూరాతిక్రూరంగా చంపించిన సంగతిని మనం గుర్తుచేసుకోవాలన్నారు.. విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా కుల, మతాలకు అతీతంగా నిజాం, రజాకార్లపై పోరాటం చేసిన వీరులందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని రామచంద్రరావు అన్నారు. వీరందరి కృషి కారణంగానే తెలంగాణ, భారతదేశంలో విలీనమైంది. మన గడ్డమీద త్రివర్ణపతాకం ఎగిరింది. మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించాయన్నారు. ఇప్పటికైనా బానిసత్వపు ఆలోచనలను విడనాడి మన వాస్తవ చరిత్రను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ముందుకు కదలాలని అన్నారు.

## రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

-మొదటి పేజీ **తరువాయి:** వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని విమర్శించారు.పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో మరణించిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యం అన్నారు. పహల్గాం బాధిత కుటుంబాలు తీవ్రంగా వ్యతిరేకించినా ఏ మాత్రం పట్టించుకోకుండా కోట్లాది భారతీయులను మోదీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు.

## జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

-మొదటి పేజీ **తరువాయి:** జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

## కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి

-మొదటి పేజీ **తరువాయి:** బయ్యారం ఉక్కును వినియోగించి తెలంగాణకు న్యాయం చేయాలని కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామితో తుమ్మల మంగళవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి ఈ సమావేశంలో మాట్లాడారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య అని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మినరల్‌ను ఏ విధంగా ఉపయోగించుకుంటారో కేందప్రభుత్వం పరిశీలించి తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే, కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కూడా మంత్రి తుమ్మల కలిశారు . కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు- చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు- చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారని అన్నారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలకు భూ సేకరణ పూర్తయిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. గీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటు-ందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు.

# పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

-మొదటి పేజీ **తరువాయి:** గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు.. 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు మీడియా సమావేశం నిర్వహించారు.అసత్య ఆరోపణలతో మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు.గ్రూప్-1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దని,. కొందరు నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు చేసేవారు వాటిని నిరూపించాలన్నారు. అప్పులు చేసి, ఓ పూట తిని.. మరో పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా మా పిల్లలను కష్టపడి చదివించాం. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు నిందలు వేస్తున్నారు. మాకు అంత స్థోమత లేదు. మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని వేడుకున్నారు. అంతటి స్థోమతే ఉంటే ఈ ఉద్యోగాల కోసం వెంపర్లాడమని అన్నారు. పోస్టులు కొన్నామన్న ప్రచారంతో మా పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. అవమానాలకు గురవుతున్నారని,పోస్టులు కొనుక్కున్నామన్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా మేం సిద్ధం అన్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దు. అన్ని పార్టీల నేతలు సహకరించి మా బాధలు అర్థం చేసుకోవాలి. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలియ పరచాలని కోరారు. మా పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్-1 ర్యాంక్ సాధించారు. హైకోర్టు మాకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు. భర్త చనిపోతే ఓ పాఠశాలలో రూ.10వేల జీతానికి పనిచేస్తున్నా. రూ.30వేలు ఎప్పుడూ కళ్లతో చూడలేదు. రూ.3 కోట్లకు ఉద్యోగం కొన్నట్లు- నిరూపిస్తే నా మరణ శాసనం నేనే రాసుకుంటా. మా అబ్బాయికి అలాంటి ఉద్యోగం కూడా వద్దని 366వ ర్యాంకర్ తల్లి కన్నీటి పర్యంతమవుతూ చెప్పింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్

బుధవారం,
సెప్టెంబర్ 17 2025
కరీంనగర్



## మాభూమి మాకు ఇప్పించండి జిల్లా కలెక్టర్ ను పోలీస్ అధికారులను వేడుకున్న

-వలస రజిత
-వారసత్వ భూములను కబ్జా చేసిన సిరికొండ వెంకట్రామ్ నరసయ్య సుభద్ర బలరాం లపై చర్యలు తీసుకోవాలి.

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

మా వారసత్వ భూములను కబ్జా చేసిన సిరికొండ వెంకట్రామ్ నరసయ్య సుభద్ర బలరాం ల పై చర్య తీసుకోండి . ములుగు జిల్లా కలెక్టర్ కి, సోమవారం రోజు గ్రీవెన్స్ లో ములుగు పోలీస్ అధికారులకు వలస రజిత వేడుకోలు. ములుగు జిల్లా రెవెన్యూ కేంద్రంలో మా వారసులైన ఐరన్ పాల్ కీర్తిశేషులు.డి. డబ్ల్యూ. పాల్ , కీర్తిశేషులు జి .ఎల్. పాల్ కీర్తిశేషులు పై వారికి సర్వే నెం.1201/A లో 5 ఎకరాలు సర్వే నెంబర్ 1161 లో 4 ఎకరాల 36 గుంటలు భూమి కలదు. వారి నుండి గత కొన్ని సంవత్సరంలుగా కౌలుకు తీసుకొని ములుగు



కేంద్రానికి చెందిన సిరికొండ వెంకట్రాం నరసయ్య వ్యవసాయం చేస్తూ వస్తున్నాడు . వారసులమైన మేము పలు ప్రాంతాలలో నివసిస్తున్నాము. కాదా సదరు వ్యక్తి ఆస్తుల్లో ఉండుకుంటూ నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేసి ధరణి ద్వారా పట్టా పాస్ పుస్తకాలను సైతం పొందాడు. ఇట్టి విషయం కోర్టులో నడుస్తుండగా తన అంగ అర్ధ రాజకీయ బలంతో మమ్మల్ని బెదిరిస్తూ ఆయా భూముల చుట్టూ కాంపౌండ్ ఏర్పాటు చేశాడు. గోశాల






పేరుతో అక్రమంగా షెడ్లు నిర్మించి గోవులను అందులో పెంచుతున్నాడు . మా వారసులు మరణం అనంతరం మమ్మల్ని చంపుతామని బెదిరిస్తున్నాడు. అతనిపై ములుగు పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ కూడా ఉంది. ఇట్టి విషయాలపై కలెక్టర్ గ్రీవెన్స్ లో అలాగే పోలీస్ స్టేషన్లో ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ఎనలేని కృషి

-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్
-ఘనంగా మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మహిళా కాంగ్రెస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మహిళలకు న్యాయం జరగాలి అంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని అన్నారు.మహిళల్ని రాజకీయంగా చైతన్యవంతం చేయాలని ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ నాయకత్వం 1952 లోనే కాంగ్రెస్ పార్టీకి మహిళా సెల్ ను ఏర్పాటు చేసిందని అన్నారు.1983 లో ముంబయి ఏఐసీసీ సమావేశంలో దీనికి పూర్తిస్థాయి స్వతంత్ర సమస్త హెూగా ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. అదే నేడు మహిళా కాంగ్రెస్ సంఘంగా ఏర్పాటు జరిగిందని తెలియజేశారు.




ద్వారా మహిళలకు రాజకీయంగా ఎన్నో అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ...మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీ కు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేడు రాష్ట్రంలో ఏ పథకం అమలు చేయాలన్న మహిళల పేరు మీదనే అమలు చేయడం మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవ మర్యాదలు ఏంటో తెలుసుకోవచ్చని అన్నారు. మహిళా సెల్ గా ఏర్పడిన మహిళా కాంగ్రెస్ 1984 లో ముంబై లో బెంగుళూరు లో జరిగిన జాతీయ మహాసభలో ఒక ఫ్రొంటల్ ఆర్గనైజేషన్ గా ఏర్పడి దేశవ్యాప్తంగా రాష్ట్ర, జిల్లా,మండల స్థాయిలో విస్తరించిందని తెలిపారు. అందుకే సెప్టెంబర్ 15న మహిళ కాంగ్రెస్ ఫౌండేషన్ డే గా ప్రతి సంవత్సరం



నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరంతో మహిళా కాంగ్రెస్ ఏర్పడి 41 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని అన్నారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, దేవత్ దివ్య, రమా,దామా స్వరూప, బిక్కసాని స్వరూప, ఏలూరి రజని,ఊరుకొండ చంద్రిక,బలుసు లక్ష్మీ, నీలవేణి,భవానీ,నసీమా, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## లింగంపల్లి కూడలి - సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్క్ రహదారి నిర్మాణం అవసరం ఎంపీ రఘునందన్ రావు



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా, రామచంద్రపురం శివారు లింగంపల్లి కూడలి నుంచి సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్క్ వరకు చిన్న వాగు పైభాగం మీదుగా రహదారి నిర్మించాల్సిన అవసరం ఉందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. గ్రేటర్ కమిషనర్ ఆర్వీ కరుణన్‌తో కలిసి ఎంపీ సోమవారం



ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. గత ఏడాది నుంచే ఈ రహదారి అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకెళు న్నామని, ప్రస్తుత డైరెక్టర్ కమిషనర్ ఆర్వీ అరుణ్‌ను పలుసార్లు సంప్రదించిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. అమీన్పూర్ పరిసరాల్లో నివసిస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, స్థానిక ప్రజల రాకపోకలకు సౌలభ్యం కలిగించేందుకు ఈ రహదారి నిర్మాణం అత్యవసరమని ఆయన చెప్పారు. లింగంపల్లి కూడలి



నుంచి వెళ్తున్న చిన్నబాబు ఆక్రమణలను తొలగించాలని కూడా ఆయన కమిషనర్‌ను కోరారు. అదేవిధంగా, పటాన్చెరు నుంచి ఇంద్రేశం వైపు, నోవాపాన్ కూడలి నుంచి కర్దలూరు వైపు వెళ్లే రహదారులను వెడల్పు చేసి విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

## డాక్టర్. పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ కు అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు ప్రధానం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు గ్రహీత. డాక్టర్. లక్ష్మికాంతమ్మ కీ నేషనల్ జానపద కళాకారిణి మరియు బుర్రకథ కళాకారిణిగా సమాజ సేవకురాలిగా గత ఇరవై సంవ త్సరాలుగా ప్రజలతో కలిసి పోతూ తనకు ఉన్న స్వరము తో పాట మాట ఆట తో ఎంతోమంది పేద ప్రజలతో ముందుకి వెళ్ళు చున్న లక్ష్మికాంతమ్మది అనంతసాగర్ గ్రామం చింతకాని మండలం. ఖమ్మం జిల్లా ఈ విధంగా ప్రజలలో ముందుకి వెళు చున్నలక్ష్మికాంతమ్మ కృషిని గుర్తించిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ తరుపున విశాఖరత్న కళా పరిషత్ 27 వార్షికోత్సవ వేడుకలు కళాసంబరాల



సందర్భముగా అల్లూరి సీతారామరాజు అడిటోరియం లో ఈ అవార్డు ప్రధానం జరిగినది.. కళా భూషణ్ డాక్టర్.. పి. ఏ. భాస్కర్ రావు బుక్ ఆఫ్ రికార్డ్.. ఇండియన్. ఆధ్వర్యములో అవార్డు ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పైడా కృష్ణ ప్రసాద్ చైర్మన్ (విద్యా సంస్థ అధినేత ఏ. పి )డాక్టర్ కేందూరి చంద్ర మౌళి( రిటైర్డ్ ప్రొఫెసర్ ఆంధ్రా యూనివర్సిటీ ) బొమ్మిడిసత్యనారాయణ. విశాఖరత్న అవార్డు గ్రహీత అదేవిధముగా పలువురు సినిమా దర్శకులు నిర్మాతలు. హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.. ఈ సందర్భంగా లక్ష్మికాంతం మాట్లాడుతూ.. చిన్న నాటినుండి నేను కళా రంగంలో ముందుంటూ సామాజిక గేయాలు జానపద గేయాలు బుర్రకథలు.. మరియు ముఖ్యమైన ది సేవ ఈ సేవ లోఎంతో తృప్తి ఉంటుంది మంచి మాట, మంచి బాట ఇలా ప్రజల్లోనే సేవ చేస్తూ సంతోషముగా ఉంటున్నాను నేను ఎంచుకున్న వృత్తి నాకు ఎంతో గౌరవ మర్యాదలు కల్పిస్తున్నందుకు సమాజానికి కృతజ్ఞతలు తెలుపు చున్నాను.

## ముస్లిం శ్మశానవాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల ప్రారంభించిన కార్పొరేటర్ పుష్ప నగేష్



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలోని ముస్లిం శ్మశానవాటికలో గతంలో భారీవర్షాల కారణంగా కూలిపోయిన కాంపౌండ్ వాల్ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సుమారు రూ.7.00 లక్షల వ్యయంతో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో చేపట్టనున్న కాంపౌండ్ వాల్ రేసింగ్ మరియు నిర్మాణ పనులకు ఈరోజు రామచంద్రపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మైనారిటీ సోదరులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మైనారిటీ నాయకులు అబ్దుల్ ఘనీ, అబ్దుల్ గఫర్, అబ్దుల్ ఖదీర్, హబీబ్ జానీ, కిరోసిన్ హబీబ్, పీటర్ పాల్స్, అక్బర్, నయీమ్, అహ్మద్, అలీ బాబా, మొయినుద్దీన్, సాప్రూట్, శాంతమ్మ, శ్రీశైలం, ఇబ్రహీం, ఇర్ఫాన్, హన్మంతు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గొప్పగా ప్రారంభిస్తున్న కరాటే ఇన్స్టిట్యూట్ తోపాటు టోర్నమెంట్ J, S స్పోర్ట్స్ వెన్యూ మియాపూర్ హైదరాబాద్





తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్ 17

జీషహ్మద్, మాట్లాడుతూ ఒకటే రోజు నిర్వహిస్తున్నారు కట్ట ఫైట్స్ పాల్గొనే విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు మెడల్ ఇస్తామని అన్నారు ప్రోగ్రాం టైం,ఆదివారం, ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఉంటుంది మాస్టర్స్ పిల్లలతో విచ్చేసి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతున్నాం ముఖ్య అతిథి స్టేట్ రెఫ్రి కమిషనర్ కరాటే మొహమ్మద్ జహంగీర్ వస్తున్నారు.

## పొద్దుగాలనే యూరియా కోసం ఎదురుచూపులు

-గంటల కొద్దీ నిరీక్షించినా దొరకని బస్తాలు
-క్యూలో ఆధార్ కార్డు జిరాక్స్ పెట్టి పడిగాపులు



తెలంగాణ పత్రిక, జిల్లా అర్సీ, తుడుం జితేందర్, సెప్టెంబర్16:

యూరియా బస్తాల కోసం జన్నారం మండలంలోని పలు గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా తిప్పలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ఉదయం నుంచే సొసైటీ విక్రయ కేంద్రాల వద్ద ఎదురు చూపులు చూస్తున్నారు. గంటల కొద్దీ నిరీక్షించినా బస్తాలు మాత్రం దొరకడం లేదు. క్యూలో ఆధార్ కార్డు జిరాక్స్ పెట్టి పడిగాపులు కాస్తున్నా అందకపోవడంతో నిరాశతో ఇండ్లకు వెళ్తున్నారు. రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ప్రభుత్వం వెంటనే యూరియా సరఫరాను పెంచాలని రైతులు కోరుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ దృశ్యాలు నిత్యకృత్యమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం సరిపడా యూరియా తెప్పించడంలో విఫలమైందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 16

జగిత్యాల పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకొని ప్రభుత్వం డైట్ చార్జీలు



పెంచిందని ప్రస్తుతం ప్రతి రోజు అందించే మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.డైట్ మెనూ ను పక్కాగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది.చదువుల్లో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాస్ లు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్,మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుమాల రాజ్ కుమార్,ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రవి , ముకీమ్, నాజిం పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభల పోస్టరూనుఆవిష్కరించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్



సంగారెడ్డి సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల ఫోరం పదవ రాష్ట్ర మహాసభల సందర్భంగా పోస్టర్ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతూస్ పంకాజ్ ఆవిష్కరించారు. ఆయనతోపాటు సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గారు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తలారి యాదగిరి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి దళిత జర్నలిస్టులందరూ 19వ తేదీన రవీంద్ర భారతిలో జరిగే మహాసభలకు అందరూ హాజరు కావాలని తెలిపారు. ఈ యొక్క సభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్ సైన్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, మరియు ఇన్చార్జి మంత్రి అయినటువంటి గౌరవనీయులు గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరు కానున్నారని తెలిపారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాపాక విజయరాజు, సీనియర్ జర్నలిస్టులు దేవదాస్, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటాం

-పీసీసీ అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



మార్చాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొత్తల్ల చెన్నయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం జరిగింది ఇట్టి విషయాన్నికాంగ్రెస్ పార్టీ నాయకుడు చెదురుపల్లి శ్రీశైలం ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలజీ సింగ్ కార్యకర్త చెన్నయ్య కుటుంబానికి నిత్యావసర సరుకులు 25 కేజీల బియ్యం మరియు 2000 రూపాయల నగదును అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యడ్మ శేషి రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ గౌసుద్దీన్, డీలర్ రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల పాండు,పోలె రవి, యువజన కాంగ్రెస్ నాయకులు చెదురువల్లి శ్రీశైలం, మార్చాల శ్రీనివాసులు, ఫక్రుద్దీన్, మేకల స్వామి మరియు గ్రామస్తులు ఉన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు

-జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 16




ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణిలో విధులు నిర్వహిస్తున్న జగిత్యాల టౌన్ పోలీస్ అధికారులు, సిబ్బందిని మెట్పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామానికి చెందిన పల్లికొండ ప్రవీణ్ అనే వ్యక్తి తో పాటు మరి కొంతమంది కలిసి కలెక్టరేట్ గేటు లోపలికి చొచ్చుకు వచ్చి తమ చెరువులు తమకే కావాలని నినాదాలు చేస్తూ చెరువులపై తమకు హక్కులు కల్పించకపోతే ఆత్మహత్య చేసుకుంటామని భయంభ్రాంతులకు గురి చేసినట్లు తెలిపారు.ఎవరికి కనపడకుండా వారి వెంట తెచ్చుకున్న పెట్రోల్ మీద పోసుకుని చనిపోతామని బెదిరిస్తూ అడ్డుకోవడానికి వెళ్లిన పోలీస్ సిబ్బంది పైన కూడా పెట్రోల్ పడడంతో అక్రమంగా కలెక్టరేట్ లోపలికి ప్రవేశించి అధికారులను భయాందోళనకు గురి చేసినట్లు తెలిపారు.ఈ సంఘటనను తీవ్రంగా పరిగణిస్తూ సదరు వ్యక్తులపై జగిత్యాల టౌన్ కానిస్టేబుల్ విజయేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ కే.కుమారస్వామి కేసు నమోదు చేసినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ వెల్లడించారు.ఇకముందు ఎవరైనా వ్యక్తులు ఇలాంటి బెదిరింపులకు పాల్పడితే వారిపైన కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని టౌన్ సిఐ హెచ్చరించారు.

## KU విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్ష

తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్ 16



కాకతీయ యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ ఫీజు రియఒర్స్ మెట్ బకాయిల విడుదల ప్రకటనలతో మోసం చేయవద్దని పెండింగ్ ఉన్న,రూ, 8500 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం విద్య రంగాన్ని బలోపేతం చేయాలి అన్నారు విద్యార్థి సంఘ0 నేతలు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటన

పటాన్‌చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, GHMC డిప్యూటీ కమిషనర్ సురేష్ కుమార్, శానిటేషన్ సూపర్వైజర్ పవన్, రాంకీ విజయ్ లతో కలిసి మంగళవారం ఉదయం పర్యటించారు. రోడ్లపై చెత్త వేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించిన కార్పొరేటర్, మైనార్టీ ఫంక్షన్ హాల్ ఎదురుగా చెత్తను పడేస్తున్న వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని GHMC సిబ్బందితో హెచ్చరించారు. శాంతినగర్ కాలనీలో కూడా చెత్త వేస్తున్న ప్రదేశాలను పరిశీలించి, ఫోటోలు తీసి జరిమానాలు విధించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. చెత్త వల్ల దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలకు వివరించారు.



శాంతినగర్ బతుకమ్మ ఘాట్‌ను పరిశీలించిన కార్పొరేటర్, రానున్న బతుకమ్మ పండుగకు ముందుగా శుభ్రపరచి సిద్ధం చేయాలని GHMC సిబ్బందిని ఆదేశించారు. అనంతరం యాదవ సంఘం శ్మశాన వాటికలో GHMC నిధులు 40 లక్షల



రూపాయలతో నిర్మిస్తున్న సీసీ ప్లాట్ఫారం పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఎత్తుపల్లాలు లేకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో GHMC డిప్యూటీ కమిషనర్ సురేష్ కుమార్, శానిటేషన్ సూపర్వైజర్ పవన్, రాంకీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## "స్వచ్ఛత ఉత్సవ్" కార్యక్రమాల విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య

**-సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమాలు.**

**-గ్రామాలలో, పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించడం పారిశుద్ధ సమస్య పరిష్కరించడమే స్వచ్ఛత ఉత్సవ్.**

**-స్వచ్ఛత హి సేవ 2025 స్వచ్ఛత ఉత్సవ్ గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్.**

సంగారెడ్డి సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలోని స్వచ్ఛత ఈ సేవ 20 25 లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛత హి సేవ 2025బిస్వచ్ఛత ఉత్సవ్ గోడ పత్రికను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ – స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాల విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు పట్టణాలలో ప్రజలకు పారిశుధ్యం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం వ్యర్థాల తొలగింపు స్వచ్ఛ శ్రామికుల సంక్షేమం పర్యావరణహితమైన పండుగల ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన గ్రామాలు, పరిశుభ్రమైన భారత్ అనే సంకల్పం నెరవేర్చడం లక్ష్యంగా స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా రూపొందించిన కార్యక్రమాలు ప్రతి గ్రామపంచాయతీలో తప్పని సరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటగా స్వచ్ఛత లక్ష యూనిట్లు మ్యాపింగ్ కార్యక్రమం చేపట్టాలని ఇందులో జిల్లాలో పెద్ద మొత్తంలో పేర్కొన్న వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి ఎస్ హెచ్ ఎస్ 2025 పోర్టల్ లో భౌగోళిక స్థానం గుర్తించడం ఫోటోలు ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయడం గుర్తించిన ప్రదేశాలలో శాశ్వతంగా శుభ్రంగా ఉపయోగకరంగా మార్చేలా ఏర్పాటు చేయడం చేపట్టాలన్నారు. ఈ ఏడాది స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన కార్యకలాపాలు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. 1. స్వచ్ఛత లక్ష్య యూనిట్ల (CTUs) మ్యాపింగ్ – జిల్లాలో పెద్ద మొత్తంలో పేరుకుపోయిన వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి, SHS 2025 పోర్టల్‌లో భౌగోళిక స్థానం, ముందుమీది–తరువాతి ఫోటోలు, ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయాలి. ఈ ప్రదేశాలను శాశ్వతంగా శుభ్రంగా, ఉపయోగకరంగా మార్చాలి. 2. పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలు హెల్త్ సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పర్యాటక ప్రాంతాలు ప్రార్థన మందిరాలు ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం. 3. స్వచ్ఛ శ్రామికుల కో సం ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతోపాటు వారికి పిపిఏ కిట్లను పంపిణీ చేయడం వారికి సంబంధిత ప్రభుత్వ పథకాల లింకేజీలు అందించడం నిర్వహించాలి. 4. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులతో పర్యావరణహిత పండుగలు జరిపేలా ప్రజలకు అవగాహన కల్పించడం, నదీ తీర ప్రాంతాల , చెరువు తీర ప్రాంతాలు శుభ్రత, స్వచ్ఛ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం, గ్రామాలలో స్టీల్ బ్యాంకులు ఏ ర్పాటు చేయడం, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలి. స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం, స్వచ్ఛత ర్యాలీలు నిర్వహించడం, సైకిల్ యాత్రలు, స్వచ్ఛత ప్రమాణస్వీకారం, విద్యార్థుల కోసం చిత్రలేఖనం ,వ్యాసరచన, నాటక పోటీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్




17వ తేదీన ప్రచారం ప్రారంభించడంతో గ్రామాల లో పెద్ద ఎత్తున శుభ్రత కార్యక్రమాలు ప్రారంభించడం చేయాలన్నారు. సెప్టెంబర్ 25వ తేదీన ఒకరోజు ఒక గంట శ్రమదానం ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించి ఈ డ్రైవ్ లో స్వచ్ఛ శ్రామికులను సన్మానించే కార్యక్రమం నిర్వహించాలన్నారు. జిల్లాలో ఈ స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేస్తే అందుకోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు . జిల్లాలో ఈ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నారు. ఇంటింటి ప్రచారం, డిజిటల్ – సోషల్ మీడియా ప్రచారం, స్థానిక భాషల్లో లోగోలు, బ్యానర్లు, క్రియేటివ్స్ వినియోగం జరుగుతుంది. #SHS2025 #SwachhataHiSeva2025 #Swachhotsav వంటి హాష్‌ట్యాగ్‌లు సోషల్ మీడియాలో ఉపయోగిస్తారు. సంస్కృతిక సారధి కళాకారుల ద్వారా గ్రామస్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండలాలలో గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమాల వివరాలు ఏ రోజుకు ఆ రోజు తప్పనిసరిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సాయంత్రం 5 గంటల లోపు నివేదికలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ,చంద్రశేఖర్ ,మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , డి ఆర్ ఓ పద్మజారాణి , జిల్లా గ్రామీణభివృద్ధి అధికారులు ,పంచాయత్ రాజ్ అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## అధికార పార్టీలో కొత్తగా "పారా షూట్ "నాయకులు

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీలో కొత్తగా పారా షూట్ లు పుట్టుకొస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో లేనప్పుడు పెద్దగా స్పందన లేకుండా నాయకులు కార్యకర్తలు ఒక సమన్వయంతో పార్టీని నడిపిస్తూ ఉండేవారు, రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంతో ఒక్కసారిగా గ్రామస్థాయిలో కొత్త కొత్త నాయకులు పుట్టుకొస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి అనే సమాచారంతో హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఉండే డబ్బున్న నాయకులు గ్రామాల బాట పట్టడం జరిగింది. "మన గ్రామంలో ఏ ఏ సమస్యలు ఉన్నాయి మేం దగ్గరుండి తీరుస్తాం" అంటూ హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు



నాయకులు, కార్యకర్తలు ఒక మండలంలో ఒక కార్యక్రమం చేయాలన్న పదిమందితో అయినా సరే కార్యక్రమాన్ని విజయవంతం చేసేవాళ్ళు, ఇప్పుడేమో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను కాకుండా కొత్తగా వచ్చిన నాయకులవి ఫ్లెక్సీలు గ్రామాలలో దర్శనమిస్తున్నాయి. కల్వకుర్తి నియోజకవర్గంలో ఓ గ్రామంలో ప్రజాప్రతినిధులు శంకుస్థాపన కార్యక్రమానికి వస్తున్నారని తప్పకుండా రావాలని "పారా షూట్ " నాయకుడు వచ్చి గ్రామంలో ప్రచారం చేసి ప్రతి ఒక్కరికి 200 ఇస్తామంటూ మాయ మాటలు చెప్పి కార్యక్రమం విజయవంతం అయిన తర్వాత గ్రామం నుండి ఆ నేత కనిపించకుండా పోవడంతో గ్రామంలో ఉన్న పార్టీ గ్రామస్థాయి నాయకులకు అవమానంగా మారింది. కొత్తగా వచ్చే పారా షూట్ నాయకులకు గ్రామాల్లో తిరగకుండా చేస్తే పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చి వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయించి గెలిపించుకునే బాధ్యత కూడా ఉందని పార్టీ పెద్దలకు ఉంది. మొత్తానికి కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీలో పారాషూట్ నాయకులతో పార్టీకోసం కష్టపడ్డ కార్యకర్తలకు కష్టంగా మారింది అని చెప్పవచ్చు.

## అఖిల్ పాషా కుటుంబానికి మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి ఐదువేల ఆర్థిక సహాయం

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 16( తెలంగాణ పత్రిక)



వీణవంక మండలం చల్లూరు గ్రామ బిజెపి నాయకులు అబ్దుల్ అఖిల్ పాషా ఆదివారం గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని, మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి సోమవారం ఉదయం అఖిల్ పాషా పార్థివదేహాన్ని సందర్శించి వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ, ధైర్యం చెప్పి,మేమున్నాం అని భరోసా చెప్పి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం మండల ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా , చల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎల్కపల్లి లక్ష్మణ్ , ఏలే మధుసూదన్ ,తాండ్ర లక్ష్మణ్,బోదాసు కొంరయ్య, సోహిల్,సదయ్య,కార్తీక్, సమ్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# వాంకిడి ఉన్నత పాఠశాలలో "అమ్మ పేరుతో ఒక మొక్క" కార్యక్రమం

వాంకిడి ,సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):-

కొమురం భీమ్ జిల్లా అదనపు పాలనాధికారి ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి ఆదేశాల మేరకు వాంకిడి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ పేరుతో ఒక మొక్క అను నినాదం తో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ఐకెపి ఏపీఎం,ఈజీఏస్ అధికారాలు కోనయ్య, శ్రావణ్ కుమార్ లు ముఖ్య అతిథిలు గా హాజరయ్యి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నటరాజ్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో వివిధ రకాల పండ్ల ,పూల మొక్కలను నాటారు. అనంతరం ఐకెపి అధికారి కోనయ్య మాట్లాడుతూ...వృక్షో రక్షతి రక్షితః" అనే సంస్కృత సూక్తికి అర్థం చెట్లను మనం రక్షిస్తే, అవి మనల్ని రక్షిస్తాయి. ఈ నినాదం చెట్ల ప్రాముఖ్యతను, ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని



తెలియజేస్తుంది. చెట్లు పర్యావరణ పరిరక్షణ లో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని చెట్ల ద్వారా నీడ, పండ్లు, పూలు,సమస్త జీవ కోటి కి ప్రాణవాయువును అందిస్తాయని,పక్షులకు ఆవసాన్ని ఇస్తాయని ఆయన అన్నారు.కావున చెట్లను కాపాడు కోవడం మన అందరి బాధ్యతని ఈ సూక్తి నొక్కి చెబుతుంది. ఈ ఉద్దేశం తో తాజగా కేంద్ర ప్రభుత్వం ఏక్ పేడ్ మా కే నాం పేరుతో ప్రతి బడిలో విద్యార్థి తన పేరుతో



మొక్క నాటి సంరక్షించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పాఠశాలలు హరిత శోభితం కావాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు పెంచే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెట్ల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీలో కార్యదర్శి శివకుమార్ మరియు ఐకేపి ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా నిర్వహించాలి

-సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

నేరేడుచర్ల, సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక

సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విలీన దినోత్సవం గా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు ఆయన నేరేడుచర్ల సిపిఐ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..... సెప్టెంబర్ 17 అనేది ఒక తేదీ కాదని తెలంగాణకు నిజమైన స్వతంత్రం సిద్ధించిన రోజు అని నాటి నిజాము రాజు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్, తెలంగాణ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయకుండా ఒక స్వతంత్ర దేశంగా ఉంచాలని చేసిన ప్రయత్నాలను నాటి కమ్యూనిస్టు పార్టీ యోధులు మగ్దూం మైనుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి రావి నారాయణరెడ్డి లాంటి యోధులు



తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి 5000 మంది కమ్యూనిస్టు కార్యకర్తల ఆత్మ బలిదానంతో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో విలీనమైన దినోత్సవం కాబట్టి సెప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినోత్సవం గా జరపాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించింది, కమ్యూనిస్టు నాయకుల త్యాగాల వల్లనే కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో పలు పథకాలకు నిర్మాణం చేపట్టబోయే ప్రాజెక్టులకు కమ్యూనిస్టు పార్టీ నాయకుల పేర్లు పెట్టాలని తొలి సార్వత్రిక ఎన్నికల్లో నెహ్రూ కంటే ఎక్కువ ఓట్లు సాధించి పార్లమెంటు భవనాన్ని ప్రారంభించిన సిపిఐ దిగ్గజ నేత రావి నారాయణరెడ్డి విగ్రహాన్ని పార్లమెంటులో ప్రతిష్టించాలని ఆయన కోరారు. సమావేశానికి రావుల సత్యం అధ్యక్షత వహించగా మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ A లక్ష్మి, రైతు సంఘం మండల కార్యదర్శి కటికోల వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, చందమాళ్ళ నవీన్ వంగాల శేఖర్ రెడ్డి సోమగాని ప్రసాద్ రావుల ఉపేందర్ బత్తిని శ్రీనివాస్ సోమగాని వెంకటేశ్వర్లు బుద్ధా సంతోష్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వోడితల ప్రణవ్ బాబు

వీణవంక ప్రతినిది, సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో 14 గ్రామాలకు గాను 28 మంది లబ్ధిదారులకు 11 లక్షల 81 వెయ్యిలు 500 రూపాయల చెక్కులు రాగా, మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు చేతుల మీదిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ లు గంగాడి తిరుపతిరెడ్డి,పంజాల సతీష్, కర్ర తిరుపతి రెడ్డి,మేకల ఎల్లారెడ్డి,చిన్నాల ఐలయ్య, ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి నాయకులు చదువు జైపాల్ రెడ్డి, కట్కూరి ఉపేందర్ రెడ్డి,గెల్లు



శ్రీనివాస్,కంకణాల జగదీశ్వర్ రెడ్డి,మసాడి చొక్కా రావు,అలె మధుసూదన్, గ్రామ అధ్యక్షులు ఎల్కపల్లి లక్ష్మణ్, మంతెన లక్ష్మీనారాయణ, చింతల నాగరాజు,ముసిపట్ల శశిధర్, చేపూరి రాజు,కర్ర కుమార్,తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెంలో, కురిమెళ్ళ వెంకన్న నాయి ఆధ్వర్యంలో ఘనంగా బార్బర్స్ డే

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 16( తెలంగాణ పత్రిక )

కొత్తగూడెం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బార్బర్స్ డేను జెండా ఆవిష్కరణతో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు కురిమెళ్ళ వెంకన్న నేతృత్వంలో ఉమెన్స్ కాలేజీ సమీపంలోని సంఘ కార్యాలయం వద్ద జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ – "నాయి బ్రాహ్మణులు ఐకమత్యంతో పోరాటాలు చేసి, వృత్తిపై పేటెంట్ సాధించుకోవాలి. నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌ను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలి" అని డిమాండ్ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ మాట్లాడుతూ – "అగ్రవర్ణ, పాలక ప్రభుత్వాలలో న్యాయం జరగదు. బహుజన రాజ్యం సాధించినప్పుడే మన హక్కులు



రక్షించబడతాయి" అని స్పష్టం చేశారు. జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి తూముల సదానందం మాట్లాడుతూ – "ఆదిమానవుడి నుంచి శుభ్రతకు మార్గం చూపినవాడు నాయి బ్రాహ్మణుడు. సమాజానికి అపూర్వమైన సేవ అందించాడు" అని గుర్తుచేశారు. పట్టణ కార్యదర్శి మాదాసు సత్యనారాయణ మాట్లాడుతూ – "గత 30 ఏళ్లుగా నాయి బ్రాహ్మణులను ఏకం చేసి అనేక సమస్యలకు



పరిష్కారం సాధించాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కురిమెళ్ళ దుర్గయ్య, కడియాల లాలయ్య, చుంచుపల్లి మండల అధ్యక్షులు కడియాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మండల కనకరాజు, కురిమెళ్ళ రవికుమార్, రాజ్‌కుమార్, డాక్టర్ రఘునాథ్, కళ్యాణ్, మనీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆకట్టుకున్న మండల స్థాయి టిఎల్ఎం మేళ

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 16 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని వివిధ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల నుండితెలుగు , ఇంగ్లీష్ , గణితం , పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులను బోధించడానికి అవసరమైన బోధనోపకరణాలను మండల పరిధిలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అద్భుతంగా తయారు చేశారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోర్కల్ నందు నిర్వహించిన మండల స్థాయి టిఎల్ఎం మేళాకు ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారిణి సుద్దాల శోభారాణి మాట్లాడుతూ... విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యాం శాలు సులువుగా అర్థం కావడానికి లో కాస్ట్ నో




కాస్ట్ తో తయారుచేసిన బోధనోపకరణాలు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటారని తెలియజేశారు. వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చాలా తక్కువ ఖర్చుతో ఉపయోగకరమైన బోధనోపకరణాలు తయారు చేశారని ఈ సందర్భంగా వారందరికీ అభినందనలు తెలియజేశారు . న్యాయ నిర్ణేతలుగా తిరుపతిరెడ్డి , అమరేందర్ , శ్రీకాంత్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి శ్రీనివాస్ మండలంలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శ్రీకాంత్ , చంద్రశేఖర రావు , కరుణాకర్ రెడ్డి, నాగిరెడ్డి, మధు , జ్యోతి , విమల ,శారద పద్మావతి , పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు అన్ని విధాల ఆదుకుంటాం

-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక) :

ఎల్లంపల్లి ప్రాజెక్టు లో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ క్రింద భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు. మంగళవారం నారాయణపూర్, మంగపేట గ్రామస్తులు గంగాధరలోని ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల కోసం ప్రభుత్వం రూ.23 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఈ నిధులను నిర్వాసితులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా ఇచ్చిన మాట ప్రకారం నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని, నిర్వాసితులకు సరైన పరిహారం అందజేస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆందోళన చెందవద్దని గ్రామస్తులకు సూచించారు. అన్ని రకాలుగా అండగా నిలిచి ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు.

# ఆపదలో అండగా నిలిచిన పీఎస్ఆర్ ట్రస్ట్



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఏదులాపురం : ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనలతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి సేవా కార్యక్రమం చేపట్టింది. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు మరణించిన 13 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు దుఃఖంలో మునిగిన కుటుంబాలను పరామర్శిస్తూ.... వారికి అండగా నిలిచారు. ఆపద సమయంలో తోడుగా నిలిచిన ఈ సహాయం పట్ల బాధిత కుటుంబాలు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయుడుపేట, టీచర్స్ కాలనీ, పెద్దతండా కాలనీ, కోట నారాయణపురం, వెంకటగిరి, గుదిమళ్ల, తెల్దారుపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, రెడ్డిపల్లి, చిన్నతండా తదితర గ్రామాలకు ఈ సాయం అందింది. పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గదర్శకత్వంలో చేపడుతున్న ఈ సహాయక కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# దళిత జర్నలిస్టుల ఫోరం 10వ రాష్ట్ర మహాసభల పోస్టర్ను ఆవిష్కరించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సెప్టెంబర్ 19న హైదరాబాద్ రవీంద్రభారతులు జరగబోయే దళిత జర్నలిస్టుల ఫోరం పదవ రాష్ట్ర మహాసభల సందర్భంగా పోస్టర్ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తలారి యాదగిరి, పోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాపాక విజయరాజు, సీనియర్ జర్నలిస్టులు దేవదాస్, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాపాక విజయరాజు మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి దళిత జర్నలిస్టుల 19వ తేదీన హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగేటటువంటి మహాసభకు జిల్లాలోని అందరూ దళిత జర్నలిస్టులు రావాలని ఆయన కోరారు. మనకున్నటువంటి సమస్యలను వచ్చేటటువంటి ముఖ్య అతిథులకు విన్నవించుకొని మన సమస్యలు పరిష్కరించే విధంగా మాట్లాడుకుందామని ఆయన తెలియజేశారు.

## కార్పొరేటర్ కు కబ్జాలపై ఉన్నంత శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదు : కుమార్ యాదవ్



కూకట్‌పల్లి సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)

ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధి పీజేఆర్ నగర్ కాలనీలోని 133 బ్లాక్ దగ్గర డ్రైనేజీ వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు బీజేపీ నాయకుల దృష్టికి తీసుకురాగా ప్రకాష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మంగళవారం ఆయా ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ యువమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమై ఇండ్ల మధ్య నిలిచిపోవడంతో దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్థానిక కార్పొరేటర్ కబ్జాలకు పాల్పడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న కాలనీలలో మాత్రమే ప్రజాప్రతినిధులు పని చేస్తున్నారే తప్ప నిరుపేదలు, సామాన్య ప్రజలు, రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు జీవనం సాగిస్తున్న కాలనీలను చిన్నచూపు చూస్తూ సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని కుమార్ యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, కేశవరావు, బిజెపి నాయకులు అల్లూరి రామరాజు, నర్సింగ్ యాదవ్, సురేష్, జ్యోతి, రాజు, పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారి బినామీ ఇంట్లో గుట్టలుగా నోట్ల కట్టలు

తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్ 16



HYD, కు చెందిన విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ADE బినామీల ఇళ్లల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక సోదాలు చేపట్టారు బినామీ సతీష్ ఇంట్లో,రూ, 2 కోట్ల నగదు గుర్తించారు హైదరాబాద్ రంగారెడ్డి మెదక్ నల్గొండ జిల్లాల్లో మొత్తం 18 చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి గచ్చిబౌలిలో భారీ భవంతి వ్యవసాయ భూములు ఫామ్ హౌస్ లు ఉన్నట్లు గుర్తించారు పార్టీ మార్కెట్ విలువ దాదాపు 2, కోట్లు ఉంటుందని అంచనా

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

-దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



హుజురాబాద్ సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)

మంగళవారం రోజు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లంతకుంట గ్రామ దేవాలయం నందు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టుట, స్వామివార్లను ఊరేగింపుగా పల్లకిలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ ఆ దేవుని ఆశీస్సులు మన అందరి పైన ఎల్లవేళలా ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామ్ స్వరన్ రెడ్డి, ధర్మకర్తలు పరమేష్, గోపాల్ రెడ్డి, కిషన్ రెడ్డి ,మల్లేష్, జూనియర్ అసిస్టెంట్ మోహన్ ,మల్లారెడ్డి ఆలయ అర్చకులు దేవస్థాన సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఇంటూరి శేఖర్ కు మాజీ ఎంపీ నామ పరామర్శ



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ సోమవారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు. ఈ విషయం తెలిసిన బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శేఖర్‌ను ఫోన్‌లో పరామర్శించినారు. వారి మాతృమూర్తి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి ఓదార్చినారు. నామ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం కూసుమంచి మండలం, గోపాలరావుపేట గ్రామంలోని శేఖర్ స్వగృహానికి బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, నామ వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు వెళ్లి భద్రమ్మ పార్థివదేహానికి పూలు వేసి నివాళులర్పించారు.

# అత్యవసర సేవకులు ఆపద్బాంధవులు

-ఏజెన్సీ జిల్లాలో ఆపదున్న చోట క్షణాల్లో వాలిపోతున్న అంబులెన్స్‌లు.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మనకు ఎదైన అత్యవసర పరిస్థితి వచ్చింది అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఉపకారి,ప్రాణధాత సంజీవని అంబులెన్స్ మానవ మానవ మనుగడలో కదిలే కాలంతో అడుగులు వేసే పరిస్థితి, అడుగు బయట పెట్టాలంటే తిరిగి గమన స్థలానికి చేరుకుంటామన్నది గ్యారంటీ లేని ప్రయాణాలు ఏటు నుండి ఏ ప్రమాదం వస్తుందో,ఏ రోడ్డు ప్రమాదమో మన కుటుంబాలను రోడ్డున పడేస్తుందో అని ,నిత్యం ఎదో చోట క్షణానికి ఊహించని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాన్ని ఎదుర్కొని ఊపిరి పోస్తున్న అంబులెన్స్ సేవలు. వర్షాకాలం వచ్చిందంటే ప్రతి ఇంటాజ్వరభాదితులు,శ్వాసకోశ సంబంధిత వ్యాధి గ్రస్తులు,మూర్ఛ,డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ మొదలాగే విష జ్వరాలే కాక అతి అత్యవసర ప్రమాదాలు రోడ్డు ప్రమాదాలు,పాము కాటు,తెలు కాటు, పురుగుల మందు ,కడుపునొప్పి,గర్భిణీ స్త్రీ ప్రసవాలు మొదలగు ప్రతి అపదను మనం వాడేది అంబులెన్స్ సేవలు. ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు వందల మందికి ఆపదలో ఆపద్బాంధవులుగా వచ్చి ప్రాణధాతలుగా ఉపిరి పోస్తున్న అంబులెన్స్ సిబ్బంది.



కనీస రోడ్డు మార్గం లేని గొత్తికోయ గుడాలకు వెళ్లి వైద్య సేవలు, గర్భిణీలు సుఖ ప్రసవాలు. ఏజెన్సీ అంటనే వెనుకబడిన. ప్రాంతాలు అభివృద్ధి కి నోచుకోని గ్రామాలు కనీస రోడ్డు మార్గం అంబులెన్స్ వెళ్లలేని గుడాలకు వెళ్లి గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవాలు చేసి తల్లి బిడ్డలకు సురక్షితమైన చికిత్స అందించి అధికారులు, నాయకుల ప్రశంశల అందుకుంటున్నఆపద్బాందవులు. ములుగు జిల్లాలో 14 అంబులెన్స్ వాహనాలు. ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ని కేటాయించి ప్రజలకు ఎలాంటి అత్యవసర పరిస్థితి వచ్చిన తక్షణమే స్పందించి ప్రధమ చికిత్స అందిస్తూ మెరుగైన వైద్య సేవలకై మండల,జిల్లా,ఆ పై ఆసుపత్రులకు తరలిస్తూ. ప్రజలకు ప్రయివేటు వాహనాల్లో కాకుండా ఉచిత సేవలు అందిస్తున్నారు. గడిచిన మూడు నెలల్లో రికార్డు స్థాయిలో అత్యవసర సేవలు అందించిన ములుగు జిల్లా యంత్రంగం. జిల్లా మేనేజర్ పిట్టల రాజ్ కుమార్. జూన్ నుండి ఆగస్ట్ వరకు జిల్లాలోని ఆయా మండలాల్లో వివిధ అత్యవసర సేవలు అందించిన వివరాలు. ములుగు 548, వెంకటాపూర్ 437, గోవిందరావుపేట 235,మంగపేట 343, ఏటూరునాగారం 360, వాజేడు 299, వెంకటాపురం 256,తాడ్వాయి 250, కన్నాయిగూడెం 286, ఎదిరా 213, చుంచుపల్లి. 339, ములుగు మెడికల్ కాలేజి 676, మేడారం దేవస్థానం 416, ములుగు నవజాత శిశువు సేవలు 168 ఇంత అంది భాదితులకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ పెద్దాసుపత్రులకు తరలిస్తూన్నాం.ములుగు. జిల్లాల్లోని ప్రజలంతా ఈ ఉచిత అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని ములుగు జిల్లా 108,102 అత్యవసర సేవల కార్యనిర్వహణాశాఖాధికారి పిట్టల రాజ్ కుమార్ తెలిపారు.

# బండి సంజయ్ ని రాజకీయంగా ఎదుర్కోలేని కేటీఆర్

– క్షేత్రస్థాయిలో దిగ్విజయనేత బండి సంజయ్

– బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

కరీంనగర్ టౌన్,సెప్టెంబర్16(తెలంగాణ పత్రిక)

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీయ వ్యాఖ్యలను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎదుర్కునే దమ్ము ధైర్యం లేకుండా పోయిందని, అందుకే బండి సంజయ్ కుమార్ పై పరువు నష్టం కేసు వేశారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ కిందిస్థాయి నుండి అనేక రాజకీయ ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డ క్షేత్రస్థాయి దిగ్విజయ నేత అని తెలిపారు. కార్పొరేటర్ నుండి కేంద్రమంత్రి స్థాయికి వచ్చిన బండి సంజయ్ కుమార్ కు కేటీఆర్ కు రాజకీయంగా ఎంతో తేడా ఉందన్నారు.



కెసిఆర్ కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన కేటీఆర్ నాడు అధికార అహంకారంతో ఎంతో మందిని దుర్భాషలాడారన్నారు . బండి సంజయ్ కుమార్ ను కేటీఆర్ వ్యక్తిగతంగా విమర్శించి , దుర్భాషలాడిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. బండి సంజయ్ కుమార్ వాస్తవ విషయాలు మాట్లాడితే కేటీఆర్ జీర్ణించుకోలేని స్థితిలో ఉన్నారని, అందుకే పరువు నష్టం దావా కేసులు వేశారని తెలిపారు. ముఖ్యంగా బండి సంజయ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో ఉన్న సమయంలో నాటి బి ఆర్ ఎస్ పై చేసిన వ్యాఖ్యలకు గతంలో కేటీఆర్ పరువు నష్టం కేసు వేశారని,నేడు కూడా అదే రీతిలో కేటీఆర్ మరొక పరువు నష్టం కేసు వేశారన్నారు. గతంలో వేసిన పరునష్టం కేసు కోర్టులో నిలబడలేదని, నేడు వేసిన కేసు కూడా అలాగే నీరుగారి పోతుందన్నారు. కేటీఆర్ రాజకీయ విమర్శలను, వ్యాఖ్యలను తట్టుకునే స్థితిలో లేరని , అందుకే పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు.కేటీఆర్ బెదిరింపులకు బండి సంజయ్ కుమార్ భయపడరని, దీటుగా బదులిస్తారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు పరామర్శ







-ఆర్థిక సహాయం అందజేసిన గూడూరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని గోవిందాపురం, దుబ్బగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని, జోషి తండాకు చెందిన బానోతు లాల్యా, ధారావత్ వీరన్న లు, 365 జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి స్వగృహాలకు వెళ్లి, వారిరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేసి, మనోధైర్యం కల్పించి, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటదని భరోసా కల్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, జిల్లా నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి లు. వారితోపాటు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాషా, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, హెచ్. శివ, భరత్, వెంగంపేట మాజీ సర్పంచ్ కట్ల భవాని విష్ణు, దుబ్బగూడెం మాజీ సర్పంచ్ దారావత్ సరిత బాలాజీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తండ యాకాంబరం, ఎస్టీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు కోర దేవా, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు కందికట్ల బిక్షపతి, గోవిందాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు భగవాన్, వాంకుడోత్ సురేష్, భూక్య భీమ్లా, మాజీ ఉప సర్పంచ్ గునుగుల దామోదర్ రెడ్డి, కాంపాటి వెంకన్న, మేకల యాకయ్య, ప్రవీణ్, సూరయ్య, సుమన్, శేఖర్,నరేష్,స్వామి, ప్రశాంత్, బోడ వెంకన్న, మునగంటి శీను, యువ నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను తొలగించాలి

-సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16:

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అధికారుల నిర్లక్ష్యం, స్థానిక కబ్జాదారుల దుర్మార్గాలు కలిసి ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలకు ఊతమిస్తున్నాయి. ఇందిరమ్మ కాలనీ ఫేస్%-%3లోని బ్లాక్ నెంబర్ 21,22 వెనక ఉన్న ప్రభుత్వ భూమి (సర్వే నెంబర్ 233/15)పై రెండు విల్లాలు అక్రమంగా నిర్మించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం పై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లోని ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు అందజేశారు.





**ప్రభుత్వ భూములపై విల్లాల నిర్మాణం**

ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్న కబ్జాదారులు సర్వే నెంబర్ 274లో ఉన్న పత్రాలతో పర్మిషన్ తీసుకొని, వాస్తవానికి సర్వే నెంబర్ 233/15లో నిర్మాణాలు చేపట్టారని ఆయన ఆరోపించారు. ప్రైవేటు స్థలాలకు సంబంధించిన పత్రాలు చూపిస్తూ ప్రభుత్వ భూములను ఆక్రమించడం ఇప్పుడు నిజాంపేట్‌లో సర్వసాధారణంగా మారిందని పాలబిందెల శ్రీనివాస్ తీవ్రంగా మండిపడ్డారు.

**అధికారుల నిర్లక్ష్యమే కారణం**

ఈ అక్రమాలపై అనేకసార్లు బాచుపల్లి తహసీల్దార్ ఫుల్ సింగ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాను చందర్, మున్సిపల్ కమిషనర్ షబ్బీర్ అలీ, టౌన్ ప్లానింగ్ అధికారిణి సరితలకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. స్థానిక అధికారులే కబ్జాదారులకు సహకరిస్తున్నారని ప్రజల ఆరోపణలను కూడా పాలబిందెల శ్రీనివాస్ గుర్తు చేశారు.



COMMUNIST PARTY OF INDIA (CPI)
BACHUPALLY MANDAL COUNCIL

**నిరసనలు చేపడుతామని హెచ్చరిక**

"వెంటనే ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేసి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో రెవెన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతాము" అని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశి యాదయ్య, పీ. దాస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధపోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపిని తరిమికొట్టండి

**-సీపీఎంజిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్..**

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 16 ( తెలంగాణ పత్రిక).



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపిని తరిమి కొట్టాలని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటం వార్షికోత్సవ సందర్భంగా స్థానిక వీనవంక బస్టాండ్ చౌరస్తాలో అమరవీరుల స్తూపానికి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం మండల సిపిఎం మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభలో ముఖ్య అతిధి గా హాజరైన సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట చరిత్రను వక్రీకరించి రాజకీయంగా వాడుకోవాలని బిజెపి కుట్ర చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలో పోరాటం ఎందుకోసం జరిగింది అనేది పోరాటంలో పాల్గొన్న ప్రజలను అడిగితే తెలుస్తుంది. కానీ ఆ పోరాటంలో పాల్గొనని బీజేపీకి ఏం తెలుస్తుంది? కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ఐదు సంవత్సరాల పాటు జరిగింది. ఈ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు వీర మరణం పొందారు. ఈ పోరాట ఫలితంగా భూస్వామి నుండి కమ్యూనిస్టు పార్టీ పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంపించింది వేలాది గ్రామాలను గ్రామ స్వరాజ్యాలుగా ప్రకటించింది. ఈ సాయుధ పోరాటాన్ని తట్టుకోలేక నిజాం ప్రభు తోక ముడుచుకొని నెహ్రూ దగ్గర చీకటి ఒప్పందం చేసుకుని విలీనం చేయడం జరిగింది. నీ బాంచన్ కాళ్లు మొక్కుతా దొర అన్న పేద ప్రజలతో బందుకు పట్టించి భూస్వాములను తరిమికొట్టించింది .నిజాం ప్రభువును గోల్కొండ ఖిల కింద నీ గోరి కడుతం కొడుకో అని లక్షలాదిమంది ప్రజలు ఐక్యం చేసి జమీందారులను తరిమింది ఎర్ర జెండా. ఈ పోరాటం ప్రపంచ దేశాలను ఆకర్షించింది, కుల మతాలకు అతీతంగా జరిగిన భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటమిది. ఇంతటి ఘన చరిత్ర కలిగిన పోరాటాన్ని హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించేందుకు బిజెపి నీచానికి ఒడిగట్టింది, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ రాజు ముస్లిం,రాజు కింద ఉన్న భూస్వామి విసునూరు రామచంద్రారెడ్డి ఐదువేల ఎకరాల జమీందారు హిందువు 1946 కడివెండి లో దొడ్డి కొమురయ్యను తుపాకీ తూటాలతో కాల్చి చంపారు, 1940 లోనే భూస్వామ్య గుండాలు మహమ్మద్ బంధగీని హత్య చేశారు, పటేల్ సైన్యం విమోచనం చేసిందని బిజెపి చేస్తున్న దుష్ప్రచారం పూర్తిగా అవాస్తవమైనది 1947 నవంబర్ 29వ తేదీన నెహ్రూ పటేల్ ప్రభుత్వం నిజాం రాజుతో ఏదాతద ఒప్పందం చేసుకోవడం జరిగింది, ఈ ఒప్పందం సంవత్సరం పాటు అమల్లో ఉంది. 1948 సెప్టెంబర్ 17న నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్లు విలీనం చేస్తున్నట్టు ప్రకటించాడు, బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రచారం చేస్తున్నట్టు ఉక్కు మనిషైనా పటేల్ నిజాం రాజును శిక్షించకుండా రాజ ప్రముఖ్ గ అందలం ఎక్కించి ఎలా కొనసాగించారు? 70 లక్షల రూపాయల రాజభరణాలు ఎందుకు ఇచ్చారు? పటేల్ సైన్యాలు కనుక ఈ ప్రాంతంలోకి రాకుంటే కమ్యూనిస్టు కార్యకర్తలపై దాడులు చేయకుంటే కమ్యూనిస్టులు నిజాం రాజును ప్రజా కోర్టులో శిక్షించేవారు. దున్నే వాడికి భూమి దక్కేది. భూస్వామ్య వ్యవస్థ రద్దు అయ్యేది, 2500 కమ్యూనిస్టు కార్యకర్తల ప్రాణాలు పోయేవి కాదు . ఈతెలంగాణ ప్రాంతాన్ని కమ్యూనిస్టుల వశం కాకుండా భూస్వాములు అడ్డుకున్నారు. ఇప్పటికీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఇచ్చిన ఆశయాలు నెరవేరలేదు భూమి కొందరు దగ్గరే కేంద్రీకృతమైంది, పేద బడుగు బలహీన వర్గాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. రాజ్యాంగ యంత్రాంగం పెట్టుబడుదారి చేతుల్లో ఉంది అందుకే కమ్యూనిస్టు పార్టీ వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల ఆశయాలు సాధించేందుకు ఈ రాష్ట్రంలో భూ పోరాటాలు కూలిపోరాటాలు, సామాజిక పోరాటాలు, ఉధృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఎం మండల కార్యదర్శి పిల్లి రవియదవ్ మండల నాయకులు ఎన్ ఓదెలు, వై. రమేష్, కే. రాజు, ఏ. రాజు, కె. రాజు,రాజేందర్, మేఘనత్, కుమార్,రాజేష్,శివ, రాజయ్య,ఐలుకోమురు, సాగర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి మార్కెట్ బయోగ్యాస్ ప్లాంట్ కు మోక్షం ఎప్పుడో







**-టెండర్ల ప్రక్రియ పేరుతో ఆరు నెలలుగా మూత పడిన ప్లాంట్...**

**-మార్కెట్లో పేరుకు పోతున్న కూరగాయల వ్యర్థాలతో దుర్గంధం వెదజల్లుతుంది...**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్16 తెలంగాణ పత్రిక :

కూరగాయల వ్యర్థాల నుంచి బయోగ్యాస్,విద్యుత్తును తయారు చేయాలన్న సంకల్పం తో ఏర్పాటు చేసిన కంటోన్మెంట్ బోయిన్ పల్లి లోని కూరగాయల మార్కెట్లో ఏర్పాటు చేసిన బయోగ్యాస్ ప్లాంట్ నేడు అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా మూత పడింది.కూరగాయల వ్యర్థాల నుండి విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ఏర్పాటు చేసిన తెలంగాణలో తొలి బయోగ్యాస్ ప్లాంట్ గా ఒకప్పుడు మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోడీ నుంచి ప్రశంసలు అందుకున్న ఈ ప్లాంట్ నేడు నిరుపయోగంగా మారింది.దీంతో ఇక్కడ రోజుకు 12 టన్నుల కూరగాయల వ్యర్థాలతో ఉత్పత్తి చేసే బయోగ్యాస్,విద్యుత్తు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది.గ్యాస్ ప్లాంట్ మూత పడటంతో గ్యాస్ ను ఉత్పత్తి చేసేందుకు ఉపయోగించే కూరగాయల వ్యర్థాలు మార్కెట్లో నిండిపోయాయి.దీంతో మార్కెట్ పరిసరాల ఈ కుళ్లిపోయిన కూరగాయల వ్యర్థాలతో కంపు కొడుతున్నాయి. కూరగాయల వర్తక సంఘ అసోసియేషన్ సభ్యులు ఆ వేతన వ్యక్తం చేస్తున్న,అయినా దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.కాగా ఆరు నెలల క్రితం మూత పడిన మాట వాస్తవం కాదా.! ఈ ప్లాంట్ ను తెరిచేందుకు టెండర్ల ప్రక్రియ జరుగుతుందని అధికారులు చెపుతున్నప్పటికీ నిర్లక్ష్యపు నీడలు తో అసలు టెండర్ల ఖరారైన తరువాత కూడా ప్రారంభించకపోవడం పలువురు ఆరోపిస్తున్నారు..

**మార్కెట్ యార్డ్ లో2021లో ప్లాంట్ ప్రారంభం...**

కూరగాయల వ్యర్థాలనుంచి బయోగ్యాస్, విద్యుత్తును ఉత్పత్తి చేయాలన్న సంకల్పంతో బోయిన్ పల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో 2021లోనగరానికి చెందిన సిఎస్ఐఆర్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సిఎస్ఐఆర్, ఐఐసిటి) నుండి సాంకేతిక మద్దతు వ్యవస్థతో ఈ ప్లాంట్ను ఏర్పాటు చేశారు. ఐఐసిటి శాస్త్రవేత్తలు, నిపుణుల బృందాలు వాయు రహిత గ్యాస్ లిఫ్ట్ రియాక్టర్ (ఎజిఆర్) ఆధారంగా బయో-మీథనేషన్ టెక్నాలజీని ఉపయోగించి బయోగ్యాస్ ప్లాంట్‌ను నిర్వహించాయి.ఈ వినూత్న సాంకేతికత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టిని ఆకర్షించింది.ఆయన 2021లో తన మన్ కీ బాత్ కార్యక్రమంలో ఈ ప్లాంట్ గురించి ప్రసంశలు కురిపించారు.

**దేశ ప్రధాన తన ప్రసంగంలో బోయిన్ పల్లి సబ్జీ మండీ..**

సబ్జీ మండీలలో కూరగాయలు అనేక కారణాల వల్ల కుళ్ళిపోతున్నాయని, అపరిశుభ్ర పరిస్థితులను వ్యాపింప జేస్తున్నాయని మేము గమనించాము. అయితే హైదరాబాద్‌లోని బోయిన్ పల్లి సబ్జీ మండీలోని వ్యాపారులు వ్యర్థ కూరగాయల నుండి విద్యుత్తును ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నారు.ఇది ఆవిష్కరణ శక్తి అని మోడీ తన మన్ కీ బాత్‌లో అన్నారు. మార్కెట్ వ్యర్థాలు ఇప్పుడు సంపదగా మారుతున్నాయని మోడీ కూడా పేర్కొన్నారు.

**బోయిన్ పల్లి మార్కెట్లో రోజుకు సుమారు 9 నుంచి 12 టన్నుల కూరగాయల వ్యర్థాలు...**

తెలంగాణలో అతిపెద్ద కూరగాయల మార్కెట్ అయిన బోయినపల్లి కూరగాయల మార్కెట్ లో రూ.33 లక్షల వ్యయంతో 2021 మార్చి నెలలో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేశారు.మార్కెట్లో రోజుకు దాదాపు ఎనిమిది నుండి పది టన్నుల కూరగాయల వ్యర్థాలు తయారు అవుతాయి. ఈ వ్యర్థాల ను ప్లాంట్ ద్వారా ప్రాసెస్ చేయడం వల్ల రోజుకు సుమారు 500 యూనిట్ల విద్యుత్,30 కిలోల బయో ఇంధనం ఉత్పత్తి అయ్యేది. కూరగాయల వ్యర్థాల ద్వారా ఉత్పత్తి చేసే గ్యాస్ ద్వారా మార్కెట్ లోని క్యాంటీన్ అవసరాలకు,వీధి దీపాలు, మార్కెట్లోని సుమారు 170 కూరగాయల దుకాణాలు, మార్కెట్ పరిపాలనా భవనం, నీటి సరఫరా నెట్‌వర్క్ కు ఉపయోగిస్తున్నారు.అలాగే మార్కెట్ వంట గదిలో బయో ఇంధనాన్ని ఉపయోగిస్తున్నారు. దీని వల్ల దీని వల్ల ఏడాదికి సుమారు రూ.18 లక్షల వరకు మార్కెట్ కు ఆదాయం సమకూరేది. ఈ బయోగ్యాస్ ప్లాంట్ విద్యుత్తును ఉత్పత్తి చేయడం వల్ల, మార్కెట్ తన విద్యుత్ బిల్లులపై నెలకు రూ.1.5 లక్షల నుండి రూ.3 లక్షల వరకు ఆదా చేస్తోంది.కాంట్రాక్టు సంస్థ టెండరు ప్రక్రియ పూర్తికావడతో ఆరు నెలల క్రితం ప్లాంట్ మూతపడింది.దీంతో మార్కెట్ కు యేడాదికి సుమారు రూ.18లక్షల ఆదాయాన్ని కోల్పోతుండగా,మరో వైపు కూరగాయల వ్యర్థాలతో మార్కెట్ పరిసరాలు కంపుకొడుతున్నాయి.కాగా కూర గాయల మార్కెట్లో వేస్తున్న వ్యర్థాల వల్ల యేడాదికి దాదాపు 6,290 కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉత్పత్తి అవు తుందని,ఇది మార్కెట్ వాతావరణంలో కాలుష్యానికి కారణమవుతుందని సైంటిస్టులు చెపుతున్నారు.అయితే మార్కెట్ ప్రాంతాన్ని పరిశు భ్రంగా ఉంచడమే కాకుండా కాలుష్య రహితంగా కూడా ఉంచేందుకు బయోగ్యాస్ ప్లాంట్ ఎంతో దోహద పడుతుందని,అలాంటి ప్లాంట్ మూత పడటం వల్ల ఒక వైపు మానవాళికి హాని కలిగించే కార్బన్డయాక్సైడ్ శాతం పెరగడంతోపాటు మార్కెట్ ప్రాంతమంతా దుర్గందంగా మారుతుందని పలువురు స్థానికులు అభిప్రాయ పడుతన్నారు.ఇప్పటికైనా అధికారులు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి బయోగ్యాస్ ప్లాంట్ ను ప్రారంభించాలని కోరుతున్నారు.కాగా ప్లాంట్ మూత పడిన విషయమై మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు ను ఫోన్ ద్వారా ఆయన సంప్రదించాం.కొన్ని రోజుల్లోనే ప్లాంట్ ను ప్రారంభిస్తాం అని తెలిపారు.ప్లాంట్ ఓపెన్ చేసేందుకు అవసరమైన టెండర్ల ప్రక్రియ పూర్తయింది. అధికారులు ఆదేశాలు రాగానే ప్రారంభిస్తాం మరో వారం రోజుల్లోబయోగ్యాస్ ప్లాంట్ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.ఇప్పటికే కూరగాయల వ్యర్థాలను ప్లాంట్లో వేసి,ట్రయల్ రన్ చేస్తున్నాము. మరో వారం రోజుల్లో బయోగ్యాస్ప్లాంట్ పనిచేయడానికి సిద్ధం చేస్తున్నాం.. సంజయ్,నిర్మల బయో ఇంజనీరింగ్ డైరెక్టర్...

# బోధన్ పట్టణంలోని పలు గ్రామాల్లో ఇసుకను అమ్ముకుంటున్న ఇసుక దళారులు

**-ఇందిరమ్మ పేర్లతో ఇసుక అ మ్ముకుంటున్నారు**

తెలంగాణ పత్రిక బోధన్. సెప్టెంబర్ 16



"ఇసుక మాఫియాల అధిక రేట్లు: ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరా అవాహనం మరింత సవాలు"

"ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక రేట్లు ధాటుతున్నా, మాఫియా మారుమూల చర్యలు కొనసాగుతున్నాయంటే?"

"ఉచిత ఇసుక హామీకి పేలుతున్న వాస్తవాలు: మాఫియా వ్యవహారాల భారం పెరుగుతోంది" "ఇసుక మాఫియా చేతుల్లో ఇందిరమ్మ ఇళ్ల : అధిక ధరలు – అక్రమ రవాణా" ఆదాయమైన వార్త: ఇంటికి సంబంధించి, తాజా సమాచారం ప్రకారం: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా చేయాలనే ఆదేశాలు ఇచ్చారుబీ ఐతే, బ్లాక్ మార్కెట్ మాఫియా వలపు జరగడం, ఇసుక రవాణా అక్రమాలు సాగిపోవడం వంటి ఆరోపణలు ఉన్నాయి. Illegal sand transportation సమస్య కొందరు దళారులు సరిహద్దుల్ని దాటుకుని ఇసుకను పంపుతూ అధిక లాభాలు పొందుతున్నారు. తెలంగాణలో అధికారులు మరియు పోలీస్ శాఖ వారు రెవిన్యూ శాఖ వారి నుండి ఎటువంటి పరిమిషన్ లేకుండా బ్లాక్ లో ఇసుక అ మ్ముకుంటున్నారు ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఇసుక రవాణా వారిపై కఠినమైన చర్య తీసుకోవాలి.

# సగానికి పరిమితమైన సీసీ రోడ్డు

**-బురద, గుంతలమయంగా ప్రధాన రహదారి**

ముధోల్,16సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని సాయి మాధవ్ నగర్ కు వెళ్లే ప్రధాన రహదారిని ఇటీవల అధికారులు లక్షలు వేచించి సగానికి మాత్రమే సీసీ రోడ్డు ను వేశారు. మిగతా రోడ్డు గుంతలు, బురదతో అధ్వానంగా దర్శనమిస్తుంది. నిత్యం ఈ రోడ్డు గుండా వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, స్కూల్ బస్సులు, వ్యవసాయానికి వెళ్లే రైతులు, పాదచారులకు అవస్థలు తప్పడం లేదు. రోడ్డు గుంతలు, బురద ఉండడంతో ద్విచక్ర వాహనదారులు పలుమార్లు ప్రమాదాలు జరిగి పక్కనే ఉన్న కాలువలో పడి తీవ్ర గాయాలైన సంఘటనలు ఉన్నాయి. నిజామాబాద్, బాసర వెళ్లాలంటే ఈ రోడ్డుయే ప్రధాన రహదారి అధికారులు స్పందించి సిసి రోడ్డు వేయాలని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సగానికి మిగిలిపోయిన ప్రధాన రహదారికి సీసీ రోడ్డును పూర్తి చేసీ తాత్కాలికంగా రోడ్డుకు మరమ్మతులు చేయాలని ద్విచక్ర వాహనదారులు ,కాలనీ వాసులు, రైతులు కోరుతున్నారు.

## ప్రమాదాలు జరగకుండా జాతీయ రహదారి కిరు వైపులా గల పొదల తొలగింపు

**-గూడూరు పోలీస్ సబ్ ఇన్ - స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, మంగళవారం రోజున పోలీసు ఉన్నతాధికారుల సూచన మేరకు, 365 జాతీయ రహదారి జగన్నాయకుల గూడెం మూలమలుపు రోడ్డుకు ఇరువైపులా గల పొదలు, పిచ్చి మొక్కల వల్ల రోడ్డు మూల మలుపు నుండి జాతీయ రహదారిని కలిపే రహదారుల కలయిక అయ్యే క్రమంలో, ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడం వల్ల, పలు రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారడంతో, మంగళవారం రోజున అట్టి పొదలను, చెట్లను, పిచ్చి మొక్కలను సైతం ప్రమాదాలు జరగకుండా నియంత్రణలో భాగంగా తొలగించినట్లుగా, గూడూరు పోలీస్ సబ్ ఇన్ - స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

## సురారం పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

**-నర్సాపూర్ కు చెందిన సాదిక్(35)అనే వ్యక్తి అరెస్ట్.**




సెప్టెంబర్ 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో బైకుల దొంగతనానికి పాల్పడుతున్న సాదిక్. గతంలో ప్లంబర్ గా పని చేసిన అనుభవం ఉండటంతో డమ్మీ తాళం చెవి వాడి బైకులను ఎత్తుకెళ్తున్న సాధిక్. తనిఖీల్లో భాగంగా సూరారం చౌరస్తాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న సాధిక్ ను అరెస్ట్ చేసి చేసి ,అతని వద్ద దొంగిలించిన 10 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలింపు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## విద్యార్థులకు నోట్ బుక్స్ పుస్తకాల పంపిణీ

-పిఎసిఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి -




కోదాడ : సెప్టెంబర్ 16 ( తెలంగాణ పత్రిక )

జిల్లా పరిషత్ ఉన్నత గుడిబండ గ్రామ పాఠశాల నందు గుడిబండ పిఎసిఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు ఉచితముగా నోట్ బుక్స్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై కేసులంటే.... పత్రికా స్వేచ్ఛను కాలరాయడమే

-టీఎస్ఎస్ డబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16.



తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడమంటే పత్రికా స్వేచ్ఛను కాలరాయడమేనని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాక మునుపు జర్నలిస్ట్ లకు చాలా ప్రాముఖ్యత ఉండేదని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత జర్నలిస్ట్ లపై ప్రభుత్వాలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి జర్నలిస్ట్ లకు అన్యాయం చేస్తోందని అన్నారు. రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో సాంబశివరావుపై అక్రమ కేసులు నమోదు చేసినందుకు తమ అసోసియేషన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడతామని అయన హెచ్చరించారు.

## ఏక్లాస్ పూర్ క్యాంప్ లో పోలంబాట కార్యక్రమం

-విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో




కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15.

కోటగిరి మండలంలోని ఎక్లాస్ పూర్ క్యాంప్ నందు కోటగిరి ఏఈ బుజ్జిబాబు ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కోటగిరి ఏఈ బుజ్జిబాబు మాట్లాడుతూ.... నాణ్యమైన విద్యుత్ పరికరాలను వాడాలని రైతులకు సూచించారు. వర్షాకాలంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు తెలిపారు. విద్యుత్ ప్రమాదాలను నివారించటానికి భద్రత చర్యలపై అవగాహన కల్పించారు. ఏజీ ఎల్ మోటార్లకు కెపాసిటర్ల ప్రయోజనాలపై పలు సూచనలను చేశారు. వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించేందుకు 1912 టోల్ ఫ్రీ నెంబర్ సౌకర్యం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఏఈ బుజ్జిబాబు లైఫ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ దాస్ లైన్మెన్ లు రాజు గౌడ్, వైద్యనాథ్ ఏఎల్ఎం బాలకృష్ణ రమణ సిబ్బంది ఇస్మాయిల్ రైతులు రామకృష్ణ శివయ్య మహేష్ సుదర్శన్ అశోక్ రెడ్డి గంగారం గణేష్ కాజా సాబ్ ఎల్లం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సిపి సైబర్ బాధితుల్లో అధికంగా చదువుకున్న వారే అధికమని

తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్ 16



సైబర్ నేరాలకు గురైన చదువుకున్న వారే అధికమని వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు వరంగల్ సైబర్ పోలీసులు సుబేదారి ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు,చేసిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిపి హాజరై మాట్లాడారు సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అపరమత0గా ఉండటంతో పాటు నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.

## విద్యార్థులకు ఉచితంగా అల్పాహార పంపిణీ

కోదాడ : సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక )



పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మానవతా భావం కనబరుస్తూ, మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ హోంగార్డ్ ఏడుకొండలు అరటి పండ్లను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు హోంగార్డ్ ఏడుకొండలు సేవలకు గుర్తుగా అభినందించారు.

## 1993,లో మలబార్ గ్రూప్ స్థాపించబడినప్పటి నుండి, లాభాల్లో 5 శాతాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయిందిస్తుంది

-మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 16, (తెలంగాణ పత్రిక)




మలబార్ గ్రూపు సి.ఎస్.ఆర్ ప్రాజెక్ట్ లో భాగంగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియాతో,నర్చరింగ్ బిగినింగ్స్' అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్, మరియు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియా ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్ ఆఫ్రిన్, కోయికోడ్ లోని మలబార్ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. మలబార్ గ్రూప్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆషర్ ఓ, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నేషనల్ ప్రొఫెషనల్ ఆఫీసర్ డాక్టర్ బి. ముహమ్మద్ ఆషిల్, మలబార్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిషాద్ ఎ.కె. హాజరయ్యారు. నర్చరింగ్ బిగినింగ్స్' ప్రాజెక్టును అమలు చేయడానికి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియాతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన మలబార్ గ్రూప్.సామాజిక బాధ్యత పట్ల తన నిరంతర నిబద్ధతలో భాగంగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియా సహకారంతో, నర్చరింగ్ బిగినింగ్స్,అనే కొత్త సి.ఎస్.ఆర్ చొరవను ప్రారంభించినట్లు మలబార్ గ్రూపు ప్రకటించింది. పట్టణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాల తల్లులు మరియు పిల్లలకు పోషకాహారం అందించడంతో పాటు, వారి శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడానికి, పిల్లల మానసిక మరియు మేధో వికాసానికి మద్దతు ఇవ్వడానికి ఈ ప్రాజెక్ట్ రూపొందించబడింది. భారతదేశంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్. ఆఫ్రిన్: జాతీయ ప్రొఫెషనల్ ఆఫీసర్ డాక్టర్ బి.ముహమ్మద్ అషీల్: మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్: మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆషర్.ఓ, సామాజిక సేవ సంస్థ 'ధనల్' చైర్మన్ డాక్టర్ వి. ఇద్రీస్, మలబార్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిషాద్ ఎ.కె, సీనియర్ డైరెక్టర్లు, మేనేజ్ మెంట్ టీమ్ సభ్యులు మరియు ఇతర ప్రముఖుల సమక్షంలో, కోయికోడ్, కుట్టిక్కటూర్ లోని మలబార్ గ్రూప్ ప్రధాన కార్యాలయంలో ఒక అవగాహన ఒప్పందం పత్రం పై సంతకం చేశారు, ఈ చొరవ మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అమలు చేయబడుతుంది. మలబార్ గ్రూప్ యొక్క ప్రధాన ప్రాజెక్ట్ హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రోగ్రామ్ క్రింద నర్చరింగ్ బిగినింగ్స్ అనే ఈ ప్రాజెక్టు ప్రారంభించబడింది. చిన్న పిల్లల శారీరక, మానసిక మరియు మేధో వికాసానికి, తల్లి గర్భధారణ నుండి పిల్లలు పుట్టి పెరిగే. మొదటి 1,000 రోజులు కీలకమని ప్రపంచ అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే పిల్లల వికాసానికి, తల్లులు మరియు పిల్లలకు ఉచిత పోషకాహారాన్ని అందిస్తుంది, అలాగే శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే వైద్య సేవలను అందిస్తుంది, ముందుగా దీనిని ఢిల్లీలోని పట్టణ ప్రాంతంలో అమలు చేస్తారు, ఆ తరువాత ఇతర రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ఒప్పందంపై సంతకాలు పూర్తి చేసిన సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్, మాట్లాడుతూ, "నర్చరింగ్ బిగినింగ్స్ మాకు చాలా ముఖ్యమైన ప్రాజెక్ట్, ఎందుకంటే ఇది మా 'హంగర్ ఫ్రీ వరల్డ్' చొరవ యొక్క ప్రభావాన్ని మరింత విస్తరిస్తుంది, స్త్రీ గర్భం దాల్చినప్పటి నుండి, పిల్లలు జన్మించి ఎదుగుతున్న సమయంలో వారికి సరైన పోషకాహారాన్ని అందించినప్పుడు మాత్రమే పిల్లలు మానసికంగా మరియు శారీరకంగా పూర్తి సామర్థ్యంతో ఎదగగలరు. విచారకరమైన విషయం ఏమిటంటే, మన సమాజంలో చాలామంది ఈ పోషకారాన్ని పొందలేకపోతున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ తో సహకరించడం ద్వారా, మలబార్ గ్రూప్ ఆరోగ్యకరమైన సమాజాన్ని రూపొందించడంలో తన బాధ్యతను గుర్తిస్తోంది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అందించిన మద్దతు మరియు వారి సహకారానికి మేము చాలా కృతజ్ఞులం అన్నారు. భారతదేశంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్. ఆఫ్రిన్ మాట్లాడుతూ, "ఆరోగ్యకరమైన భవిష్యత్ తరాన్ని రూపొందించడంలో కీలకమైన ప్రాజెక్ట్ ను ప్రారంభించినందుకు మలబార్ గ్రూప్ను వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అభినందిస్తుంది. పోషకాహారం అందించడం మరియు తల్లీబిడ్డల సంరక్షణ అనేది వారి ప్రాథమిక హక్కులు మరియు సమాజం యొక్క బాధ్యత. ప్రభావవంతమైన అనేక సామాజిక సేవా కార్యక్రమాలను మలబార్ గ్రూప్ అమలు చేస్తోంది మరియు నర్సరింగ్ బిగినింగ్స్ ప్రాజెక్ట్ కూడా గొప్ప విజయాన్ని సాధిస్తుందని మేము విశ్వసిస్తున్నాము, అని అన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నేషనల్ ప్రొఫెషనల్ ఆఫీసర్ డాక్టర్ పి. ముహమ్మద్ అషీల్ మాట్లాడుతూ, నర్చరింగ్ బిగినింగ్స్ ప్రాజెక్ట్ సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లల అభివృద్ధిని గణనీయంగా మెరుగుపరిచే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ చొరవ విజయవంతంగా అమలు అయ్యేలా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మలబార్ గ్రూప్కు అన్ని విధాలుగా సహకారం మరియు మద్దతును అందిస్తుంది, అని అన్నారు. 1993లో మలబార్ గ్రూప్ స్థాపించబడినప్పటి నుండి, తమ లాభాల్లో 5 శాతాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయిస్తోంది. హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రాజెక్టు ద్వారా, ప్రస్తుతం భారతదేశంలో ప్రతి రోజూ 60,000 మందికి మరియు జాంబియాలోని మూడు పాఠశాలల్లో 10,000 మంది విద్యార్థులకు ఉచిత పోషకాహార భోజనాన్ని అందిస్తోంది. అదనంగా, వీధి పిల్లలు మరియు పాఠశాల మానేసిన వారికి ఆహారం మరియు విద్యను అందించడానికి, వారు పాఠశాల విద్యకు తిరిగి. వచ్చేలా సహాయపడటానికి భారతదేశం అంతటా 700 కంటే ఎక్కువ మైక్రో-లెర్నింగ్ సెంటర్లు స్థాపించబడ్డాయి. అదనంగా, దాదాపు 30,000 మంది పిల్లలను తిరిగి పాఠశాలకు తీసుకువచ్చారు. నిరాశ్రయులైన తల్లులకు మద్దతు ఇవ్వడానికి 'గ్రాండ్ మా హోమ్'ను కూడా నిర్వహిస్తోంది మలబార్ గ్రూప్. 2007లో స్కాలర్షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుండి, ఇప్పటి వరకు మలబార్ గ్రూప్ 1,15,000 కంటే ఎక్కువ మంది బాలికలకు స్కాలర్షిప్స్ అందించింది. అంతేకాకుండా, ఈ ఒక్క సంవత్సరంలోనే నిరుపేద బాలికల విద్యను ప్రోత్సహించడానికి 33,000 స్కాలర్షిప్స్ మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ పంపిణీ చేయబోతుంది. మలబార్ గ్రూప్ యొక్క సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆరోగ్యం, గృహనిర్మాణం, విద్య, మహిళా సాధికారత మరియు పర్యావరణ పరిరక్షణ భాగంగా ఉన్నాయి..

## ప్రజలకు మరింత చేరువలో పాస్ పోర్ట్ కార్యాలయాలు

-పాస్ పోర్ట్ కార్యాలయాన్ని ఎంపీలతో కలిసి ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్.

-పాల్గొన్న ఆర్ పిఓ జె.స్నేహజారెడ్డి.. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్16 తెలంగాణ పత్రిక :






దేశంలోనే పాస్ పోర్ట్ జారీలో ఐదో స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచిందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ లో నూతన పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సీ రియాజుల్ హసన్,నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కేంద్ర మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీకే.జీ శ్రీనివాస,ఆర్ పిఓ జె. స్నేహజారెడ్డి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి లతో కలసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలోనే మొదటి మెట్రోలో ప్రారంభమైన మొదటి పాస్ పోర్ట్ కేంద్రం ఎంజీబీఎస్ పాస్ పోర్ట్ కార్యాలయమని ప్రారంభించుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆధార్ కార్డు మాదిరి ప్రతి ఒక్కరు పాస్ పోర్ట్ తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీకే.జీ శ్రీనివాస,ఆర్ పిఓ జె. స్నేహజారెడ్డి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి,డిపిఓ శ్రీనివాసరావు వివిధ విభాగల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ఆరోగ్య కేంద్రాల్లో సేవల నాణ్యతపై కలెక్టర్ దృష్టి

పెద్దలింగాపూర్ పీహెచ్సీ తనిఖీ

– సమయపాలన పాటించాలంటూ హెచ్చరిక

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 16: తెలంగాణ పత్రిక





మండలంలోని పెద్దలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని విభాగాలు, వార్డులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఫార్మసీ వివరాలను పరిశీలించారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు.రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు సేకరించిన కలెక్టర్, "ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని" హెచ్చరించారు. సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, అందుబాటులో లేని సిబ్బందిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై ప్రత్యేక శ్రద్ధ గ్యాస్ స్టవ్ పైనే వంట చేయాలని కలెక్టర్ ఆదేశం తరువాత కలెక్టర్ పెద్దలింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్, ఎస్ఈడీ ప్యానెల్స్ పరిస్థితిని ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా గ్యాస్ స్టౌవులపై మాత్రమే తయారు చేయాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులను సూచించారు.

# సైకిల్ పై యాత్రలో 108 దివ్య దేశాల విష్ణు దేవాలయాల దర్శనం

**-భక్తుడికి గ్రామ ప్రజల ఘన స్వాగతం**

కొడిమ్యాల, సెప్టెంబర్ 16: తెలంగాణ పత్రిక.





జగిత్యాల జిల్లా కొడిమ్యాల పట్టణానికి చెందిన వెల్మ మల్లారెడ్డి, కాంతమ్మ దంపతుల చిన్న కుమారుడు వెల్మ నరసింహ రామానుజ దాసన్ (33), అలియాస్ సుదర్శన్ రెడ్డి, దేశ వ్యాప్తంగా 108 దివ్య దేశాల వైష్ణవ దేవాలయాలను సైకిల్ పై ప్రయాణిస్తూ సందర్శించి, సోమవారం స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. డిగ్రీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసిన సుదర్శన్ రెడ్డి, చిన్ననాటి నుంచే వైష్ణవ భక్తి మార్గాన్ని అనుసరిస్తూ జీవనం గడుపుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం హైదరాబాదులో చిన్న జీయర్ స్వామి వద్ద ఉపదేశం పొంది తన పేరును 'వెల్మ నరసింహ రామానుజ దాసన్'గా మార్చుకున్నారు. అప్పటి నుంచి సాత్విక జీవనశైలిని అనుసరిస్తూ, వైష్ణవ క్షేత్రాల దర్శనానికి సంకల్పించారు. సైకిల్‌పై ప్రారంభించిన ఈ యాత్రలో ఆయన మొదట తమిళనాడులోని శ్రీరంగనాథ స్వామి ఆలయం, కేరళలోని అనంత పద్మనాభ స్వామి ఆలయం, నేపాల్‌లోని ముక్తినాథ్, ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్, ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయం, అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వంటి అనేక ప్రధాన వైష్ణవ దేవాలయాలను దర్శించారు. మొత్తంగా దేశంలోని 108 దివ్య దేశాలను 13 నెలల కాలంలో సైకిల్ ప్రయాణం ద్వారా సందర్శించారు. ఆదివారం నాడు కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించిన అనంతరం, కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో బస చేసి, సోమవారం సాయంత్రం స్వగ్రామానికి తిరిగివచ్చారు. నరసింహ దాసన్ స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యులు, భక్తులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. బస్టాండ్ నుండి అంగడి బజార్ మీదుగా ఊరేగింపు నిర్వహించబడింది. పూల దండలు, శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేశారు. ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం భక్తులకు నరసింహ రామానుజ దాసన్ నివాసంలో అన్నవితరణ నిర్వహించబడింది. మహిళలు మంగళహారతులతో పాల్గొనగా, మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యులు, పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు

**- సైదాపూర్ క్రాస్ రోడ్ లో తాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రణవ్.**
**- సింగాపురం నుండి డిల్లీ దాకా ఎదిగిన రైతు బిడ్డ.**
**- రాజ్యసభ సభ్యుడిగా హుజూరాబాద్ ప్రాంతానికి ఎనలేని సేవలు.**
**- జయంతి వేడుకలకు భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు.**

హుజూరాబాద్ సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)



హుజూరాబాద్ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా త్రాగునీటికి, విద్య పరంగా అనేక సేవలు రాజేశ్వర్ రావు అందజేశారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం నాడు మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సైదాపూర్ క్రాస్ రోడ్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, అభిమానులను ఆప్యాయంగా పలకరించారు ప్రణవ్. ఈ సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తాత ఆశయాలను కొనసాగిస్తూ, విద్య ఉద్యోగ కల్పనలో మొదటి స్థానంలో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇష్ట రీతిన ఆస్తి మార్పిడి న్యాయం అడిగితే బెదిరింపులు

**-జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యం చేస్తున్న పంచాయతీ కార్యదర్శి**
**-ఏం చేసుకుంటావో చేసుకో దాన్ని నీకు దక్కనివ్వను**

బిక్నూర్, సెప్టెంబర్ 16 ( తెలంగాణ పత్రిక )

బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆస్తి మార్పిడి జరగాలంటే నియమ నిబంధనలు అవసరం లేదు. న్యాయం అడగడానికి వెళ్లిన బాధితున్ని నువ్వు ప్రజావాణిలో ఇచ్చిన మినిస్టర్కు ఇచ్చిన మేము చెప్పిందే న్యాయమంటూ దబాయిస్తున్న కార్యదర్శి. అంతంపల్లి గ్రామానికి చెందిన పుల్గం వెంకయ్య జంగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో తన తమ్ముడి పులగం నారాయణ పేరు మీద ఉన్నటువంటి 3-90 గల ఇంటిని 30 సంవత్సరాల క్రితం కొనుగోలు చేయడం జరిగింది. పుల్గం వెంకయ్య కి ముగ్గురు కొడుకులు తదనంతరం ఈ ముగ్గురు కొడుకులకు చెందినటువంటి ఆస్తిని ఇద్దరికీ తెలియకుండా పుల్గం రవీందర్ పేరు మీదకి పంచాయతీ కార్యదర్శి ఆస్తి మార్పిడి చేయడం జరిగింది. ఇట్టి ఆస్తి మార్పిడి అన్యాయం అంటూ మిగతా ఇద్దరు కొడుకులు పులగం బాల నర్సు పులగం ప్రవీణ్ కుమార్ గత ఆరు నెలలుగా గ్రామపంచాయతీ చుట్టూరా తిరుగుతున్న పంచాయతీ కార్యదర్శి పట్టించుకున్న పాపాన పోలేదు. విసిగి వేసారి బాధితులు 3 వారాల క్రితం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అనంతరం అట్టి ఫైలు లో ఎలాంటి కదలిక లేదు మండలాధికారులు పట్టించుకోలేదు. న్యాయం చేయండి అంటూ గ్రామపంచాయతీకి వెళ్లినటువంటి బాధితుల్ని ఏం చేసుకుంటావో చేసుకో ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో నీకు అస్సలు ఆ ఆస్తిని చెందనివ్వమంటూ అవమానించి పంపించిన ఘటన మంగళవారం జరిగింది. స్వయంగా కలెక్టర్ గారికి ఇచ్చిన న్యాయం చేయక పోగా ఇలా బెదిరించడం ఎంతవరకు సబబు అని ప్రభుత్వాధికారులు జిల్లా యంత్రాంగానికి సైతం భయపడకుండా ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం న్యాయం కాదు అని బాధితుడు వాపోయాడు. కనీస నియమ నిబంధనలు పాటించకుండా మా ఇద్దరి అనుమతి లేకుండా ఆ ఆస్తిని ఒక్కరికే కేటాయించడం అన్యాయమని బాధితుడు వాపోయాడు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అనంతరం గత మూడు వారాలుగా చేస్తా అంటూ ఇప్పుడు కొందరి సహాయంతో నిర్మొహమాటంగా చేయను ఏం చేసుకుంటావో చేసుకో అని అనడంతో బాధితులు అవాక్కయ్యాడు. సర్పంచులు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఇష్టారీతిన ప్రవర్తించడం దారుణమని ఉన్నతాధికారుల మాటను సైతం పెడ చెవిన పెట్టి అన్యాయానికి వత్తాసు పలకడం కరెక్ట్ కాదని బాధితులు వాపోయాడు. పంచాయతీ అధికారులు కచ్చితంగా తాము పనిచేసే గ్రామంలోనే ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది కానీ ఈ పంచాయతీ కార్యదర్శి అలా కాకుండా నివాసాన్ని వేరే దగ్గర ఏర్పరచుకొని వచ్చి వెళ్తూ ఉంటారని గ్రామస్తులు వాపోయారు.





# ప్రజావాణి ఫిర్యాదు పైన చర్యలు చేపట్టిన అధికారులు

బిక్కనూర్, సెప్టెంబర్ 16 ( తెలంగాణ పత్రిక )



బిక్కనూరు పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద కౌసల్య ఎంక్లేవ్ వెంచర్లో గ్రామపంచాయతీ కేటాయించబడిన 10% స్థలంలో వెంచర్ యజమాని గ్రామపంచాయతీ అనుమతి లేకుండా వేసినటువంటి రేకుల షెడ్డు ని అధికారులు తీసివేయించారు. పట్టణానికి చెందిన గంగల రవీందర్ ఆర్టిఐ జిల్లా ప్రతినిధి ఇట్టి వెంచర్ పైన సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం తీసుకుని ప్రజావాణిలో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. గంగల రవీందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీకి కేటాయించిన స్థలంలో యజమాని రేకుల షెడ్డు వేసుకొని సొంతంగా వాడుకుంటున్నారని అట్టి స్థలాన్ని గ్రామానికి చెందినది అని పంచాయతీ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోరారు. స్పందించిన అధికారులు త్వరితగతిన విచారణ చేసి గ్రామపంచాయతీ స్థలంలో రేకుల షెడ్డు నిర్మించారు అని నిర్ణయానికి వచ్చి చర్యలు చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, డి ఎల్ పి ఓ పాల్గొన్నారు. ఇట్టి సందర్భంగా గంగల రవీందర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి వివరాలు సేకరించామని గ్రామపంచాయతీకి రావలసిన స్థలం కోసం పోరాడమని వెంచర్ యజమాని చాలా రకాలుగా భయభ్రాంతులకు గురి చేశారని అయినా భయపడకుండా ప్రజల కోసం పోరాటం జరిగిందని తెలిపారు.

## బోధన్ హమాలి యూనియన్ సభ్యులు ఆధ్వర్యంలోని సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

సెప్టెంబర్ 16 ( తెలంగాణ పత్రిక )



బోధన్ పట్టణంలోతెలంగాణ హమాలి కార్మికుల యూనియన్ సంఘం సభ్యులు బోధన్ సబ్ డివిజన్ కార్యాలయానికి వచ్చి యూనియన్ కార్మికులకు సమస్య అయినటువంటి జీవనాన్ని ఉపాధి పని లేక జీవనాన్ని కుటుంబాన్ని కొనసాగింపు కష్టంగా మారిందని హమాలి కార్మికులు కలిసి బోధన్ సబ్ కలెక్టర్ కు వికాస్ మహాతో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది హమాలి కార్మికులకు ప్రభుత్వ రంగంలో పని కల్పించాలని వారి బాధలు సబ్ డివిజన్ రెవెన్యూ అధికారికి చెప్పుకున్నారు. ఈ క్రమంలో బోధన్ పట్టణ హమాలి యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు యోగేష్,సభ్యులు సభ్యులు తోటరాముడు,శేఖర్, ప్రవీణ్, లక్ష్మణ్,వడ్డెయ్య ,నాగనాథ్ ,సోమనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

**-మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని చంద్రగూడెం వాసి ఏదునూరి వెంకన్న మాతృమూర్తి మృతిచెందగా, వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. ఆయనతో పాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాసమల్ల రాములు, తంగళపల్లి సునీల్, తంగళ్ళపల్లి కృష్ణ, రాచర్ల నాగయ్య, మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.ద

# స్నేహ మంటే ఇదేరా

**- స్నేహితుని కుటుం బానికి 50 వేల ఆర్థిక సహాయం**



మంగపేట,సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక)

దోస్త్ మేర దోస్త్ తూహై మేరీ జాన్ వాస్తవం రా దోస్త్ నువ్వే నా ప్రాణం అనే పాటకు నిర్వచ నం అయ్యారు ఆ స్నేహితులు ఎప్పు డో 30 ఏండ్ల కింద కలసి చదువుకు న్నారు కానీ ఆనాటి స్నేహంను ఇప్పటికి మరువలేదని చెప్పవ చ్చు ఆ మిత్రులను చూస్తే స్నేహ మంటే ఇదేరా అని పిస్తుంది. మంగపేట మండలం రమణక్కపేట గ్రామం కు చెందిన వీర్ల రామ చంర్ రావు మృతి చెందాగా అతనితో పాటు కలసి చదువు కున్న 1987-88 చెం దిన పదో తరగతి బ్యాచ్ చెందిన చిన్న నాటి స్నేహితులు అందరు కలసి కు టుంబ పెద్దను కోల్పో యి పుట్టెడు దుఃఖం లో వారి తోటి స్నేహి తుని కుటుంబంకు మేము ఉన్నాము అంటూ మృతునితో పాటు 10 తరగతి వరకు చదివిన అం దరు కలసి రూ 50, 000/-వేల ఆర్థిక సహా యం చేసి తోటి స్నే హితనికి అండగా నిలిచి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో 1987-88 పదోత రగతికి చెందిన వారు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి



ఇల్లంతకుంట సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక

మానకొండూర్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ఇల్లంతకుంట మండలంలోని వెంకట్రావుపల్లె, గొల్లపల్లె గ్రామాలలో అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి వారికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చెరుకుపెల్లి రాజిరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్, రాములు,గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషణ్ బీ - పడాయి బీ శిక్షణ తరగతులు




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, భూపతి పేట రైతు వేదికలో, పోషణ్ బీ - పడాయి బీ కార్యక్రమాన్ని, గూడూరు మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నీలోఫర్ అజ్మీ, గూడూరు, కొత్తగూడ, గంగారం మూడు మండలాల అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఇందులో భాగంగా, వాళ్ళతో రోల్ ప్లే (పోషణ, ఈ సి సి ఈ మీద ), టి ఎల్ ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్) ఆక్టివిటీస్, గ్రోత్ మానిటరింగ్ మీద ప్రదర్శనలు తదితర సెషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ, ఏసీడీపీఓ అలాగే సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# త్వరలోనే గూడెంకు బస్సు

- కష్టకాలంలో ఆదుకున్న సాయికిరణ్
- డిపో మేనేజర్ తో మాట్లాడి గూడెంకు బస్సు సాంక్షన్ చేయించిన నేరడిగుంట ముద్దుబిడ్డ సాయికిరణ్.

తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం సెప్టెంబర్ 16



ఎన్నో ముక్కులు మొక్కుతే గాని కరుణిస్తాడో కరునియ్యడో ఆ దేవుడు మన గ్రామం ముద్దుబిడ్డ ఒగ్గు సాయికిరణ్ వినాయకుని లడ్డు పంపిణీ కార్యక్రమంలో గూడెం ప్రజల బాధను తెలుసుకొని ఆ బిడ్డ సాయి కిరణ్ గ్రామానికి బస్సు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము చదువుకునే పిల్లలు బడులకు వెళ్లడానికి చాలా కష్టంగా మారింది, దేవుని ప్రసాదం ఇచ్చి మాకు మోక్షం కలిగించావు కానీ ఈ బస్సు తీరని లోటుగా మిగిలిపోయింది ఇంతవరకు ఎంతోమంది రాజకీయ నాయకులు వచ్చి మీకు బస్సులు ఇస్తాము బడులు కట్టిస్తాము ఏ కష్టం రాకుండా చూసుకుంటాము అని ఎన్నికల సమయంలో వాగ్దానాలు ఇచ్చారు కానీ ఏ ఒక వాగ్దానం నెరవేర లేకపోయింది నిన్న నీ రాకతో మళ్లీ మా లోపల ఆశలు పుట్టుకొచ్చాయి యి ఆ ఆశలు ఎక్కడ నిరాశ పరుస్తావో నన్న భయం మాలో ఉండిపోయింది ఇప్పటివరకు మాటలకే పరిమితమైన నాయకులను చూసాము కానీ ఇప్పుడు నిజమైన నాయకుల్ని చూస్తున్నాము నీ రుణము తీర్చుకోలేనిది అవకాశం వస్తే తప్పకుండా బిడ్డ నీ రుణం తీర్చుకుంటాము అని గూడెం ప్రజలు అంటున్నారు.

## సిఎస్సి విలేజ్ డిజిటల్ సేవా సొసైటీని ఆదుకోవాలి

-జిల్లా ఉపాధ్యక్షుడు కూడలి కిరణ్ కుమార్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆన్లైన్ ద్వారా చేయుటకు సిఎస్సి సెంటర్లకు అనుమతి ఇవ్వాలని సోమవారం రోజున సిఎస్సి విలేజ్ డిజిటల్ సేవా సొసైటీ ఉపాధ్యక్షులు కూడలి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పౌర సేవలను, రెవెన్యూ సర్వీసులు, ఆర్టిఏ సర్వీసులు, లేబర్ కార్డు సర్వీసులు ఆన్లైన్ ద్వారా అప్లికేషన్లు చేసుకుని సేవలను సిఎస్సి కామన్ సర్వీస్ సెంటర్ లకు చేయుటకు అవకాశం కల్పించాలని గ్రామస్థాయిలో ప్రజలకు, పౌర సేవలను మరింత చేరువ అయ్యే అవకాశం ఉన్నందున సిఎస్సి ద్వారా చేయుటకు అనుమతిని జిల్లా కలెక్టర్ కు తెలంగాణ సిఎస్సి విలేజ్ డిజిటల్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశాము సిఎస్సి సెంటర్ నిర్వాహకులు గత 12 సంవత్సరాలుగా గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ సేవలను డిజిటల్ లిటరసీ మిషన్ కంప్యూటర్ శిక్షణ, ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్, పిఎంకెవి, వంటి అనేక కార్యక్రమాలను పట్టణ గ్రామీణ స్థాయి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆన్లైన్ అప్లికేషన్లను చేస్తూ గ్రామస్థాయిలో ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటున్న మాకు రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్ అప్లికేషన్ చేసేలా కల్పించాలని కోరారు కలెక్టర్ కు వినతిపత్రం అందించిన వారిలో ఉపాధ్యక్షులు కూడెల్లి కిరణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ అంబటి సాయి కృష్ణ,ఏడబోయిన అనిల్ ఉన్నారు.

## జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో వేములవాడ హన్మాజీపేట విద్యార్థులు ప్రతిభ



వేములవాడ, సెప్టెంబర్, 16, తెలంగాణ పత్రిక.

సెప్టెంబర్ 14వ తేదీన హైదరాబాద్ బోడుప్పల్ లో నీ బొమ్మక్ బాలయ్య గార్డెన్స్ లో జరిగిన 29వ జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ టోర్నమెంట్, విక్టరీ షోటాకన్ కరాటే అసోసియేషన్ ఇండియాలో వేములవాడ మరియు హనుమాజీపేట కు చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొని వివిధ పథకాలు సాధించారు. వేములవాడ లిటిల్ స్టార్ స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు శ్రీకర్ మరియు ఆదిత్య చరణ్ వెండి ఫతకాలు మరియు హనుమాజీపేట జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన 18 మంది విద్యార్థులు శివకుమార్ మరియు వర్షిత బంగారు పతకాలు తపస్వి,భవ్యశ్రీ, స్నేహిత,నిపుణశ్రీ వెండి పాతకాలు ధరణి, నైమిశా,గ్రీష్మ,శ్రీవల్లి,గీతిక ప్రియ,మనస్విని,శృతిక,శ్రీ శరణ్య,నందిత,వైష్ణవి,లక్ష్మి తనుజ కాంస్య పతకాలు సాధించారు వీరి యొక్క కరాటే శిక్షకుడు అబ్దుల్ మన్నాన్ శిష్యుడు కనికరపు రాజశేఖర్ కావున విద్యార్థుల ప్రతిభకు ప్రధానోపాధ్యాయులు హనుమాజీపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్ శ్రీకాంత్ మరియు వేములవాడ లిటిల్ స్టార్ స్కూల్ బొంగుని శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

# ఘనంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ జన్మదిన వేడుకలు

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక





నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ప్రధాన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కీర్తిశేషులు పెండెం కట్టయ్య రాజకీయ వారసుడు యంగ్ లీడర్ పెండెం రామానంద్ పుట్టినరోజు సందర్భంగా నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించిన అనంతరం టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పేరు మీదు నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, నర్సంపేట పట్టణ 30వ వార్డు యూత్ అధ్యక్షుడు గద్ద అఖిల్, పాడించిన పాటను ఆవిష్కరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

# మత్తుకు ఎవరూ బానిస కాకూడదు









- యువత దేశానికి మార్గదర్శకంగా మెదలాలి..
- రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఈగల్ అనే నినాదంతో మత్తును అరికట్టిస్తుంది..
- మాదకద్రవ్య వ్యతిరేకతపై అవగాహన ర్యాలీ అభినందనీయం..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 16 ( తెలంగాణ పత్రిక )

యువత మత్తుపదార్థాలకు బానిస కాకుండా చూసుకోవాల్సిన బాధ్యతపై అందరిపై ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే సూచించారు. మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ స్థానిక ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి పెద్ద ఎత్తున యువతతో మసీదు చౌరస్తా, జెండా చౌరస్తా మీదుగా స్థానిక ఎం.బి గార్డెన్స్ వరకు పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం స్థానిక ఎం.బి గార్డెన్స్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాదకద్రవ్యాల నివారణ చర్యలను మత్తుకు బానిస కాకూడదని యువతకు ఎమ్మెల్యే పలు సూచనలుచేశారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉందన్నారు. మత్తుపదార్థాలను సేవించడానికి డబ్బు కోసం చాలా మంది విద్యార్థులు చెడు మార్గాలను ఎంచుకుని, జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. విద్యార్థుల అలవాట్లు, కదలికలపై విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు దృష్టిపెట్టాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల్లో వస్తున్న మానసిక, శారీరక మార్పులను గమనించాలన్నారు. విద్యార్థులు కళాశాలలో ప్రవర్తించే తీరు, పరిసర ప్రాంతాల్లోని వ్యాపార కార్యకలాపాలపై నిఘాపెట్టాలని సూచించారు. గంజాయి అమ్మ కం, వాడకం నిషేధమన్నారు. ఇందులో ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్ద సంఖ్యలో యువతను భాగస్వామ్యం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. మత్తుకు ఎవరూ బానిస కావద్దని యువత దేశానికి మార్గదర్శకంగా మెదలాలని యువతకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ అనే నినాదంతో మత్తును ప్రారదోలడానికి గట్టి సంకల్పంతో పని చేస్తున్నారన్నారు. యువత ముఖ్యంగా వారి తల్లిదండ్రులకు గౌరవం కల్పిస్తూ సమాజంలో గొప్ప పేరును సంపాదించాలని తెలిపారు. యువత పెడదారులు పట్టకుండా సమాజంలో ఆదర్శవంతంగా ఉండాలని ఎవరికివారు తమకు మాకెందుకులే అని అనుకోకుండా మాదకద్రవ్యాలపై ఇతరులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అలాగే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేపడుతున్న మెరుగైన వైద్య సేవలను ప్రజలందరికీ వివరించారు. మత్తు అనే పదం అంటేనే భయపడే విధంగా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, పెద్దపల్లి డిసీపీ కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ, మానసిక వైద్య నిపుణులు వరష్, సిఐలు ప్రవీణ్, అనిల్, ఎస్సైలు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, టి.ఎన్.జి.వో అధ్యక్షులు బొంకూరి శంకర్, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## ఈ నెల 20వ తేదీన, ములుగు జిల్లా లొ ఉన్న, అన్ని గ్రామ పంచాయితీకార్యాలయం ముట్టడి విజయవంతం చెయండి, వీహెచ్పీఎస్ ఎంఆర్పిఎస్.,జాతీయ నేత, నెమలి నర్సయ్య మాదిగ,

ఏటూర్ నాగారం (తెలంగాణ పత్రిక)సెప్టెంబర్ 16,జిల్లా బ్యూరో,



ఏటూరునాగారం, మండల కేంద్రంలో,తహసిల్దార్ గుర్రపు జగదీశ్వర్ కు వినతిపత్రం అందించిన, అనంతరం,ఈ రోజు16,న వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర జిల్లా నేతలు రాష్ట్ర నాయకులు ఎలిగంటి మోహన్ రావుముఖ్య అతిథులు బీ- మాదిగ దండోరా జాతీయ నేత నెమలి నర్సయ్యమాదిగ,ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్ష న్ దారుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు ఈనెల 20 రోజున వికలాంగుల కు 6000/- చేయుత పెన్షన్ దారుల పెన్షన్4000/- హెచ్చింపు నూతన పెన్షన్లు దారులకు పెన్షన్ 4000/- మంజూరు చేయాలని డిమాండ్ పై ములుగు జిల్లా ఉన్న కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేసిన పెన్షన్ దారులను చైతన్యవంతం చేయుటకు మండలంలో అన్ని గ్రామాల నుండి వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా సీనియర్ నాయకులు నీలాల డాక్టర్ శీనన్న, వి హె పి ఎస్,మహిళా విభాగం సీనియర్ నాయకురాలు శివనేని గీతక్క ఆధ్వర్యంలోముట్టడికార్యక్రమం,ఈసందర్భంగాముఖ్య అతిథిగా హాజరైన మాదిగ దండోరా జాతీయ నేత దళిత రత్న నెమలి నర్సన్న మాదిగ, మాట్లాడుతూ.రాష్ట్రంలో ఉన్న అన్ని రకాల వికలాంగులు వృద్ధులు వితంతువులు నూతనంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి పెన్షన్దారునికి పెన్షన్మంజూరు. చేయాలని డిమాండ్ కార్యాలయాన్ని ముట్టడి చేయడం జరరుగు తుదని, అదేవిధంగా వికలాంగులు, వృద్ధులు వితంతువుల ఆత్మబంధువు పద్మశ్రీ మంద కృష్ణమాదిగన్న కార్యాచరణవిజయవంతం గ్రామాలలో చైతన్య సభలు మరియు ప్రచారం చేయడం తోపాటు ఈనెల 20 న ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్దారుల హక్కుల పోరాట సమితి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పెన్షన్ ధారులు నూతన పెన్షన్ మంజూరు కోసం దరఖాస్తు పెట్టుకున్న దరఖాస్తుదారులతో పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి చేయాలని పిలుపునివ్వడం జరిగింది జరిగింది కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎంపల్లి జాషువా మాదిగ తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షుడు వట్టం జనార్ధన్ మహజన సోషలిస్టు పార్టీ మండల నాయకులు ఆతుకూరి లక్ష్మణ్ మాదిగ విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు,గ్యారే మల్లయ్య జిల్లా నాయకులు పూజారి మాణిక్యం నిర్మలక్క మహమ్మద్ హుస్సేన్ మియాఎండి ఖాదర్ హుస్సేన్ మియాఆదివాసి జిల్లా నాయకులు పూనెం నాగన్న ఆదివాసి. విహెచ్పిఎస్ మహిళా విభాగం ములుగు జిల్లా సీనియర్ నాయకురాలు కన్నె బోయిన సరస్వతి యాదవ్, జరుపుల రఘు నాయక్ గంటా నారాయణరెడ్డి షేక్ ఖాదర్ మీయా, గూడూరు కోమాల తదితరులు పాల్గొన్నారు,

## గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను చెల్లించాలి

ముధోల్,16సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



గ్రామపంచాయితీ కార్మికుల పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు రెండు,మూడు నెలలకోసారి వేతనాలు చెల్లిస్తే కుటుంబ పోషణ ఎలా జరుగుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దసరా, బతుకమ్మ పండుగ కు పస్తులే ఉండేలా కార్మికుల జీవితం మారిందన్నారు. ప్రభుత్వం నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ప్రకటనలకే పరిమితమైందని పేర్కొన్నారు. ప్రతి కార్మికునికి రెండు జతగా బట్టలు నిత్యవసరాలు సరుకులను అందజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా రతన్, ఉపాధ్యక్షులుగా భూమన్న, బండి శంకర్, ప్రధాన కార్యదర్శిగా రవి, సాయి, కార్యదర్శిగా రమ, త్రిశూల, కేర్బ,కోశాధికారిగా సాయినాథ్ లుఎన్నికయ్యారు.

# ఉపాధ్యాయులలో ఉన్న నైపుణ్యాలను పెంచేందుకే టిఎల్ఎం మేళా

-ప్రాథమిక విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి..
-ఎస్ఈఆర్ టి డైరెక్టర్ గాజర్ల రమేష్
-టిఎల్ఎం మేళాను సందర్శించి అభినందనలు..

చిగురుమామిడి,సెప్టెంబర్16 (తెలంగాణ పత్రిక):

విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా బోధించేందుకు వీలుగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలను పెంచేందుకే టిఎల్ఎం మేళాను నిర్వహిస్తున్నమని, ప్రాథమిక విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఎస్ఈఆర్ టీ డైరెక్టర్ గాజర్ల రమేష్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భవిత కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక స్థాయిలో విద్యా బోధనకై ఏర్పాటు చేసిన ఆక్సిలరేషన్ లెర్నింగ్ (ఏఎక్స్ఎల్) ల్యాబ్ ను



పరిశీలించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భవిత కేంద్రంలో దివ్యాంగులకు అందిస్తున్న సేవలను ఐఈఆర్పి, ఫిజియోథెరపీ డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే చిగురుమామిడి మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్న మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) మేళాను జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా టీ ఎల్ ఎం లను ఏ విధంగా ఉపయోగిస్తున్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అలాగే టిఎల్ఎం ఉపయోగించడం ద్వారా విద్యార్థులలో ఎలాంటి విద్య సామర్థ్యాలు పెంపొందుతాయని వారిని అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఉపాధ్యాయులను అభినందించారు .హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో బాస మధుసూదన్ లు ముఖ్యఅతిథిగా హాజరై టిఎల్ఎం మేళాను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి,మండల విద్యాధికారి పావని, మండల నోడల్ అధికారి రాజయ్య, చిగురుమామిడి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇర్షాద్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఆయా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు నాయకులు చిట్టమల్ల రవీందర్,పూల లచ్చిరెడ్డి,జిల్లెల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు

-తహసీల్దార్ ఉదయ్ కుమార్.

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16 ధర్మారం

ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని తరగతి గదిలోనే దేశ భవిష్యత్ రూపుదిద్దుకుంటుందని ధర్మారం తహసీల్దార్ ఉదయ్ కుమార్ అన్నారు. ధర్మారం మండలం జక్కన్నపల్లి లోని సంస్కృతీ బంకెట్ హాల్ లో సోమవారం సాయంత్రం జరిగిన ధర్మారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహసీల్దార్ మాట్లాడుతూ సమాజములో ప్రతీ ఒక్కరి జీవితాలను తీర్చిదిద్ది దేశ ప్రగతిని సాధించుటలో కీలకమైనది వృత్తి ఉపాధ్యాయ వృత్తి అనీ, ఉపాధ్యాయులను గౌరవించుకోవటం చాలా గొప్ప కార్యక్రమమని అన్నారు. ఈ సందర్భంగా తన గురువులను గుర్తు చేసుకుంటూ స్వీయ అనుభవాలను వివరించారు. మండల పరిధిలోని మండలపరిషత్, జిల్లా పరిషత్, మాడల్ స్కూల్, కేజీబివి, గురుకుల పాఠశాలలనుండి ఎంపికైన ఇరవై మూడు మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి ప్రభాకర్ లతో కలిసి శాలువా, మెమంటో లతో పాటు అప్రిసియేషన్ సర్టిపికెట్ లతో ఘనంగా సన్మానించారు. అలాగే ఇటీవల జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు





పొందిన మండల ఉపాధ్యాయులు ఏ. మల్లేశం, ఎస్.కృష్ణమోహన మూర్తి, సముద్రాల వంశీమోహనా చార్యులను మరియు ఈ విద్యా సంవత్సరం లో విద్యార్థుల సంఖ్యను పెంచిన పత్తిపాక, కటికెనపల్లి, రచ్చపల్లి, బొమ్మారెడ్డి పల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నూతి మల్లన్న, మోతిలాల్ నాయక్, వంశీమోహనా చార్యులు, రాజేష్, అనుమల్ల శారద, సంపత్, భాగ్యలక్ష్మి లను కూడా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపారులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి వాఖ్యతగా నందిమేడారం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఆనంతోజు పద్మశ్రీ వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ. మల్లేశం, షీలా, మాడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, కేజీబివి ఎస్. ఓ. శోభ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు జాడి శ్రీనివాస్,నూతి మల్లన్న,వ్యాల్ల రాజేందర్ రెడ్డి, ఎస్.మల్లారెడ్డి, గుమ్ముల నాగరాజు, శంకర్ నాయక్,కాట నర్సయ్య, మోతిలాల్ నాయక్, పులిపాక కిషన్,మహమ్మద్ జహంగీర్, ప్రధానోపాధ్యాయులు దేవి రమేష్,కొండ వసంత,క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు ఎదుల్ల ప్రేమ్ సాగర్, బట్టు కుమారస్వామి, కవిత, శ్రీలత, మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది సురేష్, సునీత, రాజు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం కాదు... బకాయిల ప్రభుత్వం

-గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం కాదు, బకాయిల పాలన కొనసాగుతోందని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ "నిన్న ఫీజు బకాయిల కోసం విద్యాసంస్థలు బంద్ జరిగాయి. నేడు ఆరోగ్యశ్రీ బిల్లులు ఇవ్వలేదని ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయనున్నట్లు ప్రకటించాయి. ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. విద్యార్థులకు కార్పొరేట్ చదువు, పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందని ద్రాక్షలా మారింది" అని పేర్కొన్నారు. "విద్య, వైద్యం



రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం చేతులెత్తేయడం దారుణం. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు కోట్ల రూపాయలు కేటాయిస్తున్న రేవంత్ సర్కార్... విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించడానికి, పేద ప్రజల ఆరోగ్యశ్రీ బిల్లులు క్లియర్ చేయడానికి డబ్బులు లేవని చెప్పడం ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు. "ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.1700 కోట్ల ఫీజు బకాయిలు, రూ.1200 కోట్ల ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించాలి. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు తీవ్రతరం చేస్తాం" అని డా. అంజిరెడ్డి హెచ్చరించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనం ఓజోన్ డే కార్యక్రమం

-ఇచ్చోడ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆచి శ్రీనివాస్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-సెప్టెంబర్ 16 :-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మంగళవారం రోజునా రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఓజోన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆచి శ్రీనివాస్ ఓజోన్ పొర యొక్క ప్రాముఖ్యతను మరియు దాని క్షీణత వలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించడంతోపాటు ఓజోన్ పొరను కాపాడుకునే




బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి తగు కృషి చేయాలనితెలియజేశారు. సమన్వయకర్త డాక్టర్ సరిత రాణి ఓజోన్ పొరను పరిరక్షించాలంటే క్లోరో ఫ్లోరో కార్బన్స్ ,కార్బన్మోనాక్సైడ్ ,కార్బన్ డయాక్సైడ్ వంటి ఉద్గారాలను తగ్గించడంతోపాటు, మొక్కలను నాటడం, పునరుత్పాదక శక్తి వనరుల ఉపయోగం భవిష్యత్తు తరాలను కాపాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సరస్వతి ,డాక్టర్ మధు ,డాక్టర్ అనిత, ప్రభాత్ రావు, దయాకర్ ,విజయకుమార్, డాక్టర్ తిరుపతి, సుభాష్ ,బాలకృష్ణ ,విజయలక్ష్మి మరియు కార్యక్రమం యొక్క సమన్వయకర్త సరిత రాణి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న సేవలో ప్రముఖ సింగర్ వరం

వేములవాడ, సెప్టెంబర్,16, తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని ప్రముఖ తెలుగు గాయని వరం మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి ముందుగా కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అందరిని చల్లగా చూడు స్వామి అంటూ వేడుకున్నట్లు తెలిపారు. అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## కట్టుకథలు - మాయమాటలు ఇంకెన్నాళ్లు?

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 16( తెలంగాణ పత్రిక)



సెప్టెంబర్ 17 పేరు వినగానే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జ్ఞాపకాలు మోగిపోతాయి. నాలుగువేల ప్రాణాలు బలి కావడం, పదిలక్షల ఎకరాలు పంచబడడం, మూడువేల గ్రామాలు విముక్తి పొందడం – ఇవన్నీ ప్రజాస్వామ్యానికి మార్గదర్శకమైన చరిత్ర. ఈ పోరాటానికి నేటికి 77 ఏళ్లు పూర్తయ్యాయి. అయితే ఈ రోజు జ్ఞాపకాన్ని వక్రీకరించేవారి కొరతలేదు. "విమోచన దినం" పేరుతో బీజేపీ–ఆర్ఎస్ఎస్ శక్తులు ప్రజల మధ్య విభజన గీతలు గీయడానికి ప్రయత్నిస్తున్నాయి. నిజం ఏమిటి? ప్రజల దోపిడీకి కారణం మతం కాదు, దోపిడీ వర్గం. హిందూ దేశ్‌ముఖులూ, జాగీర్దారులూ నిజాం రాజుతో కలసి ప్రజలను అణచివేశారు. రజాకార్లకు అండగా నిలిచినవారిలో హిందువులే ఉన్నారు. మరోవైపు మఖ్దూం మొహియుద్దీన్, షోయబుల్లాఖాన్ వంటి ముస్లింలే ప్రజల పక్షాన పోరాడారు. 1948 సెప్టెంబర్ 17తో నిజాం లొంగిపోయినా, మూడు సంవత్సరాలు యూనియన్ సైన్యాలు తెలంగాణలో కొనసాగి కమ్యూనిస్టులపై యుద్ధం చేశాయి. అంటే ఆపరేషన్ పోలో అసలు లక్ష్యం ప్రజలను కాపాడటమేగాదుబీ కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచివేయడమే. నేటి పరిస్థితులు కూడా అప్పటి పీడనలను గుర్తు చేస్తున్నాయి. మత విద్వేషాలు, అసమానతలు, అణచివేతలు మళ్లీ పెరుగుతున్నాయి. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. చరిత్రను వక్రీకరించే కట్టుకథలను తిరస్కరించి, తెలంగాణ సాయుధ పోరాటం చూపిన దారిలో ముందుకు సాగాలి. ఎందుకంటే నిజమైన విమోచన ఎల్లప్పుడూ ప్రజల చేతుల్లోనే ఉంటుంది.

మల్లెల రామనాథం తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి

## బహుజనులకు గృహాల నిర్మాణం చేపట్టండి

సత్తుపల్లి, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)



భారతీయ యువ సేవా సంఘ్ (బివైఎస్ఎస్) యువ మోర్చా జాతీయ అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు గిరిజనులు, బహుజనులకు గృహాల నిర్మాణం కోసం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, భారత రాష్ట్రపతి కి విన్నప పత్రం సమర్పించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోని గిరిజన మరియు బహుజన మండలాల్లో సుమారు 70% కుటుంబాలు గుడిసెల్లో, వర్షాలతో దెబ్బతిన్న తాత్కాలిక ఇళ్లలో నివసిస్తున్నారని, భారీ వర్షాల వల్ల అనేక కుటుంబాలు ఇళ్లు కోల్పోయి, చాలా మంది ప్రమాదకర పరిస్థితుల్లో జీవిస్తున్నారని, ఇప్పటివరకు జిల్లా కలెక్టర్లు, మండల రెవెన్యూ అధికారులు, జిల్లా పరిషత్ అధికారులు, రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్, జాతీయ గిరిజన సంఘం వద్ద పలు వినతులు సమర్పించినా తగిన చర్యలు చేపట్టలేదని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మాత్రమే స్పందించి సంబంధిత అధికారులకు రాశారు, కానీ ఆ తరువాత ఎటువంటి చర్యలు ప్రారంభం కాలేదని, రాష్ట్ర ప్రభుత్వం తమ పార్టీ అనుచరులకు గృహాలు మంజూరు చేస్తూ, నిజమైన అర్హులైన గిరిజనులు, బహుజనులను నిర్లక్ష్యం చేస్తోందని విన్నపంలో ప్రస్తావించారని అందువల్ల మద్దిశెట్టి సామేలు కేంద్ర ప్రభుత్వాన్ని గౌరవప్రదంగా కోరారు.

## అంగన్వాడీ టీచర్లు కు ముడురోజుల శిక్షణ




కొడకండ్ల సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక):

ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో కొడకండ్ల ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న కొడకండ్ల, దేవరుప్పుల , పాలకుర్తి మండలాల అంగన్వాడీ టీచర్లకు పోషణ్ భీ పడాయి భీ అనే కార్యక్రమంపై శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని రామవరం రైతువేదిక, కొడకండ్ల ఐకెపి సెంటర్లో రెండు బ్యాచిలుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపివో సత్యవతి మాట్లాడుతూ పోషణ్ బి పడాయి బి అనే కార్యక్రమం శిక్షణలో అంగన్వాడీలో అవలంబిస్తున్న ప్రీస్కూల్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధతో అందరి పిల్లలకు ఆట పాటలతో చిన్నతనం నుంచే పిల్లలకు మంచి అలవాట్లు దినచర్యను నేర్పిస్తూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను అందించడంతో పాటు నాణ్యమైన పోషకాహారం అందించడంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ సరళ, సావిత్రి, శ్రీదేవి,తహేర బేగం, ఝాన్సీరాణి ఆసిస్టెంట్స్ శరత్ బాబు నవీన్ నాయుడు, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సోమయ్య, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నాగన్నని పరామర్శించిన మట్టా దయానంద్



తల్లాడ, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)

తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమిశెట్టి నాగన్నని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి స్వగృహం నందు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య విషయాలను గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని చెప్పి ప్రభుత్వపరంగా ఎలాంటి సహాయమైనా చేస్తామని ఆరోగ్యపరంగా తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, కటికి కిరణ్ కుమార్, కేతేపల్లి భాస్కరరావు, నంబూరి మోహన్ రావు తదితరులు, పాల్గొన్నారు.

### పాత్రికేయుడిని పరామర్శించిన
## టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు




మల్లాపూర్ సెప్టెంబర్ 2025 (తెలంగాణ పత్రిక)

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న మల్లాపూర్ మండల కేంద్రం మన తెలంగాణ రిపోర్టర్ మిడిదోడ్డి మల్లేష్ ను, టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్ రావు వేంపల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం పరామర్శించారు.మల్లేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల్ చారి, జిల్లా కోరెపు రాజ్ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి,జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగిరెడ్డి రఘుపతి, పాత్రికేయులు సింగిడి శంకర్,వాసం లింబాద్రి,వాసరి రవి,గంగాధరి సురేష్,కనుములు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రధాని మోడీ జన్మదినం

-మొదటి పేజీ తరువాయి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 17న తన 75వ పుట్టినరోజు జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా సేవా పక్వాడ పేరుతో దేశవ్యాప్తంగా 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకూ సేవాకార్యక్రమాలు నిర్వహించనుంది. బిహార్ బీజేపీ యూనిట్ మోదీ పుట్టినరోజును మరింత ప్రత్యేకంగా జరుపుకోనుంది. ప్రధానమంత్రి బాల్యం నేపథ్యంలో రూపొందిన చిత్రాన్ని రాష్ట్రంలోని 243 అసెంబ్లీ నియోజవర్గాల్లో బుధవారంనాడు ప్రదర్శించనుంది. దీనితో పాటు-రెండువారాల సేవాపక్వాడ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాలు, క్లీన్లీనెస్ డ్రైవ్, పీఎం మోదీ సాధించిన విజయాలపై ఎగ్జిబిషన్, చర్చాగోష్టులు నిర్వహించనుంది.

## ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

-మొదటి పేజీ తరువాయి: ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. డెహ్రాడూన్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. సహస్త్రధారలో వరద ధాటికి పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద,ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు,దుకాణాలు, హోటళ్లు దెబ్బతిన్నాయి. రహదారుల పైకి భారీగా వరద చేరడంతో వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు. తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. డెహ్రూడూన్‌లో సహస్త్రధార ప్రాంతంలో వరదలు సంభవించి రోడ్లు కొట్టుకుపోయాయని రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం మంగళవారం వెల్లడించింది. ఈ వరదల్లో చిక్కుకుపోయిన వారికి ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం సహాయక చర్యలు చేపట్టింది. ఇక ఉత్తరాఖండ్ జిల్లాలో వరదలు రావడంతో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని సమాచారం. దేవభూమి ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో సహా వంద మందికిపైగా ప్రజలను రెస్క్యూ దళం కాపాడింది. వర్షాల వల్ల సహస్త్రధార, మాల్ దేవతా, ముస్సోరీ ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు- విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ సిబ్బంది బృందాలుగా ఏర్పడి 300 - 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.కాగా, ఈ వరదల వల్ల సహస్త్రధార, డెహ్రాడూన్‌లో కొత్త దకాణలు దెబ్బతిన్నాయి. ఈ వార్తవిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం డెహ్రాడూన్‌లో, సహస్త్రధార ప్రాంతాల్లో పర్యటించారు.

# ప్రభుత్వ పాఠశాలను... సందర్శించిన....







**-రాష్ట్ర మహిళ మరియు బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు హేమలత అగర్వాల్**
**-ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ ..**
**-బాలల హక్కుల పరిరక్షణ జిల్లా అధికారి రాజేంద్రప్రసాద్, సెక్రటరీ మధురవాణి , సెక్టోరియల్ తిరుపతి**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 16 :-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను... రాష్ట్ర మహిళ మరియు బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు హేమలత అగర్వాల్ సందర్శించారు... పాఠశాలలోని తరగతి గదులను, పాఠశాల గ్రౌండ్ను పరిశీలించారు.. విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుంది కావున చక్కగా చదువుకొని ఉజ్వలమైన భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని.... మీ తల్లిదండ్రులు ఇప్పుడు మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని.. మీరు చక్కగా చదువుకొని ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులను చక్కగా కాపాడుకోవాలని... సమాజానికి మార్గదర్శకులుగా కావాలని.. మీకేమైనా సమస్యలుంటే 1098 కి నిరంతరంగా ఫోన్ చేసి చెప్పవచ్చు అని అన్నారు.. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ .. మధ్యాహ్న భోజనం బిల్లులు రాకపోవడం వల్ల అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాల ఇదే కావడంతో నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న యూనిఫామ్ కుట్టడానికి ప్రభుత్వం నుండి 100 రూపాయలు ఇవ్వడంతో... విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ లు కుదరడం లేవని...కాబట్టి బయట మార్కెట్లో దర్జీలకు యూనిఫామ్ లు కుట్టడానికి 300,400 ఉందని.. మహిళ, బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు కు వివరించారు.. ఈ అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని ప్రజల ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు ఆమె తెలిపారు.. పాఠశాలను పరిశీలించిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, బాలల హక్కుల పరిరక్షణ జిల్లా అధికారి రాజేంద్రప్రసాద్, సెక్రటరీ మధురవాణి , సెక్టోరియల్ తిరుపతి, సోషల్ వర్కర్ రవికాంత్, పాఠశాల ఉపాధ్యాయులు.. తది తరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల పై అక్రమ కేసులు ఎత్తి వెయ్యాలి

పెద్దపల్లి, ప్రతినిది సెప్టెంబర్ 16 ( తెలంగాణ పత్రిక )

ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడం.ప్రజలకు అండగా నిలుస్తున్న నాలుగో స్తంభమైన మీడియాపై, పాత్రికేయులపై అక్రమంగా కేసులు పెట్టడం దుర్మార్గం.పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లిస్తున్న కారకులను కఠినంగా శిక్షించాలి. జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. టీ న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి సాంబ శివ రావు మీద పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. పెద్దపల్లి అమరవీరుల స్తూపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టుల ఆందోళన కు సీపీఐ నాయకులు మద్దతు పలికి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా




రంగంపై ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించడంతోపాటుగా వార్తలు రాసిన, ప్రచురించిన జర్నలిస్టులపై అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. కీలకమైన మీడియా రంగంపై ఆంక్షలు విధించడంతో పాటుగా అక్రమంగా కేస నమోదు చేసి భయభ్రాంతులకు గురయ్యేలా చేయడం దారుణమన్నారు. ప్రజా సమస్యలను ఎత్తి చూపుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టుల మీద ప్రభుత్వం కుట్ర పూరితంగా కేసులు పెట్టడాన్ని ఖండించారు. జర్నలిస్టుల మీద కేసుకు పెట్టడం అంటే ఆర్టికల్ 19 హరించడమే అవుతుందన్నారు. టీ న్యూస్ ఖమ్మం ప్రతినిధి సాంబ శివ రావు మీద కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపి, ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్లు అంకరీ ప్రకాష్, కాల్వ రమేష్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, తిర్రీ తిరుపతి, సహాయ కార్యదర్శి ఆర్కుటి మల్లేష్, కత్తెర్ల తిరుపతి, తిర్రీ శంకర్, మంద్రి సతీష్ రెడ్డి, ముద్దసాని సమ్మయ్య, ఎర్రోజు వేణుగోపాల్, కొయ్యడ తిరుపతి, సాబిర్ పాషా, తూర్పటి శ్రీనివాస్, తొట్ల తిరుపతి, నల్లపూ తిరుపతి, మాచర్ల వంశీ, ఇజ్జగిరి వెంకటేష్, కత్తెర్ల చందర్, మేకల సంతోష్, రామకృష్ణ, జర్నలిస్టుల పాల్గొన్నారు. సిపిఐ జిల్లా నాయకులు తాండ్ర సదానందం, సీపెల్లి రవీందర్, బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు యూపీ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు

**-స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 16 ( తెలంగాణ పత్రిక )



మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ తో కలిసి స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీస్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.హైపర్ టెన్షన్,డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, దేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలన్నారు .జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ , డిపిఓ వీరబు చ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో హత్య కేసును చేదించిన పోలీసులు

**-జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుల్లపేట గ్రామ శివారులో జరిగిన ఆటో డ్రైవర్ హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు.**
**-విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ రఘు చందర్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 16




14 వ తేదీ రాత్రి,ఆటో డ్రైవర్ ఎండీ. నయీముద్దీన్ (50) తన ఆటోలో ప్రయాణికులను తీసుకెళ్తున్న సమయంలో, బీహార్ రాష్ట్రం సంస్తిపూర్ జిల్లాకు చెందిన దర్శన్ సాహ్ని (31),సునీల్ సాహ్ని (41)లు కిరాయి ప్రయాణికులుగా ఎక్కారు. ప్రయాణంలో కిరాయి చెల్లింపు విషయమై డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగిన నిందితులు, డబ్బు ఇవ్వకుండా గొడవ చేసి, మృతుడి మెడను గుడ్డతో నులిమి, అనంతరం బండరాయితో దాడి చేసి క్రూరంగా హత్య చేశారు.హత్య అనంతరం మృతుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను దోచుకుని, అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నం 391/2025, 103(1) బి ఎన్ ఎస్ కింద నమోదు చేసి, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ఆధారాలను సేకరించి, తక్షణమే నిందితులను పట్టుకున్నారు.వారి వద్ద నుంచి హత్య సమయంలో ఉపయోగించిన రక్తపు మరకలున్న దుస్తులు, దొంగిలించిన మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.పై కేసును 24 గంటల్లో చేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో కృషి చేసిన రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, రూరల్ ఎస్సై సధాకర్, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.విజయలక్ష్మి అధ్యక్షతన రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకురాలు వీ.వాణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓజోన్ పొరను రక్షించుకోవడం మన అందరి బాధ్యత. ఓజోన్ పొర లేకపోతే ఈ భూమిపై జీవమన్నదే ఉండదు. జీవరాశి మనుగడకు పరోక్ష కారణం ఓజోన్ పొరనే. ఈ ఓజోన్ పొర లేకపోతే భూమి అగ్నిగోళంగా మండుతుండేదాని తెలిపారు. రసాయన శాస్త్ర అధ్యాపకురాలు వి.వాణి మాట్లాడుతూ



ఈకార్యక్రమ నేపథ్యం"ఫ్రమ్ సైన్స్ టూ గ్లోబల్ యాక్షన్."అని తెలుపుతూ ఓజోన్ పొర తరుగుదలను దానికి గల కారణాలను దాని పరిరక్షణకు చేపట్టే కార్యక్రమాలు సాంకేతిపరంగా విశితంగా, వివరించారు ఇట్టి కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు రాధిక, శివాని, విందు, హర్షిత, విజయలక్ష్మి తదితర విద్యార్థులు ఓజోన్ పొర తరిగి పోవడానికి గల కారణాలు దాని పరిరక్షణకు చేపట్టే జీవన సరళిని పోస్టర్, మోడల్ ప్రజెంటేషన్ రూపంలో అందరినీ ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు. ఇట్టి ఓజోన్ పొర యొక్క విశిష్టతను పరిరక్షణను మానవ జీవన విధానంలో మార్పును, ప్రభుత్వ విధానములో కొత్తదనమును, శాస్త్ర పరిశోధన అంశాలలో విప్లవాత్మకమైన మార్పుల యొక్క ఆవశ్యకతను గురించి తెలిపారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్,పి. ధర్మపురి, డాక్టర్ శ్రావణ్ కుమార్ డాక్టర్ ఆది విష్ణు, డాక్టర్ కె. వి.బిక్షమయ్య,శ్రీనివాస్ మనోహర్, సుచరణ్, కృష్ణ ప్రసాద్,మహేష్, జగన్నాథం, శైలజ, దీపికా,భార్గవి, రమ్య, రవీందర్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : కాంతారావు

**కూకట్‌పల్లి సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)**

ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు కూకట్ పల్లి నియోజకవర్గం పరిధి బాలాజీనగర్ 115 డివిజన్ లో నిర్వహించబోయే సేవా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూకట్ పల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ బీజేపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటైన సన్నాహక సమావేశంలో కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజుల పాటు టి-బిజెపి హైకమాండ్ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలను



డివిజన్ వారిగా విజయవంతంగా నిర్వహించాలన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్ కేంద్రాల్లో జాతీయ జెండాలు ఎగుర వేయాలని, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు 15 రోజుల పాటు బిజెపి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించనున్న "సేవాపక్షం"లో భాగంగా డివిజన్ వారిగా మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్ చేపట్టడం, రక్తదానం, సెప్టెంబర్ 21న నెక్లెస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి నమో యువ రన్ 3కే మారథాన్ మాదక ద్రవ్య రహిత దేశంగా మార్చాలన్న సంకల్పంతో రన్ ఏర్పాటు చేస్తున్నట్లు అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలను జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘురాం, భగవంత్ రెడ్డి, రాము, గోపి, వెంకటరమణ, శేఖర్, రమణమూర్తి, జగదీష్, సీతారాం, సూరిబాబు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఆరోగ్యమే మా బాధ్యత

**-పాత్రికేయులు సహకరించాలి.**

**-డిప్యూటీ సీఎంఓ మధు కుమార్.**

**రామకృష్ణపూర్ సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక**

సింగరేణి ఏరియా ఆసుపత్రులలో పేషెంట్ ఆరోగ్యమే లక్ష్యంగా అందరూ పనిచేస్తున్నారని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా హాస్పిటల్ డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధు కుమార్ అన్నారు. తమ ఆసుపత్రికి వచ్చిన పేషంట్ల కేర్ మాత్రమే తమ లక్ష్యమని, అన్ని వర్గాల వారితోపాటు పాత్రికేయులు ఈ విషయమై సహకరించాలని ఆయన కోరారు. మంగళవారం క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ కో ఆర్డినేటర్ దుస్స శివప్రసాద్ ఆధ్వర్యంలో పాత్రికేయులు కలిసిన సందర్భంగా ఆయన ఈ వాఖ్యలు చేశారు. తాను గతంలో ఇక్కడే చెస్ట్ ఫిజీషియన్ గా పనిచేశానని, ఈ



ప్రాంతం వారితో తనకు చాలా పరిచయాలున్నాయని అన్నారు. ప్రస్తుతం ఇదే హాస్పిటల్ కి డిప్యూటీ సీఎంఓ గా తాను రావడం తనకు సంతోషాన్ని ఇస్తున్నదన్నారు. ఇది ఓ మంచి బాధ్యతగా భావిస్తున్నానన్నారు. చీటికిమాటికి రిఫర్లు చేస్తున్నారన్న అపోహను తొలగించి ఉన్నత స్థాయి వైద్యం ఇక్కడే అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తనకు ఎంతో సహకరిస్తున్నారని ఆయన అన్నారు. కాగా బెల్లంపల్లి డివైసిఎంఓగా పనిచేసి అక్కడ ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రిగా తీర్చిదిద్ది రామకృష్ణాపూర్ వచ్చిన మధు కుమార్ ను క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు అభినందించారు. రామకృష్ణాపూర్ కు బదిలీపై వచ్చిన సందర్భంగా ఆయనకు మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.అధ్యక్షులు కలవల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మేరుగు నారాయణ, కోశాధికారి పరికిపండ్ల రాజు, ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్, సహాయ కార్యదర్శి పోలుదాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్లకు కక్కుర్తి పర్యవేక్షణ గాలికి

**- అస్తవ్యస్తంగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ,**

**- పర్యవేక్షణ చేయని అధికారులు, ప్రజా ప్రతినిధులు,**

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16,**

ఈరోజు మియాపూర్ డివిజన్ వివిధ కాలనీలో పర్యటించిన యం సి పీ (యు) నాయకులు ఈ సందర్భంగా యం సి పీ ఐ (యు )మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారుతున్నది.మియాపూర్ ప్రాంతంలోని వివిధ కాలనీలలో ఎం ఎ నగర్, స్టాలిన్ నగర్, నడిగడ్డ తాండ, హె డి ఎఫ్ సి బ్యాంక్ హై టెన్షన్ రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పొంగిపొర్లుతున్న మ్యాన్ హోల్స్ ఎక్కడికక్కడ విరిగిపడిన అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి పాడైన మ్యానువల్స్ ను డ్రైనేజీ వ్యవస్థను సరిచేయడంలో విఫలమవుతునన్నారు. కాంట్రాక్టర్లతో సంబంధిత అధికారులు కుమ్మక్కై కమిషన్లకు ఆశపడి కాంట్రాక్టర్లు చేసే పనులలో





నాణ్యతను పరిశీలించక పోవడంతో రిపేరు చేసిన రెండు మూడు రోజులకే మళ్లీ పాడైపోతున్నవి. కాంట్రాక్టర్ చేసిన పనులను సంబంధిత అధికారుల, ప్రజా ప్రతినిధులు, పర్యవేక్షణ లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఇటీవల రెండు రోజుల క్రితం ఎమ్.ఏ. నగర్ రోడ్డు నెంబర్ 1 ,8 లలో మ్యాన్ హోల్స్ కట్టిన మరుసటి రోజు బీటలు వారీ వాడక ముందే పాడైపోయినాయి. ఇలాంటి పరిస్థితి అన్ని ప్రాంతాల్లో జరుగుచున్నది. ఈ మధ్య కాలంలో కురుస్తున్న భారీ వర్షానికి డ్రైనేజీలు పొంగి మరుగు నీరంతా రోడ్లపై కి వచ్చి ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారు. తక్షణం డ్రైనేజీ వ్యవస్థను పాడైన మాన్ హోల్సు ను తక్షణమే నాణ్యమైన రిపేరుచేయించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలనిఎంసిపిఐ(యు)మియాపూర్ డివిజన్ కమిటీ తరుపున డిమాండ్ చేస్తున్నాం . సమస్యలు పరిష్కరించకపోతే జన సమీకరణ చేసి సంబంధిత కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని , యం సి పి ఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ నాయక్ హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో యం సి పీ ఐ (యు ) మియాపూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, స్థానిక పార్టీ సభ్యులు మైదం శెట్టి రాణి, డి శ్రీనివాసులు, స్థానికులు పాల్గొన్నారు.

# బడికెళ్లాలంటే నాలుగుమైళ్ళు నడవాల్సిందే

**ఏటూరునాగారం(ములుగు)సెప్టెంబర్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

ఆ ఊరి విద్యార్థులు బడికెళ్లాలంటే బాట పట్టాల్సిందే నాలుగు మైళ్ల దూరం నడవాల్సిందే.వివరాల్లోకి వెళ్తే ఏటూరునాగారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలోని రాంనగర్, లంబాడితండా,పప్కాపురం గ్రామాల నుండి సుమారు 40 మంది విద్యార్థులు 6 నుండి 10 వరకు చదివే వాళ్ళు ఉన్నారు.అయితే వీరికి వచ్చిన ప్రధాన సమస్య రోజుకు 4 కిలోమీటర్లు నడిచి బడికి రావాలి.ఒక్కో విద్యార్థికి సుమారు 10 నుండి 15 కేజీల. బరువున్న బ్యాగులను అంతదూరం నడుచుకుంటూ రావాలంటే కష్టంగా ఉందని, దాని వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని సర్కార్లు మారిన మా బాధలుతీరట్లేవని ,ఇప్పటికైనా అధికారులు. స్పందించి తక్షణమే మాకు బస్ సౌకర్యం ఉదయం,సాయంత్రం సమయాల్లో కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.



# ఆయిల్ పామ్ తోటలను పరిశీలించిన ఉద్యాన శాఖ విస్తిరణ అధికారి మరియు లోహియా మేనేజర్



**కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16**

కథలాపూర్ మండలం భూషణ్ రావుపేట్ గ్రామంలోని ఆయిల్ పామ్ తోటలను ఉద్యాన విస్తిరణ అధికారి, అన్వేష్, లోహియా కంపెనీ మేనేజర్ విజయ్ భరత్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం 30-34 నెలల వయసున్న ఆయిల్ పామ్ తోటల్లో పూత తీసివేయకుండా ఉంచుకోవాలని, త్వరలో ఆ తోటలలో పరాగ సంపర్కం కోసం పురుగులను విడుదల చేస్తామని తెలిపారు. చెట్ల పాదులలో ఎలాంటి గడ్డి మందులు పిచికారీ చేయవద్దని, మట్టలు కోయవద్దని సూచించారు. అలా చేసినచో మగ పూత ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి 3 నెలలకు ఒకసారి సిఫార్సు చేసిన ఎరవులు యూరియా 525 గ్రాములు, డిఏపి 325 గ్రాములు, పొటాష్ 500 గ్రాములు, ప్రతి 6 నెలలకు ఒకసారి
మెగ్నీషియం సల్ఫేట్ 250 గ్రాములు, బోరాన్ 100 గ్రాములు మొక్క మొదలు నుండి 03 ఫీట్ దూరంలో వేసుకోవాలని సూచించారు. కొత్తగా ఆయిల్ పామ్ వేసే రైతులకు మొక్కలు 90% సబ్సిడీపై రూ.20/- కే అందజేస్తున్నామని, ఎకరానికి సంవత్సరానికి రూ. 4200/- చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు అందజేస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్, ఒక పాసుపోర్టు సైజు ఫోటో సంబంధిత హెచ్ ఈ ఓ , ఏఈవోకు లేదా లోహియా ఫీల్డ్ ఆఫీసర్ కి గాని దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. రైతులు జనార్దన్ రెడ్డి, రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్ పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ భాషా దినోత్సవం



**ముధోల్,16సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం హిందీ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత, ముఖ్యఅతిథులు వశిష్ట కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అఖిలేష్ కుమార్, సంజీవ్, రమేష్,గణపతి, నర్సింగరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ జ్ఞాన సరస్వతిదేవి , ప్రేమ్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ హిందీ భాష దినోత్సవ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశ జాతీయ భాష హిందీ గురించి వివరించారు. హిందీ భాష పై విద్యార్థులు పట్టు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయురాలు కవిత యాదవ్ ను అభినందించారు. దీంతో హిందీ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీలు హిందీ భాష పై కవిత్వాలు, ఉపన్యాసలు ,కథలు, లఘునాటికలు, నృత్యాలు ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, స్వర్ణలత, అంజుమ్ పర్వీన్, నీరజ, షాయీదపర్వీన్, కొక్కుల గంగాధర్, లక్ష్మి, సరిత దేవి తో పాటు తదితరులున్నారు.

# నెల్కి వెంకటాపూర్ గ్రామంలో పటికి బెల్లం పట్టివేత

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16 దండేపల్లి**



దండేపల్లి మండలం లోనెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన అత్తె గంగాధర్ కిరాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన 60 కిలోల నల్ల బెల్లం,240 కిలోల పటికను పట్టుకున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా సిఐ గంగారెడ్డి, లక్సెటిపేట ఎక్సైజ్ ఎస్సై మౌనిక తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేయడంతో పాటుగా తాహసిల్దార్ కార్యాలయంలో బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నంబాల పాఠశాలలో స్టిల్ ప్లేట్ గ్లాస్ పంపిణీ

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16 దండేపల్లి**



దండేపల్లి మండలంలోని నంబాల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువును అభ్యసిస్తున్నటు వంటి విద్యార్థిని విద్యార్థులకు శ్రీ శివ సాయి గణేష్ సేవ సమితి సభ్యుడు సుబ్రమనేశ్వర రవి వాళ్ళ కుమారుడు హర్వన్ శౌర్య పుట్టినరోజు సందర్భంగా స్టీల్ ప్లేట్ గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెట్టం తిరుపతి వినోద్ శర్మ ప్రసన్నమ్మ ధనలక్ష్మి లావణ్య కవిత సౌజన్య శైలజ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంజిత్ గ్రామస్తులు పాల్గొనటం జరిగింది.

# సింగరేణి అధికారులకు శుభవార్త

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక )



సింగరేణిలో ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న అధికారుల పీఆర్పీ ఫైల్ ఎట్టకేలకు క్లియర్ అయింది. కార్మికుల పక్షమే కాకుండా అధికారుల కోసం కూడా మొదటినుండి ప్రభుత్వం ముందు అంశాన్ని తీసుకువచ్చిన ఐఎన్‌టీయూసీ, సెక్రటరీ జనరల్ మరియు తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ కి అధికారులు మరియు అధికారుల సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా శ్రీ జనక్ ప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,కి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి

వాంకిడి, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):-




మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకొని ఇంజనీర్స్ దినోత్సవాన్ని ఇంజనీర్లు అసిఫాబాద్ లో లైసెన్స్ సర్వేయర్ల తో జరుపుకున్నారు. సివిల్ ఇంజనీర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. 1908 నిజాం మీర్ మహబూబ్ అలీ ఖాన్ పాలించిన కాలంలో మూసీ నది ఉప్పొంగిన హైదరాబాద్ సంస్థానం అతలాకుతలం అయినప్పుడు అప్పటి నిజం ఆయనను పిలిచి డిజైన్ అడిగారని అందుకు గాను విశ్వేశ్వరయ్య ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ను నిర్మించారని, అలాగే పూణే లో కూడా ఆటోమేటిక్ వాటర్ ఫ్లడ్ డ్యాం ను నిర్మించారు. ఇప్పటికి కూడా డ్యాం చెక్కు చెదర కుండా వాడుక లో ఉన్నదని భారత దేశంలో అనేక డ్యాం లు, రోడ్స్ లకు డిజైన్ ఇచ్చారని ఆయన చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం 1955 లో భారత దేశపు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రధానం చేశారని సివిల్ ఇంజనీర్ దుర్గం ప్రశాంత్ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ



వాంకిడి,సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం లోని తేజపూర్ గ్రామంలో ఇందిరమ్మ నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ మంగళవారం భూమి పూజ చేశారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ.. మండలంలో అనర్హులకు కాకుండా కేవలం అర్హులైన పేదవారికి మాత్రమే ఇండ్లు మంజూరు చేశామన్నారు. మండలం లోని గ్రామాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీజేపీ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని విమర్శలు చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీమండల లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎకానంద్, వాంకిడి మాజీ ఉప సర్పంచ్ సెల్వట్కర్ పెంటు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టు, ఉపాధ్యాయునికి ఘన సన్మానం



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 16:

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన పెబ్బేరు సీనియర్ జర్నలిస్టు నారాయణదాసు శ్రీనివాసులుని, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన దొడ్ల దయానంద్ ని పెబ్బేరు మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి మెమొంటోలను అందజేయడమైనది. భవిష్యత్తులో వారు ఎన్నో పదవులు అలంకరించాలని ఆకాంక్షించడమైనది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నారాయణదాసు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి సదుర్ల సురేష్, గౌరవ అధ్యక్షులు సదుర్ల శంకర్, డాక్టర్ నారాయణ, ఉపాధ్యక్షులు సుగురు జయన్న,దొడ్ల వరదరాజులు, కోశాధికారి ఆంజనేయులు, ఆరేపల్లి గోవిందు, ఆరెపల్లి సోమరాజు, సదుర్ల శ్రీనివాసులు, సుగురు రవి, సురేష్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నోళ్లో వేచిన కల... ఈనాడే నిజమయ్యే

-రాచబాటలకు మార్గం సుగమం
-కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో మూడు ప్రాజెక్టులకు ఆమోదం
-మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం ఆమోదం
-రూ.77 కోట్లు మంజూరు చేసిన కేంద్ర మంత్రి గడ్కరీ
-నెరవేరనున్న గన్నేరువరం వాసుల చిరకాల వాంఛ
-వేములవాడ- సిరికొండ రోడ్డు నిర్మాణానికి రూ.23 కోట్ల మంజూరు
-ఆర్నకొండ - మల్యాల డబుల్ రోడ్డు విస్తరణ పనులకు రూ.50 కోట్ల మంజూరు
-బండి సంజయ్ కు ధన్యవాదాలు చెబుతున్న ఆయా ప్రాంతాల ప్రజలు
-భారీ మెజారిటీతో గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల రుణం తీర్చుకుంటానంటున్న కేంద్ర మంత్రి
-మరిన్ని రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలను సైతం కేంద్రానికి పంపినట్లు వెల్లడి
-రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరిన బండి సంజయ్

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16:



పోరాడి పోరాడి విసిగిపోయిన వాళ్లకు తీపి కబురు అందిస్తే ఎట్లుంటది?....... సాధ్యమే కాదని చేతులెత్తేసిన సామాన్యులకు ఆ పని సాధ్యమైతోందని తెలిస్తే ఎట్లుంటది?........ ఊహించని కల నిజమైతే ఎట్లుంటది?.... ఒక్క మాటల చెప్పాలంటే.... "ఆ కిక్కే వేరబ్బా"... ఇప్పుడు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గన్నేరువరం -కొత్తపల్లి, వేములవాడ- సిరికొండ, ఆర్నకొండ - మల్యాల ప్రాంతాల మధ్యనున్న ప్రజల పరిస్థితి కూడా సరిగ్గా అట్లాంటిదే. ఈ మూడు ప్రాంతాల ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఊహించని తీపి కబురు తీసుకొచ్చారు. అదేమిటంటే గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ అయిన మానేరు నదిపై హైలెవెల్ వంతెనను నిర్మించేందుకు కేంద్రాన్ని ఒప్పించి రూ.77 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారు. అట్లాగే చొప్పదండి నియోజకవర్గంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ లేన్ విస్తరణ పనుల కోసం రూ.50 కోట్ల నిధులను మంజూరు చేయించారు. దీంతోపాటు వేములవాడ నుండి సిరికొండ వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం రూ.23 కోట్ల నిధులకు ఆమోద ముద్ర వేయించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 412.36 కి.మీల మేరకు 34 ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ రూ.868 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆ నిధులను మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర రహదారుల మౌలిక సదుపాయల నిధి(సీఆర్ఐఎఫ్ కింద తెలంగాణకు మంజూరైన మొత్తం రూ.868 కోట్ల నిధుల్లో ఏకంగా రూ.150 కోట్లు ఒక్క కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికే కేటాయించడం విశేషం. ఆ వివరాల్లోకి వెళితే... మానేరు నదిపై హైలెవల్ వంతెనను నిర్మించాలనేది గన్నేరువాసుల చిరకాల వాంఛ. దీనికోసం గన్నేరువరం మండలంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దశాబ్దన్నర కాలంగా పోరాడుతూనే ఉన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉన్నారు. ఐక్య కార్యాచరణ సమితి పేరుతో మండల ప్రజలంతా ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లుసహా అనేక ఉద్యమాలు నిర్వహించారు. తొలిసారి ఎంపీగా పోటీ చేసే సమయంలో బండి సంజయ్ కుమార్ వారి ఉద్యమానికి బాసటగా నిలిచారు. గెలిస్తే బ్రిడ్జి నిర్మాణానికి తన వంతు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి పంపాల్సి ఉంది. కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే కేంద్రాన్ని ఒప్పించి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పినా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో గత ఐదేళ్లుగా ఆ ప్రతిపాదనలకు మోక్షం కలగలేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, కేంద్రంలో బండి సంజయ్ కేంద్ర మంత్రి కావడంతో మళ్లీ ఈ అంశం తెరపైకి వచ్చింది. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం పలుమార్లు కేంద్ర మంత్రిని కలిసి విజప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించేలా చేశారు. కేంద్రం వద్దకు ప్రతిపాదనలు రాగానే కేంద్ర రోడ్డు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని, ఆ శాఖ ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి గన్నేరు వరం ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని కోరారు. సానుకూలంగా స్పందించిన గడ్కరీ తాజాగా ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారు. మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు గుండ్లపల్లి పోతూరు రోడ్, బావూపేట ఖాజీపూర్ రోడ్డు నిర్మాణంవల్ల గన్నేరు వరంతోపాటు బెజ్జంకి, ఇల్లంతకుంట, కొత్తపల్లి, కరీంనగర్ మండలాల ప్రజలకు రవాణా కష్టాలు తీరనున్నాయి. ఈ బ్రిడ్జి లేకపోవడంవల్ల గన్నేరువరం నుండి కరీంనగర్ కు రావాలంటే చుట్టూ తిరిగి రావాల్సి ఉంటుంది. దాదాపు 40 కి.మీల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. తాజాగా బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యితే దాదాపు 30 కి.మీలకు పైగా దూరం తగ్గనుంది. చదువుకోవడానికి ప్రతిరోజు కరీంనగర్ వెళ్లే విద్యార్థులతోపాటు వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకునే ప్రజలందరికీ ఎంతో ప్రయోజనం చేకూరబోతోంది. ఈ బ్రిడ్జి నిర్మించాలంటూ దశాబ్దన్నర కాలంగా పోరాడుతున్న గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ తీరబోతోంది. వీరంతా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు దాదాపు 35 కి.మీల సింగిల్ రోడ్డు కావడంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ రోడ్డు విస్తరణ చేపట్టాలని కోరుతూ స్థానిక ప్రజలు అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. అనేక రూపాల్లో వినతులు, నిరసనలు, ఆందోళనలు చేసినా గత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతోపాటు నియోజకవర్గ బీజేపీ నాయకులు పలుమార్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి ఈ విషయాన్ని ప్రస్తావించారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ కుమార్ ఈ మేరకు ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపించారు. కేంద్ర మంత్రి గడ్కరీ, ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి డబుల్ లేన్ రోడ్డు విస్తరణ పనుల అవసరాన్ని నొక్కి చెప్పారు. సానుకూలంగా స్పందించిన కేంద్రం తాజాగా ఆర్నకొండ నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ లేన్ రోడ్డు విస్తరణ పనులకు సీఆర్ఐఎఫ్ పథకంలో భాగంగా రూ.50 కోట్లు మంజూరు చేసింది. చొప్పదండి నియోజకవర్గంలోని దాదాపుగా 15 గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు విస్తరణవల్ల ఎంతో ప్రయోజనం చేకూరనుంది. వాస్తవానికి ఈ గ్రామాల ప్రజలు కూడా అసలు ఈ రోడ్డు బాగుపడుతదని కూడా అనుకోలేదు. ఊహించని కల నెరవేరడంతో ఆ ప్రాంత ప్రజల సంతోషానికి అవధుల్లేవు. ముఖ్యంగా అర్నకొండ, రాగంపేట, కుర్మపల్లి, తిర్మల పూర్, బూరుగుపల్లి, ర్యాలపల్లి, తాటిపల్లి, ముత్యంపేట, మల్యాల %ఇ% రోడ్డు వరకు ప్రజలంతా ఇక తమ రవాణా కష్టాలు తీరిపోతాయని, వ్యాపార, వాణిజ్య, విద్యా అవకాశాలు పెరుగుతాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘనత సాధించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు మీడియా, సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నారు. వేములవాడ నుండి సిరికొండ వరకు దాదాపు 76 కి.మీల ప్రయాణం. ఇందులో ఇందులో వేములవాడ నుండి దాదాపు 18.2 కి.మీల మేరకు రోడ్డును నిర్మించాలనేది ఈ ప్రాంత ప్రజల 20 ఏళ్ల కల.కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ నియోజకవర్గం లోని వేములవాడ నుండి సిరికొండ వరకు రోడ్డు ఇటీవల కేంద్ర మంత్రి గడ్కరీ కలిసి ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ నిధులు మంజూరు చేయాలని కోరారు. సానకూలంగా స్పందించిన గడ్కరీ రూ.23 కోట్ల నిధులను మంజూరు చేయడం గమనార్హం. ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే కరీంనగర్ నుంచి నిజామాబాదు జిల్లాకు వెళ్లేందుకు దగ్గరి మార్గం కానుంది శక్తివంచన లేకుండా పనిచేస్తున్నా.....కరీంనగర్ పార్లమెంట్ ప్రజల రుణం తీర్చుకుంటా : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గన్నేరువరం -కొత్తపల్లి వరకు మానేరుపై హైలెవల్ వంతెన నిర్మాణంతోపాటు, వేములవాడ- సిరికొండ, ఆర్నకొండ %-% మల్యాల రోడ్డు విస్తరణ పనులకు ఆమోదం తెలిపిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ, ఆ శాఖ ఉన్నతాధికారులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల రుణం తీర్చుకునేందుకు శక్తివంచన లేకుండా క్రుషి చేస్తున్నానని తెలిపారు. రాజకీయాలకు తావులేకుండా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి అన్ని పార్టీల నేతలను కలుపుకుపోతున్నానని పేర్కొన్నారు. అందులో భాగంగా కేశవ పట్నం నుండి సైదాపూర్, కొడిమ్యాల నుండి గోవిందారం మీదుగా తాండ్రియాల, ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ నుండి ముస్తాబాద్ మండలం బండలింగాపూర్ వరకు రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలను, చందుర్తి నుండి మోత్కురావుపేట మధ్య బ్రిడ్జి, రామడుగు మండంలోని కిష్టంపల్లి బ్రిడ్జి, శంకరపట్నం మండలంలోని అర్కండ్ల కెనాల్ వద్ద హైలెవల్ బ్రిడ్జిసహా అనేక ప్రతిపాదనలను సైతం కేంద్రానికి పంపించినట్లు తెలిపారు. దశలవారీగా ఆయా ప్రతిపాదనలకు సైతం ఆమోదముద్ర వేయించేందుకు క్రుషి చేస్తున్నట్లు వివరించారు.

# గడ్డి మందు తాగి యువకుడు ఆత్మ హత్య

-ఆర్థిక సాయం అందించిన కొడకండ్ల ఏఎంసీ మాజీ డైరెక్టర్ జోగేశ్వర్

దేవరుప్పుల, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):

ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక గత మూడు రోజుల క్రితం ఓ యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని రాజీవ్ నగర్ లో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం దేవరుప్పుల మండలం రాజీవ్ నగర్ కు చెందిన పుప్పాల అంజయ్య, నర్సమ్మల చిన్న కుమారుడు పుప్పాల హరీష్ (25) కుటుంబంలోని ఆర్థిక పరిస్థితుల కారణంగా తీవ్ర మనవేదనకు గురై గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డట్టు గ్రామస్తులు వెల్లడించారు. హరీష్ గత కొద్ది నెలలుగా హైదరాబాద్‌లో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం గ్రామానికి వచ్చాడు. తన వ్యవసాయ భూమిలో విత్తిన పంటలకు పెట్టుబడి కోసం డబ్బులు కావాలని తల్లిదండ్రులు అడగగా తన వద్ద లేవని చెప్పాడు. పంట పెట్టుబడులకు డబ్బులు లేవంటే ఎలా అని తల్లిదండ్రులు ప్రశ్నించడంతో మనస్తాపం చెంది క్షణికావేశంతో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని నీమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం హరీష్ మృతి చెందాడు. పోస్టుమార్టం ముగించుకొని కుటుంబ సభ్యులు మృతదేహాన్ని స్వగ్రామమైన రాజీవ్ నగర్ కు తీసుకువచ్చారు. మృతుడు హరీష్ అవివాహితుడు కాగా తల్లిదండ్రులతో పాటు ఇద్దరు అన్నలు ఉన్నట్టు గ్రామస్తులు వివరించారు. ఈ నేపథ్యంలో సమాచారం





అందుకున్న కొడకండ్ల ఏఎంసి మాజీ డైరెక్టర్, మున్నూరు కాపు గ్రామ అధ్యక్షులు మైదం జోగేశ్వర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు రూపాయలు ఐదువేలు ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో బ్రేవరీల ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి

**- ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శివకుమార్ గౌడ్**

**రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక ):-**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మైక్రో బ్రేవరీల(సూక్ష్మ బీర్ల తయారీ యూనిట్) ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఆబ్కారీ కార్యాలయంలో జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దశరథ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజల అభ్యున్నతి పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్)తోపాటు రంగారెడ్డి జిల్లాలోని బడంగ్ పేట,బండ్లగూడ జాగీర్,మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్లలో ఎక్సైజ్ శాఖ ద్వారా మైక్రో బ్రేవరీల




ఏర్పాటు నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.మైక్రో బ్రేవరీల ఏర్పాటు వలన విద్యార్థులు,యువతపై సామాజిక ప్రభావం,మద్యం అధిక వినియోగం,హింస,అశాంతి,నియంత్రణ లేకపోవడం,ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నమౌతాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికే రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలు,బెల్ట్ షాపులు ఉన్నాయని, మైక్రో బ్రేవరీలు కార్పొరేషన్ స్థాయిలో ఏర్పాటు అయితే ఇప్పటికే గల్లీకో వైన్ షాప్,వందలాది బెల్ట్ షాపులు ఉన్న పరిస్థితుల్లో ఈ బీర్ల తయారీ వల్ల చిన్న చిన్న కిరాణా షాపుల్లో సైతం బీర్ల అమ్మకాలు జరపడంతో పాటు దుకాణాదార్లు అత్యాశకు పోయి బీర్లను కల్తీ చేసే అవకాశాలు ఉన్నాయన్నారు.అంతేకాకుండా ఈ లీజుదార్లు సిండికేట్ గా మారి ఆయా ప్రాంతాల్లో వీళ్లు తయారు చేసినటువంటి బీర్లనే అమ్మే విధంగా అక్రమ రిటైల్ షాప్ లను నడిపే అవకాశాలు ఉన్నాయన్నారు.దీని మూలంగా తెలంగాణలో మద్యం ఏరులై పారుతుందన్నారు.ఎక్సైజ్ శాఖ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రెవెన్యూ కోసం ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టే ఈ మైక్రో బ్రేవరీల నోటిఫికేషన్ ను రద్దు చేయాలని ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా సమితిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.తక్షణమే మైక్రో బ్రేవరీల ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్,జిల్లా నాయకులు మధుకర్,గండికోట శివ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో నిందితునికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**-శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని అభినందించిన**

**-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు**

**వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,16(తెలంగాణ పత్రిక):**

మెదక్ జిల్లా శంకరంపేట్ (ఎ) మండలంలో చోటుచేసుకున్న ఓ హృదయ విదారక సంఘటనలో, కేవలం ఏడేళ్ల చిన్నారిపై దారుణమైన లైంగిక దాడి చేసిన నేరస్తుడు థలారి మోహన్‌కు కోర్టు అత్యంత కఠినమైన శిక్ష విధించింది. ఈ తీర్పు చిన్నారికి న్యాయం చేయడమే కాకుండా, సమాజానికి కూడా ఒక బలమైన సందేశాన్ని అందించింది. ఈ కేసులో పోక్సో ప్రత్యేక ప్రజా అభియోజకులు అడ్వొకేట్ బాలయ్య మరియు భరోసా సెంటర్ లీగల్ అడ్వైజర్ అడ్వొకేట్ స్వేత చివరి వరకు అహర్నిశలు కృషి చేశారు. సాక్షులను మార్గనిర్దేశం చేస్తూ, బాలికకు ధైర్యం చెప్పుతూ న్యాయం సాధించే వరకు పోరాడారు. బాలిక మొదట కోర్టుకు రావడానికి భయపడింది. వాంగ్మూలం ఇవ్వడానికి కూడా తీవ్రమైన ఆందోళనతో తడబడింది. ఆ సమయంలో లేడీ అడ్వొకేట్ స్వేత ఎప్పుడూ ఆమె పక్కనే ఉండి ధైర్యం చెప్పి, ఆత్మవిశ్వాసం నింపారు. ముఖ్యంగా



పురుషుల సమక్షంలో వాంగ్మూలం ఇవ్వడం బాలికకు చాలా భయానకంగా అనిపించడంతో, జిల్లా జడ్జి నీలిమ ఆదేశాల మేరకు 'వల్నరబుల్ విట్నెస్ డిపోజిషన్ సెంటర్'లో జిల్లా జడ్జి , లీగల్ అడ్వైజర్ స్వేత , మహిళా డిఫెన్స్ కౌన్సిల్ మాత్రమే ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఈ భద్రతా వాతావరణంలో చిన్నారి తన భయాలను అధిగమించి ధైర్యంగా, నిస్సందేహంగా వాంగ్మూలం ఇచ్చింది. ఈ కేసులో దర్యాప్తు చేసిన పోలీసు అధికారులు కూడా ఎంతో నిబద్ధతతో, సమగ్రంగా పనిచేసి అన్ని ఆధారాలను సేకరించారు. వారి కృషిని కోర్టు ప్రత్యేకంగా అభినందించింది. అదేవిధంగా, బాధిత చిన్నారి శారీరకంగా మరియు మానసికంగా అనుభవించిన బాధలకు పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. అందుకుగాను రూ.3,00,000/- (మూడు లక్షలు రూపాయలు మాత్రమే) పరిహారం చెల్లించాలనే నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి జిల్లా న్యాయ సేవాధికారుల కార్యదర్శి వెంటనే చర్యలు తీసుకుని పరిహారం బాధిత చిన్నారికి చెల్లించేలా ఆదేశాలు జారీ చేసింది. అలాగే, గుర్తు పెట్టని కేసు వస్తువులను అప్పీల్ సమయం ముగిసిన తర్వాత ధ్వంసం చేయాలని కూడా తీర్పు వెలువరించింది. ఇలాంటి తీర్పులు భవిష్యత్తులో ఇలాంటి దారుణ ఘటనలు మళ్లీ జరగకుండా అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు పేర్కొన్నారు. చిన్నారి చూపిన ధైర్యం, న్యాయం సాధనలో న్యాయవాదుల కృషి, పోలీసుల అంకితభావం – ఇవన్నీ సమాజానికి ఒక ప్రేరణగా నిలిచాయి. శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించండి

**-ప్రతి పోలింగ్ బూత్ లో జాతీయ జెండా ఎగరవేయండి**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16:**

సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించాలని , జిల్లావ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ కేంద్రాల్లో జాతీయ జెండా ఎగరవేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రను మరో మలుపు తిప్పిన రోజని , శతాబ్దాల బానిస సంఖ్యలను తుంచేసిన ఉద్విగ్న సందర్భమన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఏడాదైనా ఇంకా స్వేచ్ఛ కోసం ఎదురు చూసింది కేవలం తెలంగాణ సమాజమేనన్నారు . నిజాం నిరంకుశత్వానికి, రజాకర్ల రౌడీల , దాష్టికానికి , బానిస బ్రతుకుల సంకెళ్ళకి విముక్తి జరిగి తెలంగాణ సమాజం నిజమైన స్వాతంత్రం



పొందిన రోజు సెప్టెంబర్ 17 అని చెప్పారు. ముఖ్యంగా హైదరాబాద్ సంస్థానాన్ని సొంత జాగీర్గా భావించి ఈ సంస్థానాన్ని పాకిస్తాన్లో కలపాలని చూసిన నిజాం రాజు కలలు కల్లలయిన రోజు సెప్టెంబర్ 17 అని ఆయన గుర్తు చేశారు. రజాకర్ వారసుల పార్టీ ఎంఐఎం అడుగులకు మడుగులోత్తే నేటి కాంగ్రెస్ , నాటి టిఆర్ఎస్ సర్కార్లు విమోచన దినోత్సవ వేడుకలపై నిర్లక్ష్యంగా వ్యవహరించాయన్నారు. సమైక్యత దినోత్సవం పేరుతో నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం , ప్రజాపాలన దినోత్సవం పేరుతో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన దినోత్సవ స్ఫూర్తిని మంటలో కలపడమే మార్గంగా పెట్టుకుందని ఘాటుగా విమర్శించారు. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారిక తెలంగాణ విమోచన వేడుకలు హైదరాబాద్లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాను సందర్శించిన కలెక్టర్

**-టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ద్వారా పాఠాలు సులభతరం**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 16**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్ లో మంగళవారం టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కార్యక్రమం సందర్శించిన కలెక్టర్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజురోజుకు సాంకేతికత వేంగంగా విస్తరిస్తోందని అందువల్ల విద్యార్థులకు సాధారణ విద్యతో పాటు సాంకేతిక విద్య అందించే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని అప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణిస్తారని కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు.తరగతి గదులలో




విద్యార్థులకు పాఠాలు సులభతరంగా బోధన చేసే విధంగా టిఎల్ఎం ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. వెనుకబడిన విద్యార్థుల కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు అర్థం అయ్యే విదంగా పాఠాలు బోధించాలని మరియు టిఎల్ఎం తప్పనిసరిగా వినియోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా రీడింగ్, రైటింగ్ లకొరకు టిఎల్ఎం వినియోగించు కోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి మండలం నుండి 10 మంది బెస్ట్ టిఎల్ఎం ల ద్వారా 200 ప్రదర్శనలు ఇచ్చారని,స్టేట్ లెవెల్ ప్రదర్శనకు జిల్లా నుండి 8 మంది ని ఎంపిక చేసి పంపిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి కే. రాము తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్,జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ లు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా పంటలు పాడైపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి

**(తెలంగాణ పత్రిక రేగోడు సెప్టెంబర్16)**

వర్షాల కారణంగా పంటలు పడిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు ఎండి సర్దార్ అన్నారు సోమవారం రాత్రి రేగోడు మండలంలో భారీగా వర్షాలు పడి పంటలు పాడైపోయాయని వర్షాల కారణంగా పంటలు పాడైపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మంగళవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి వాగులు చెరువులు కుంటలు పొంగి పొర్లుతున్నాయి, రేగోడు మర్పల్లి కొండాపురం జగిర్యాల చెరువు లు పొంగిపొర్లలతో రేగోడు మర్పల్లి, జగిర్యాల కొండాపూర్ రహదారి పై నీరు పారుతుండడంతో రాకపోక లు అధికారులు బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దత్త రెడ్డి, ఆర్ ఐ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులు నాలాల విస్తీర్ణం ప్రపోజల్సును పరిశీలించిన.కమిషనర్ జిహెచ్ఎంసి, ఆర్.వి. కర్ణన్..



**రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 16,(తెలంగాణ పత్రిక)**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని లింగంపల్లి బిహెచ్ఎల్ ఫ్లైఓవర్ నుండి అమీన్ పూర్ శ్రీదేవి థియేటర్ వైపు అభివృద్ధి పనులు నాలాల విస్తీర్ణానికి సంబంధించిన ప్రపోజల్సును పరిశీలించిరూ ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు,శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కాడే హేమంత్ సహదేవ్ రావు , చీఫ్ ఇంజనీర్ సాహదేవ్ రత్నాకర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ శంకర్, సిటీ ప్లానర్ శ్యామ్, డిప్యూటీ కమిషనర్ శశి రేఖ, అసిస్టెంట్ సిటీ సిటీ ప్లానర్ నాగిరెడ్డి, మరియు స్థానిక ప్రజలు ప్రజాపతి నిధులు పాల్గొన్నారు..

# ఈవీఎం గోదాము తనిఖీ

**-భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 16**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గారి ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. ప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్




లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టర్ ఏవో హకీమ్, ఎలెక్షన్ సూపరిండెంట్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.

# ఖో. ఖో టోర్నమెంట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఐలయ్య

**ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాదాద్రి జిల్లా స్థాయి ఖో. ఖో టోర్నమెంట్ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ



విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రఘురాం రెడ్డి, ఎంపీడీవో ఇందిరా, ఎమ్మార్వో నాగ దివ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్, మహిళా అధ్యక్షురాలు ఝాన్సీ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆలేరు మండల నూతన కన్వీనర్ గా

**-కందుల నర్సింగ్ రావ్ నియామకం**

**ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి.**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ఎమ్మార్పీఎస్ మండల నూతన కన్వీనర్ గా మంతపురి గ్రామానికి చెందిన కందుల నర్సింగ్ రావ్ మాదిగ ను ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ లు నియమించి నియామాక పత్రం



అందజేశారు. ఈ సందర్భంగా కందుల నర్సింగ్ రావ్ మాదిగ మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఇచ్చిన బాధ్యత ప్రకారం గ్రామ గ్రామన ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పియస్ ను బలోపేతం చేస్తానని నియమించిన నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

# దేవరుప్పులలో ఆర్టీఏ అధికారుల తనిఖీలు



**దేవరుప్పుల, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):**

మండల కేంద్రమైన దేవరుప్పులలో మంగళవారం జనగామ ఆర్టీఏ అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. జనగామ-సూర్యాపేట రహదారి లోని దేవరుప్పుల చౌరస్తా వద్ద ట్రైనీ ఆర్టిఏ ఇన్ స్పెక్టర్ లు(ఎంవిఐ) సంపత్ గౌడ్, మహేష్ గౌడ్ వాహనాలను తనిఖీలు చేశారు. ఆర్టిఏ నిబంధనలు పాటించని వాహనాలపై కేసులు నమోదు చేశారు.

## సాయుధ పోరాట.వారోత్సవాలు




కామారెడ్డి, సెప్టెంబర్ 16 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్నటువంటి తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు.పనిహారం రంగాచారి విగ్రహానికి ఘన నివాళు లర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ గారు ఈ తెలంగాణ సాయుధ వార్షికోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా ప్రాంతవాసి రంగాచారి గారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాయుధ వార్షికోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆమె అన్నారు 4000 మంది తమ ప్రాణాలను అర్పించారని. లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పంపిణీ చేయడం జరిగిందని అట్లాగే కౌలు రైతులు తాము సాగు చేసుకుంటున్న భూములపై హక్కుదారులుగా గుర్తించబడ్డారని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి 3000 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని . కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వెట్టిచాకిరి రద్దు భూ సంస్కరణ చట్టాలను నిజం రాజును ఓడించిన చరిత్ర కమ్యూనిస్టులదని ఆమె అన్నారు నిజాంకు వ్యతిరేకంగా పోరాటంలో బిజెపి పాత్ర ఎలాంటి లేదని పైగా పోరాటాన్ని హిందూ ముస్లిం మధ్య జరిగిన గొడవగా చిత్రీకరించి ప్రయత్నం కేంద్ర ప్రభుత్వము చేస్తుందని ఆమె అన్నారు తెలంగాణ సాయుధ పోరాట వారసులు కామారెడ్డి జిల్లా ప్రాంతవాసి రంగాచారి ని అలాంటి వారసులు కమ్యూనిస్టులని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాలను రాష్ట్ర ప్రభుత్వాలను ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు విఎల్ నరసింహారెడ్డి గారు. సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమన్న గారు సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి . ఎల్ దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు. జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమణి దేవయ్య ఈశ్వర్ బాల్రాజ్. సాయ గౌడ్ హనుమాన్లు. సాయిలు రాజిరెడ్డి లక్ష్మణ్ ప్రవీణ్ రాజశేఖర్ సంపత్ రాములు. వెంకట్ గౌడ్ ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్



గొల్లపల్లి మండలం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 16

అబ్బపూర్ గ్రామానికి చెందిన జక్కుల తిరుపతి, మోహన్, వెంకన్నల తల్లి శనివారం మృతి చెందగా, వారి కుటుంబాన్ని సంతాపం తెలియజేయడానికి మాజీ మంత్రి ఈశ్వర్ ఈరోజు స్వయంగా వెళ్లి పరామర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని అధైర్యపడవద్దని ధైర్యంగా ఉండాలని ఈ సందర్భంగా ఆ కుటుంబాలతో అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల జలంధర్, యూత్ అధ్యక్షుడు చెవుల రవీందర్, మాదాసు తిరుపతి, రాజు మీనయ్య, బొడ్ల పోచయ్య, మాదాసు రమేష్, లక్కం శ్రీను, గంగన్న, ప్రభాకర్, కొక్కు గంగన్న, వెంకటేష్, చంద్రయ్య,లక్ష్మణ్ పలువురు గ్రామస్తులు తదితరులు హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## లింగన్నపేటలో పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 49 మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు సిఎస్ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా ఈరోజు పాఠశాల హెచ్ఎం ఎంఈఓ ఎస్ గంగారం అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి సైకిళ్లు పంపిణీనీ భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు కోడె రమేశ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సీనియర్ నాయకులు గంట అశోక్, గణేష్ రెడ్డి నాగరాజుగౌడ్ దేవేందర్ గౌడ్ డాక్టర్ సత్యనారాయణ ఆంజనేయులు ప్రభాకర్ తిరుపతి రాకేష్ నర్సింలు మధు తోపాటు కార్యకర్తలు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి చేతులచే దివ్యదృష్టి ఆవిష్కరణ

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16:



కరీంనగర్ జిల్లా ప్రభుత్వ అంధుల పాఠశాల విద్యార్థులు పాడిన దివ్య దృష్టి వీడియో ఆల్బమ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని తమ నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ పిల్లలు దివ్య దృష్టి గల. సుదీర్ఘమైన సంస్కృత సమాసాలతో ఉన్న స్తోత్రాలను కూడా అలవోకగా పడడం అభినందనీయమని భాష సరిగా ఉచ్చరించలేని ఈ కాలంలో ఇంత స్పష్టంగా రాగయుక్తంగా స్తోత్రాలను ఆలపించడం ఆనందాన్నిచ్చిందని అన్నారు. ఎంతో కృషి అభ్యాసం ఉంటే తప్ప ఇది సాధించలేరని, చిన్నారులు వృద్ధిలోకి రావాలని ఆశీర్వదించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యారంగంలో చిన్నారులను ప్రోత్సహించడం ఆదర్శనీయమని అన్నారు. వీడియో ఆల్బమ్ కు దర్శకత్వం వహించిన నంది శ్రీనివాస్, సంగీతాన్ని అందించిన కె. బి. శర్మ, సంగీత ఉపాధ్యాయురాలు సరళ, వీడియోగ్రఫీ చేసిన లక్ష్మీ గౌతమ్ లను అభినందించారు. కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షులు అన్నం రవిచంద్ర సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమంలో చిన్నారి గాయకులు సింధుశ్రీ, శ్రావణి, తిరుమల, అఖిల, నిత్యశ్రీ, జాహ్నవి, కల్పన, ప్రణయ్, సాయిరామ్, మణిదీప్, అక్షయ్, వరుణ్ తేజ్, మణి రతన్, లోహిత్ లతో పాటు ప్రభుత్వ బధిరుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ స్వయంగా బస్సు ఏర్పాటుచేసి పిల్లలను కరీంనగర్ నుండి హైదరాబాద్ రప్పించి ముఖ్యమంత్రి చే వీడియో ఆల్బమ్ ఆవిష్కరణ చేయించారు. కార్యక్రమ అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి పిల్లలతో కలిసి సచివాలయం సందర్శించారు.

# యూరియా విషయంలో రైతులను తప్పుదోవ పట్టించొద్దు

- యూరియా విషయంలో ఈటెల వ్యాఖ్యలు సరికాదు.
- యూరియా కొరత పాపం కేంద్రానిదే.
- రాజకీయాలకంటే రైతుల ప్రయోజనాలు మాకు ముఖ్యం.
- యూరియా పై కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం..
- హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ప్రణవ్.

హుజూరాబాద్ సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)



యూరియా విషయంలో బీఆర్ఎస్,బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని,యూరియా పాపం కేంద్ర ప్రభుత్వానిదేనని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 2 పట్టణాలు,5 మండలాల చెందిన 54,31,500/- విలువ చేసే 147 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రాలకు యూరియా సరఫరాచేసేది కేంద్ర ప్రభుత్వం అని ఆది బీజేపీ ఎంపీలే చెప్పారని దానికి విరుద్ధంగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని,కేవలం తెలంగాణనే కాకుండా పక్కన ఉన్న బీజేపీ,ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కూడా యూరియా కొరత ఉందని దానికి ఈటెల రాజేందర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రణాళికబద్ధంగా యూరియా సరఫరా కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని, ఇప్పుడు కూడా పంపామని కేంద్రం నుండి రావాల్సిన యూరియా ఇవ్వలేదని అన్నారు.మరోవైపు బీఆర్ఎస్ నాయకుడు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యూరియా విషయంలో పిట్ట కథలు చెప్తున్నారని,వారి మాటలు చూస్తే బీజేపీ,బిఆర్ఎస్ ములాఖాత్ బయటపడుతుందని, కేటీఆర్ వ్యాఖ్యలు కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అవినీతి జరిగిందని బహిరంగంగా ఒప్పుకున్నారని,కాళేశ్వరం విషయంలో చిన్న స్థాయి ఉద్యోగి దగ్గరే వందల కోట్లు దొరికితే ప్రాజెక్ట్ రూపకర్త అని చెప్పే కేసీఆర్,కేటీఆర్ దగ్గర ఇంకా ఎన్ని కోట్లు దొరుకుతాయి అని ప్రశ్నించారు.మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని దానికి అనుగుణంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇప్పటికే కేంద్రానికి లేఖలు రాశారని 50వేల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చుకున్నారని మళ్ళీ యూరియా కోసం అడిగారని అన్నారు.రైతుల విషయంలో బిఆర్ఎస్,బీజేపీ చేస్తున్న రాజకీయం కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోదని రాజకీయాల కంటే రైతుల సంక్షేమం ప్రయోజనమే మాకు ముఖ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఓటు రాజకీయం మానుకోవాలి. మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:



రాష్ట్ర ప్రభుత్వం ఓటు రాజకీయం మానుకొని తెలంగాణకు స్వతంత్రం ఏ విధంగా వచ్చిందో గుర్తు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత సర్దార్ వల్లభాయ్ పటేల్ చెరువుతో భారత సైనిక బలగాల ముట్టడితో నిజం నిరంకుశ పాలన నుండి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విముక్తి కలిగిందని తెలిపారు. అప్పటికే ఎంతోమంది తెలంగాణ సాయుధ పోరాట వీరులు నిజం సంస్థానంపై యుద్ధాలు చేసి ప్రాణ త్యాగం చేశారన్నారు. అలాంటి మహానుభావుల చరిత్ర బయటకు రాకుండా ఓటు రాజకీయాల కోసం మరుగున పడవేశారన్నారు. నిజం నవాబులు చేసిన ఆక్రత్యాలు అరాచకాలను ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ దినంగా ప్రకటించి ఆనాటి సాయిధ పోరాట యోధుల చరిత్రను పాఠ్యపుస్తకాలను ప్రచురించి నేటి తరానికి వారి ఘనత తెలపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం గా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సెప్టెంబర్ 17న దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ జన్మదినం కావడం గొప్ప విషయం అన్నారు. బిజెపి పార్టీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్య పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చయ్య, రాజేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మండల పట్టణ అధ్యక్షులు కుమారస్వామి గౌడ్, గంగేష్, జిల్లా కార్యదర్శి కృష్ణ, సోమ నర్సయ్య, నరేందర్, శ్రీనివాస్, సుభాష్ ,సురేందర్ రెడ్డి ,జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం యోధులు కమ్యూనిస్టులు

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:(యాదాద్రి)



భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమని హరిచంద్ర అన్నారు.దతెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని మండలం లోని సుద్దాల గ్రామంలో సుద్దాల హనుమంతు స్తూపం వద్ద సిపిఐ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ నేటి యువతకు ఆదర్శప్రాయంగా ఉండాలంటే రైతంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యపుస్తకాలలో చేర్చాలని సాయుధ పోరాటానికి రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి,ముద్దు మహిముద్దీన్,దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ నేతృత్వంలో సాగిన ఈ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమిని పేదలకు దున్నే వారిదే భూమి కావాలని జమిందార్ జగిందర్ దీపాలనకు వ్యతిరేకంగా ప్రజల్ని విముక్తి చేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య జిల్లా మైనార్టీ సీనియర్ నాయకులు శంషుద్దీన్ మండల కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ శ్రీను కొమురయ్య స్వామి యాదయ్య ముంత మల్లయ్య బోయిని బక్కయ్య సిహెచ్ యాదయ్య తదితర సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మల్లికార్జున్ నగర్ కాలనీలో ఏసీబీ సోదాలు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక



అవినీతి ఆరోపణలతో విద్యుత్ శాఖ అధికారిపై ఏసీబీ బృందం మంగళవారం భారీ సోదాలు చేపట్టింది. ఇబ్రహీంపట్నం విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ADE) అంబేద్కర్ ఇంటితో పాటు అతని బినామీల ఇళ్లలో కూడా ఏసీబీ అధికారులు ఉదయం నుంచే అకస్మాత్తుగా తనిఖీలు ప్రారంభించారు. సమాచారం ప్రకారం, రామచంద్రపురం పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో ADE అంబేద్కర్ బినామీగా ఉన్నట్లు చెబుతున్న సతీష్ నివాసంలోనూ ఏసీబీ సిబ్బంది విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఇంట్లోని పత్రాలు, విలువైన వస్తువులు, నగదు లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను అధికారులు పరిశీలిస్తున్నారు. అంబేద్కర్ పై గత కొంత కాలంగా అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ సోదాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఏసీబీ అధికారులు ఒకేసారి హైదరాబాదు సహా పలు ప్రాంతాల్లోనూ అతని బినామీల ఇళ్లపై దాడులు చేసినట్లు సమాచారం. స్థానికంగా ఈ సోదాల వార్త వెలువడగానే మల్లికార్జున్ నగర్ కాలనీలో కలకలం రేగింది. ప్రజలు గుంపులు గుంపులుగా చేరి పరిస్థితిని గమనించారు. అయితే ఏసీబీ అధికారులు మాత్రం మీడియాకు వివరాలు వెల్లడించకుండా సోదాలను కొనసాగిస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం అంబేద్కర్ అధిక ఆస్తులు, ఆర్థిక లావాదేవీలు, బినామీల ద్వారా సేకరించిన ఆస్తులపై ఏసీబీ దృష్టి సారించింది.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు మరియు 1000/- జరిమానా

-జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు, శిక్షలతోనే సమాజంలో మార్పు.

-నిందుతుడికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను , పిపి,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.

వేములవాడ, సెప్టెంబర్,16, తెలంగాణ పత్రిక.

హత్యకు కారణమైన నిందుతుడీకి జీవిత ఖైదు, 1000 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీరజ మంగళవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.జూలపెల్లి మండలం తెలీకుంటకు చెందిన మరిపెల్లి రాజయ్య, తండ్రి పేరు మల్లయ్య, 64 సంవత్సరాలు అనే వ్యక్తి వేములవాడ శివారులో మామిడితోటలో తోటకాపరిగా పని చేసుకుంటూన్నాడు,అతనితో పాటు మంత్రి ఆనందం, తండ్రి నర్సయ్య, గ్రామం చింతల్ ఠాణా కూడా తోటలో తోటకాపరిగా పనిచేస్తున్నాడు,పని విషయంలో రాజయ్య మరియు ఆనందం మధ్య ఎప్పుడు గొడవ జరిగేది, తోటపని మరియు వంటపని రాజయ్య ఒక్కడే చేసేవాడు, ఇట్టి విషయంలో రాజయ్య ఆనందంను తిట్టేవాడు,రాజయ్య తిడుతున్న



విషయం ఆనందం మనుసులో పెట్టుకొని రాజయ్యను చంపాలానే ఉద్దేశ్యంతో తేదీ 29/04/2024 రోజున రాత్రి రాజయ్య రూమ్ బయట తింటున్న సమయంలో ఆనందం అప్పటికే రెడీగా పెట్టికున్న ఇనుపపారాతో రాజయ్య తల పై భాది చంపాడు.ఈకేసులో రాజయ్య కొడుకు అయినటువంటి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ కేసు నమోదు చేసి నిందితుడు రిమాండ్ కు పంపించడం జరిగింది.తరువాత సిఐ వీరప్రసాద్ కేసు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్,సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 16 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడైన ఆనందం కి జీవిత ఖైదీతో పాటు1000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన విచారణ అధికారి సీఐ వీరప్రసాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు,కోర్టు కానిస్టేబుల్ మహేందర్,సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# మట్టి విగ్రహాల ప్రతిష్ట, సాంస్కృతిక కార్యక్రమాలతో గణేష్ ఉత్సవాలు నిర్వహించిన నిర్వహకులను సన్మానించిన ఎస్పీ రావుల గిరిధర్

-భవిష్యత్తులో కూడా పండుగలను ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

-డీజే వ్యవస్థను రూపుమాపి సంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించిన జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఉత్సవ సమితి సభ్యులు

-వనపర్తి జిల్లాలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండప నిర్వహకులు, కవులు కళాకారులు వివిధ కళాకారులతో అభినందన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ:

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16:

వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో సమావేశ భవనంలో జిల్లాలోని గణేష్ నిమజ్జన గణేష్ ఉత్సవాలు శోభయాత్రలు సంస్కృతిక కార్యక్రమాలతో సాంప్రదాయ బద్దంగా నిర్వహించినందుకు సహకరించిన గణేష్ మండపాల నిర్వాహకులు, డీజే యజమానులు, జానపద కళాకారులు, చెక్కభజన మండలి, సాంస్కృతిక కళా మండలి, భజన మండలి వివిధ కళాకారులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అభినందన సమావేశం ఏర్పాటు చేసి కళాకారులు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆటపాటలతో కార్యక్రమం నిర్వహించి అందరిని అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ మన సంస్కృతి సంస్కారాలు మరుగున పడిపోయాయి మార్పు మార్పురావాలి ఆలోచనతో మార్పుతో వనపర్తి జిల్లా ముందడుగు వేయాలని ఇక్కడ నుంచి ప్రారంభించాలని ఉద్దేశంతో మన సమాజానికి ఇతర సమాజాలకు జిల్లాలకు వనపర్తి



జిల్లా మార్గదర్శకంగా నిలవాలని ఉద్దేశ్యంతో వనపర్తి జిల్లా పరిధిలో గణేష్ ఉత్సవాలలో డిజేలు, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధించి గణేష్ ఉత్సవాలు శోభయాత్రలు సాంస్కృతిక కార్యక్రమాలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించాలని జిల్లా పోలీసుశాఖ పిలుపుమేరకు కజిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు ప్రజలు ప్రజాప్రతినిధులు షేర్ బ్యాండ్, సన్నాయి, డిల్లెం బల్లెం, కోలాటం, చెక్కభజన, పండరి భజన, మంగళ వాయిద్యాలు, నృత్య ప్రదర్శనలతో ఉత్సవాలు జరుపుకుంటూ శబ్దకాలుష్యాన్ని నివారిస్తూ దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో అందరూ భాగస్వాములు అయ్యారని పండుగలు, ఉత్సవాలు సంప్రదాయంగా జరుపుకునే విధంగా ప్రతి ఒక్కరు సహకరించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో పండుగలను, ఉత్సవాలను, శాంతియుత వాతావరణంలో జరుపుకొని మతసామరస్యాన్ని చాటుతూ రాష్ట్రంలోనే మన వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవకమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లా పోలీసుశాఖ సమగ్ర భద్రతా ఏర్పాట్లు శాంతిభద్రతలు మతసామరస్య వాతావరణం నెలకొల్పడంలో చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక చొరవతో గణేష్ ఉత్సవాలు శోభాయాత్రలు సంస్కృతిక కార్యక్రమాలు మంగళ వాయిద్యాలు, చెక్కభజన, కోలాటం వివిధ కళాకారులు శోభయాత్రలు సంతోషంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేందుకు విశేషమైన కృషి చేయడంతో వినాయక ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయని ఎస్పీ అందరికీ భాగస్వాములు చేసి పెద్దలు, ప్రజల పరస్పర సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా శాంతియుతంగా నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జలేందర్ రెడ్డి, కవులు, కళాకారులు, మీసాల రాములు, సవారయ్య, పాండురంగయ్య, ఉందేకోటి కృష్ణ, గంధం నాగరాజు, శ్యామల, ప్రసన్న రాణి, శ్రీదేవి, నాగరాజు గౌడ్, డాన్స్ మాస్టర్, తరుణ్, జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనుల కి శంకుస్థాపన చేసిన

-కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు. కోనంనేని సాంబశివరావు, నాగ సీతారాములు

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీ నందు ఎస్ సి కోటాలో ఐదు సిసి రోడ్లు శంకుస్థాపన చేసి ప్రారంభించిన, స్థానిక శాసనసభ్యులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి ధన్యవాదాలు తెలియజేసిన, శేషగిరి నగర్ గ్రామ ప్రజలు మిగతా సమస్యలు కూడా పరిష్కరిస్తానని ఆమి ఇచ్చిన ఎమ్మెల్యే కి మరియొక్క సారీ ధన్యవాదాలు



తెలుపుతూ గ్రామ అభివృద్ధికి సహకరించిన సాబీర్ పాషా,కి మరియు ఈ ప్రోగ్రాం విజయవంతం చేసిన సెక్రటరీ కి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తు న్నాము, ఈ యొక్క కార్యక్రమంలో, సిపిఐ నాయకులు కరిష రత్నకుమారి, కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, కొప్పుల రమేష్, కాక టి అంబేద్కర్, బాబురావు, రామస్వామి, శేఖర్, శ్రీను, బానోతు శాంతి, రేణుగుంట్ల లక్ష్మి, పాకాల లక్ష్మి,గుంటి సునీత, కుంటి పుష్ప, బుజ్జమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనలో వైలీ సంపాదకురాలితో ముఖాముఖి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక

ప్రచురణ, విద్య, పరిశోధనలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైలీ పత్రిక సంపాదకురాలు డాక్టర్ స్వాగత బెనర్జీతో ముఖాముఖి కార్యక్రమం లి'మీట్ ది ఎడిటర్'లిను మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని జ్ఞాన భండాగారం (లైబ్రరీ)లో నిర్వహించారు. సమర్థవంతమైన పరిశోధన, ప్రచురణ వ్యూహాలపై కేంద్రీకృతమై సాగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బెనర్జీ తన అంతర్జాతీయ పరిశోధనా ప్రయాణం ఐర్లాండ్‌లోని ట్రినిటీ కాలేజ్ డబ్లిన్‌లో రసాయన శాస్త్రంలో పీహెచ్‌డీ, అలాగే టెక్నికల్ యూనివర్సిటీ డబ్లిన్, యూనివర్సిటీ కాలేజ్ కార్క్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోస్ట్ డాక్టోరల్ అనుభవాలను





పంచుకున్నారు. ఒక మంచి పరిశోధనా పత్రం కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, సరైన పత్రిక ఎంపిక (జర్నల్ మెట్రిక్స్), జర్నల్ పరిధిని అర్థం చేసుకోవడం, పీర్-రివ్యూ ప్రక్రియ, సంపాదకీయ అంచనాలు, ఓపెన్-యాక్సెస్ ప్రచురణ ప్రాముఖ్యత వంటి అంశాలపై ఆమె విలువైన మార్గనిర్దేశం చేశారు. గీతం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలో విలే ప్రతినిధి రాహుల్ దాస్ గుప్తా విలే వెబ్‌సైట్ వినియోగం పై వివరించారు. ఆంగ్ల మరియు ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ అతిథిని ఆహ్వానించి సభకు శుభారంభం కల్పించారు.

# నరేంద్ర మోడీ 75వ జన్మదిన పురస్కరించుకొని పెబ్బేరు పట్టణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు

-పెబ్బేరు పట్టణ యువకులు రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

-ఎబ్బేరు బిజెపి పార్టీ నాయకులు



తెలంగాణ పత్రిక వనపర్తి వనపర్తి జిల్లా సెప్టెంబర్ 16

పెబ్బేరు పట్టణ కేంద్రం: దేశ సమగ్రతకై సేవ చేస్తూ, భారతదేశన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ ఆర్థిక వ్యవస్థలో అత్యున్నత శిఖరానికి పాటు పడుతున్న భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన సమావేశంలో పెబ్బేరు పట్టణంలో 17-09-2025 09:30 ఉదయం నుండి రక్తదాన శిబిరాన్ని శ్రీ రాఘవేంద్ర హాస్పటల్ నందు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో దేశం పట్ల ప్రేమగల వ్యక్తులు, భారతదేశ అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, మరియు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయగలరని ఆశిస్తూన్నాం. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమా రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురగౌని రంగస్వామి గౌడ్ పట్టణ అధ్యక్షులు కావలి క్రాంతి కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు కంచె ఆంజనేయులు,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ దళిత మోర్చా నాయకులు ఎర్రం రమేష్ బాబు, జిల్లా విద్యా సెల్ కన్వీనర్ నరసింహానాయుడు, ప్రధాన కార్యదర్శి మోతె రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16.

కోటగిరి మండల కేంద్రానికి చెందిన గోపారి వినోద్ పోగొట్టుకున్న ఫోన్ యజమాని పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ ను గుర్తించి కోటగిరి ఎస్సై సునీల్ ఫోన్ యాజమని వినోద్ కు అప్పజెప్పారు.




# ఘనంగా వోడితల రాజేశ్వరరావు కు ఘన నివాళి

-దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు.

హుజురాబాద్ సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)

మాజీ రాజ్యసభ సభ్యులు హుజురాబాద్ ముద్దుబిడ్డ స్వర్గీయ వొడితేల రాజేశ్వరరావు జయంతి సైదాపూర్ క్రాస్ రోడ్ లో గల రాజేశ్వరరావు విగ్రహానికి మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం



చైర్మన్ ఇంగిలే రామారావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారి సేవలను నిబద్ధత గల నాయకులుగ గుర్తు చేసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం ధర్మకర్తలు పరమేష్, మల్లేష్,కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పరిశీలించిన్న 50వ డివిజన్ అధ్యక్షుడుసయ్యద్ అప్సర పాషా

తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్ 16

సయ్యద్ అప్సర్ పాషా మాట్లాడుతూప్రజలకు సన్న బియ్యం అందజేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ బషీర్, బొట్ల నితిన్ కుమార్, సుభాష్, రేషన్ షాప్ డీలర్ గ్యానేందర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# 50 కిలోల బియ్యం అందజేత



ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో 12 వ వార్డులో కొరుటూరు నర్సమ్మ జల్లి గౌరమ్మ బైరి రాజమ్మ పలు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 50 బియ్యం బిర్లా ఫౌండేషన్ చైర్మన్ అనిత ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎజాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్, కొన్న మల్లేష్, జూకంటి సంపత్, లోకేష్ ,నాగరాజు ,భాస్కర్, శ్రీనివాస్, జావిద్, సాయినాథ్ ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తను పరమశించిన అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



(తెలంగాణ పత్రిక రేగోడు సెప్టెంబర్ 16)

రేగోడు మండలంలోని గజ్వాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జంగం శివకుమార్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసి మంగళవారం అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గజ్వాడ గ్రామానికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న శివకుమార్ను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి సుంకె రమేష్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, మాజీ కోఆప్షన్ సభ్యులు మొయిజుద్దీన్, రేగోడు మాజీ ఎంపీటీసీ గొల్ల నర్సింలు, రేగోడు మాజీ సర్పంచ్ నర్సింలు, కొత్తవాన్పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ ,నాయకులు గురునాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గొల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చెయ్యాలి

– జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్



దుబ్బాక, సెప్టెంబర్16(తెలంగాణ పత్రిక):

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెర్వాపూర్ 6 వార్డు, దుబ్బాక పట్టణంలోని 15వ వార్డులలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో దుబ్బాక పట్టణం వెనుకబడి ఉందన్నారు. ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసిన వారి ఇండ్లు అన్ని వారం రోజులలో బేస్మెంట్ లేవల్ వరకు పూర్తి చేయించాలని, నిర్మాణాలు తొందరగా పూర్తి కావడానికి పలు సూచనలు చేశారు. దసరా వరకు ఇండ్ల గృహప్రవేశంకు పూర్తిచేయాలని లబ్ధిదారులకు, మేస్త్రీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు: అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)చంద్రశేఖర్

– ప్రజా పాలన దినోత్సవ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష.

సంగారెడ్డి సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

ఈ నెల 17న నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవం వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, శాఖల వారీగా దినోత్సవం వేడుకల బాధ్యతలను కేటాయించారు. వేదిక ఏర్పాటు, పోలీసు భద్రతా ఏర్పాట్లు, శుభ్రత, పారిశుధ్యం ,తాగునీటి వసతి , నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లు, అత్యవసర అవసరాలకు జనరేటర్ ఏర్పాటు విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాల సమన్వయం, అగ్నిమాపక వాహనాల ఏర్పాటు ప్రజాపాలన దినోత్సవ నిర్వహణ విది విధానాలను అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ప్రజాపాలన దినోత్సవం వేడుకలు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బాలసరోజా పౌరసరఫరాల శాఖ మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, జిల్లా హార్టికల్చర్ అధికారి సోమేశ్వరరావు, ఆర్ అండ్ బి సూపర్నెట్ ఇంజనీర్, ట్రాన్స్కో సూపర్డెంట్ ఇంజనీర్, సంగారెడ్డి ఇంచార్జ్ రెవెన్యూ డివిజనల్ అధికారి పాండు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపర్డెంట్ విజయ లక్ష్మి, సంగారెడ్డి తహసిల్దార్ జయరాం, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఎస్.జి.ఎఫ్ కొడిమ్యాల మండల స్థాయి క్రీడలు







-విజేతలకు బహుమతులు అందజేసిన ఎంపీడీవో-స్వరూప. ఎస్సై సందీప్

కోడిమ్యాల సెప్టెంబర్ 16. తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ఆవరణలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నటువంటి అండర్ 14 అండర్ 17 బాలబాలికలకు కబడ్డీ ,కోకో, వాలీబాల్ విభాగాలలో క్రీడా ఎంపిక పోటీలు నిర్వహించారు. మంగళవారం రోజున అండర్ 14 ,17 బాలబాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్ సెమీఫైనల్, ఫైనల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల లో నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిని స్వరూప హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్వరూప మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి భవిష్యత్తులో ఎదగాలని కోరారు. కొడిమ్యాల క్రీడలకు పుట్టినిల్లు అని జగిత్యాల జిల్లాలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో చక్కని ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్జీఎఫ్ మండల క్రీడల కమిటీని ఆమె అభినందించారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా హాజరైన ఎస్సై సౌధం సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే మంచి క్రమశిక్షణ , క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని ఆయన అన్నారు. మండల విద్యాధికారి ఎస్జిఎఫ్ మండల కమిటీ చైర్మన్ ఎంఈఓ ఐత శ్రీనివాస్ అధ్యక్షతన ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విజేతల వివరాలు ఇలా ఉన్నాయి... కబడ్డి అండర్ 14 బాలికల విభాగంలో జడ్పీహెచ్ఎస్ బాలికలు కొడిమ్యాల ప్రథమ ,ఇండో హైస్కూల్ కొడిమ్యాల ద్వితీయ స్థానం ,అండర్ 14 బాలుర విభాగంలో జెడ్పిహెచ్ఎస్ తిప్పాయపల్లి ప్రథమ, వాసవి హై స్కూల్ నాచుపల్లి ద్వితీయ స్థానం సాధించాయి. అండర్ 17 బాలికల విభాగంలో జెడ్పిహెచ్ఎస్ బాలికల కొడిమ్యాల ప్రథమ ,కేజీబీవీ కొడిమ్యాల ద్వితీయ స్థానం పొందారు. అండర్ 17 బాలుర విభాగంలో టీజీ ఎంఎస్ కొడిమ్యాల ప్రథమ, జడ్పిహెచ్ఎస్ నమిలికొండ ద్వితీయ స్థానాలు సాధించాయి. కోకో అండర్ -14 బాలికల విభాగంలో వాసవి హైస్కూల్ నాచుపల్లి ప్రథమ, జడ్పిహెచ్ఎస్ నమిలికొండ ద్వితీయ బహుమతి సాధించారు. అండర్ 14 విభాగంలో జెడ్పిహెచ్ఎస్ నాచుపల్లి ప్రథమ ,జడ్పీహెచ్ఎస్ బాలికల కొడిమ్యాల ద్వితీయ స్థానం సాధించారు. అండర్ 17 బాలికల విభాగంలో జడ్పిహెచ్ఎస్ నాచుపల్లి ప్రథమ ,టీజిఎంఎస్ కొడిమ్యాల ద్వితీయ స్థానం పొందారు. అండర్ 17 బాలుర విభాగంలో టీజీఎమ్ఎస్ కొడిమ్యాల ప్రథమ, జెడ్పిహెచ్ఎస్ నాచుపల్లి ద్వితీయ స్థానం సాధించారు. వాలీబాల్ అండర్ 14 బాలికల విభాగంలో వాసవి హై స్కూల్ నాచుపల్లి ప్రథమ, జడ్పిహెచ్ఎస్ నమిలికొండ ద్వితీయ స్థానం ,అండర్ 14 బాలుర విభాగంలో జడ్పిహెచ్ఎస్ నాచుపల్లి ప్రథమ, జడ్పిహెచ్ఎస్ బాలికలు కొడిమ్యాల ద్వితీయ స్థానం సాధించారు. అండర్ 17 బాలికల విభాగంలో జడ్పిహెచ్ఎస్ నాచుపల్లి ప్రథమ, టీజీఎమ్ఎస్ కొడిమ్యాల ద్వితీయ స్థానం సాధించారు. అండర్ 17 బాలుర విభాగంలో టీజీఎంఎస్ కొడిమ్యాల ప్రథమ, జడ్పీహెచ్ఎస్ నాచుపల్లి ద్వితీయ స్థానం పొందారు. వాలీబాల్ విభాగంలో అండర్ 14 బాలికలు జడ్పీహెచ్ఎస్ పూడూరు ప్రథమ, జడ్పిహెచ్ఎస్ నమిలికొండ ద్వితీయ , అండర్ 14 బాలుర విభాగంలో జడ్పీహెచ్ నమిలికొండ ప్రథమ, టిజిఎమ్ఎస్ కొడిమ్యాల ద్వితీయ స్థానం సాధించారు. అండర్ 17 బాలికల విభాగంలో జడ్పిహెచ్ఎస్ నమిలికొండ ప్రథమ, కేజీబీవీ కొడిమ్యాల ద్వితీయ స్థానం సాధించారు. అండర్ 17 బాలుర విభాగంలో జడ్పిహెచ్ఎస్ నమిలికొండ ప్రథమ ,టిజిఎమ్ ఎస్ కొడిమ్యాల ద్వితీయ స్థానం సాధించారు .విజేతలకు ఎంపీడీవో స్వరూప ,ఎస్సై సౌధం సందీప్ ,ఎంఈఓ అయిత శ్రీనివాస్ ,మండల కన్వీనర్ బూట్ల రాజా మల్లయ్య లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప ,ఎస్సై సౌధం సందీప్, ఎంఈఓ అయిత శ్రీనివాస్, ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్ బూట్ల రాజా మల్లయ్య, జెడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. విజయేంద్ర, ఫిజికల్ డైరెక్టర్లు లక్ష్మీ రామ్ నాయక్ ,బీరయ్య, శివకృష్ణ ,అనుప రెడ్డి ,గంగాజల ,అఖిల ,మేఘన ,నాగరాజు, హబీబ్ అహ్మద్, ప్రదీప్, సీనియర్ క్రీడాకారులు రాపర్తి లక్ష్మణ్, ఎం. రాజులతో పాటు .ఉపాధ్యాయులు, వంగపల్లి సంపత్ కుమార్ హామీదుల్లా ఖాన్ ,సురేష్ దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ కింద 39 మందికి రూ.10.40 లక్షలు మంజూరు

-గుండ్లపల్లిలో చెక్కుల పంపిణీ

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16:

గన్నేరువరం మండలానికి చెందిన 39 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 10,40,500 రూపాయలు విలువ చేసే చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. మండలంలోని గుండ్లపల్లి గ్రామంలోగల రైతు వేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వీటిని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగా సీఎంఆర్ఎఫ్ నిధుల మంజూరు కోసం ఎదురు చూడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వెనువెంటనే నిధులు మంజూరు చేస్తూ పేదలకు చేదోడువాదోడు నిలుస్తోందన్నారు.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 19 విడుతలుగా చెక్కులు పంపిణీ చేశామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల తహశీల్దార్ నరేందర్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి,జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ అలువాల కోటి, మాతంగి అనిల్ తోపాటు పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. పరామర్శలు గన్నేరువరం మండలం ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. గన్నేరువరం గ్రామశాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి పెద్దమ్మ చింతల వజ్రమ్మ, మాదాపూర్ గ్రామ కాంగ్రెస్ నేత గొడుగు స్వామి తండ్రి అయిలయ్య, గునుకుల కొండాపూర్ లో న్యాలపట్ల నర్సవ్వ మరణించగా, వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శించిన వారిలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కోర్టు వినూత్న తీర్పు



డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ నిందితునికి సామాజిక సేవతో పాటు జరిమాన

మహబూబునగర్ సెప్టెంబర్16

మహబూబ్ నగర్ పట్టణంలో మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తిపై గౌరవనీయ న్యాయస్థానం వినూత్నమైన తీర్పును ఇచ్చింది. శిక్ష అనేది కేవలం దండన మాత్రమే కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలనే ఉద్దేశంతో, సామాజిక సేవ రూపంలో శిక్షను విధించింది. ఈ తీర్పును మహబూబ్ నగర్ ట్రాఫిక్ పోలీసులు అమలు చేశారు. 2025 ఆగస్టు 24న సాయంత్రం బోయపల్లి రహదారిపై ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీలలో మొతినగర్, మహబూబ్ నగర్కు చెందిన రాఘవేందర్ (తండ్రి వెంకట్రాములు) మద్యం సేవించి మోటర్ సైకిల్ నడుపుతూ పట్టుబడ్డాడు.ఈ కేసులో ఈ రోజు ఉదయం గౌరవనీయ 2వ తరగతి కోర్టు, స్పెషల్ జడ్జి డి.నిర్మలా నిందితుడికి రెండు రోజుల సామాజిక సేవ తో పాటు %=ం%.2000/- నగదు జరిమానా విధించారు, సామాజిక సేవ (కమ్యూనిటీ సర్వీస్) అనగా ప్రధాన కూడళ్లలో ప్లకార్డులు పట్టుకొని వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, దీని వల్ల కలిగే నష్టాలను వివరించాలని ఆదేశిస్తూ శిక్ష విధించారు. మహబూబ్ నగర్ ట్రాఫిక్ పోలీసులు ఈ తీర్పును అమలు చేసి, పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నిందితుడు సామాజిక సేవ నిర్వహించేలా చర్యలు చేపట్టారు.

## ఈ లోకానికి పరిచయం చేసిన తల్లి మృతి....బాబును జన్మనిచ్చి అనాధగా మిగిలే

-పాల కోసం గిక్కు గిక్కుమని ఏడుస్తున్న బాబు..

దాతలు ఎవరైనా కు ఆదుకోవాలి

-మీ మెస్రం శేఖర్ బాబు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-సెప్టెంబర్ 16 :-

అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని సిరికొండ మండల పరిధిలోని వాయిపేట్ గ్రామానికి చెందిన తోడసం యెత్మ బాయ్ భీంరావ్ గర్భిణీ మహిళ డెలివరీ అయి ఆరోగ్యం బాగాలేక రిమ్స్ లో మృత్యువుతో పోరాడి ప్రాణాలు వదిలారు రెండు రోజుల పసి బాబును జన్మనిచ్చి అనాధగా చేసి వెళ్లిపోయారు వారి కుటుంబాల కోరిక మేరకు దీనస్థితిలో ఉన్న



బాబును సహాయం చేయాలని వేడుకుంటున్న సందర్భంలో బాబుకు జీవించడానికి అమ్మ పాలు కావాల్సిన చోట మనం అమ్మానాన్నలుగా తోడుగా అండగా నిలబడవలసిన అవసరం వచ్చింది కాబట్టి మానవత్వ దృక్పథంతో సేవాభావంతో బాబు కోసం చిన్నగా ఆర్థిక సహాయం చేద్దాం కొత్త జీవితంలో వెలుగులు చూపిద్దాం సదా మీ సేవలో మీరే దైవసమణులు సహాయం చేసే నంబర్లు 9490087613 మెస్రం షేకోరావు 8978597807 కొట్నాక్ భారీక్ రావు కేస్లాపూర్ మీరు చేసే సహాయం 100% బాబుకు చేరుతుంది ఇదే నమ్మకం బాధ్యత భరోస మీ మెస్రం శేఖర్ బాబు

# సెప్టెంబర్ 17 విలీనము కాదు, విమోచన కాదు. తెలంగాణ విద్రోహ దినముగా. సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)పార్టీ భావన

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17.**

బోధన్ పట్టణంలోని మంగళవారం నాడు తాలూకా రైస్ మిల్ అసోసియేషన్ భవన్ లో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ బోధన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదస్సులో డివిజన్ కమిటీ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 విలీనము కాదు నాడు నైజాము నిరంకుశ పాలన క్రింద ప్రజలు అనేక బాధలకు, ఇబ్బందులకు, హింసలకు గురయ్యారని ఇక్కడ నిరంకుశ, ఫ్యూడల్ ప్రభుత్వం దారుణమైన అనిచివేతను అమలు చేసిందని అన్నారు. ఎలాంటి పౌర ప్రజాతంత్ర హక్కులు లేకుండేనని గ్రామీణ ప్రజలు ముఖ్యంగా దళిత వెనుకబడిన వర్గాల వారు నిజాం ప్రభుత్వ అధికారుల ముందు భూస్వాముల పటేల్ పట్వారిల ముందు తమను తాము కించపరుచుకుంటూ, నీచ పరుచుకుంటూ సంబోధించుకునే స్థితికి దిగజార్చపడ్డారని నీ బాంచన్ దొరా, నీ గులాపొణ్ణి దొరా, నీ కాళ్లు మొక్కుతా దొరా అని సంబోధించుకునేవారని దొరా అని పిలువకుండా మాట్లాడే వారు కాదని ప్రతి తెల్ల బట్టలవాన్నీ చూసి జడ్సుకు నే స్థితికి నెట్టబడ్డారని సుదీర్ఘ అణిచివేత వల్ల తెలంగాణ ప్రజలు తమ వ్యక్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని ఈ విధంగా కోల్పోయారని వివరించారు. ఈ విధంగా నిజాం పాలనలో అనేక దొంతరాల భూస్వాములు ఉండేవారని భూస్వాములను దేశ్ ముఖ్ లు, దేశ్ పాండ్యాలు, జాగిర్దారులు అని పిలిచేవారని వీరు నిజాం నవాబుకు నియమిత పన్నును చెల్లించి ప్రజల దగ్గర నుండి వారి ఇష్టమొచ్చినంత మొత్తాన్ని పన్నుగా వసూలు చేస్తుండే వారని, అన్నారు.



తెలంగాణలో10వేల గ్రామాలలో 2,600 వరకు జాగీరు గ్రామాలుగా ఉండేవని, మిగతా గ్రామాలు నైజాము ప్రత్యక్ష పరిపాలన కింద ఉండేవని వీటిని ఖాల్సా అనేవారు 646 గ్రామాలు నిజాం కుటుంబ ఖర్చులకోసం కేటాయించబడ్డాయని ఈ ప్రాంతాన్ని సర్ఫే కాస్ అని పిలిచేవారని ఈ గ్రామాల నుండి వచ్చిన ఆదాయమంతా నిజాం కుటుంబానికి పోయేదని తెలిపారు. రాష్ట్ర ఆదాయం నుండి సంవత్సరానికి రెండు కోట్లు నిజాం కుటుంబ ఖర్చులకు చెల్లించబడేదని వివరించారు. విసునూరు దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డికి 40 వేల ఎకరాల భూమి, సూర్యపేట దేశ్ ముఖ్ కు 20వేల ఎకరాలు, బాబా సాహెబ్ పేట దేశ్ ముఖ్ కు 10 వేల ఎకరాలు, కల్లూరు దేశ్ ముఖ్ కు లక్ష ఎకరాల భూమి, జన్నారెడ్డి ప్రతాపరెడ్డికి లక్ష 50 వేల ఎకరాల భూమి, 5వేల ఎకరాలు కు పైగా భూమి కలిగిన భూస్వాములు ఇంకా చాలామంది ఉండేవారని 500 ఎకరాలకు పైగా భూమి కలిగిన భూస్వాములు 550 మంది ఉండేవారని 1951 నాటి ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని, తెలియజేశారు. నిజాము ప్రత్యక్ష పాలన ప్రాంతంలో కన్నా జాగీరులలో దోపిడీ అణచివేతలు ఎక్కువగా ఉండేవని వీటికి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ నాయకత్వంలో ప్రజలందరూ సంఘటితమై అనేక పోరాటాలను చేసి 3వేల గ్రామాలలో పది లక్షల ఎకరాల భూస్వాముల భూములను ప్రజలు పంపిణీ చేసుకున్నారని (దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు కూడా ఇన్ని లక్షల ఎకరాల భూమిని పాలకులు పంపిణీ చేయలేదు.) అయితే ఇక్కడ జరుగుతున్న తెలంగాణ పోరాటాన్ని చూసిన నాటి ప్రధాని నెహ్రూ,హోమ్ మంత్రి పటేల్ లు ఇది ఇట్లాగే కొనసాగితే భారతదేశంలోని దేశ్ ముఖ్ లు, దేశాయి లు, భూస్వాముల భూములన్నింటినీ పేద ప్రజలందరూ హస్త గతం చేసుకుంటారని భయంతో నైజాముతో లోపాయికారిగా మాట్లాడి 1948 సెప్టెంబర్ 17న భారతదేశ సైన్యానికి నైజాము లొంగిపోయినట్లుగా ప్రకటించారని, కుట్రపూరితంగా వ్యవహరించారని. ఆ తర్వాత ఇక్కడికి వచ్చిన సైన్యాలు తెలంగాణలోని కమ్యూనిస్టు నాయకులపై కార్యకర్తలపై ప్రజలపై పాశ వికమైన దాడులను కొనసాగించి 4వేల మందిని పొట్టన పెట్టుకున్నారని, అనేకమంది జై ళ్లలో నిర్బంధించబడ్డారని, పోరాటాలు చేసి సాధించుకున్న 3వేల గ్రామాలలోని 10 లక్షల ఎకరాల భూములను తిరిగి భూస్వాములకే అప్ప చెప్పారని నిరంకుశ నైజామును దేశ్ ప్రముఖ్ గా బిరుదునిచ్చి గౌరవించారని అందుకే సెప్టెంబర్ 17 విద్రోహ దినమన్నారు.ఈ కార్యక్రమంలో బోధన్ సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ ,పట్టణ నాయకురాలు బీపాషా బేగం,డి.పోశెట్టి, డి. నాగేశ్వర్, బి ఓ సి నాయకులు జి. గౌతమ్, సలీం, కాజా, శంకర్, యాదమ్మ, లక్ష్మి, పద్మ మరియు వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కె జి బి వి ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

-మోడల్ స్కూల్ టీచర్లకు పదోన్నతులివ్వాలి

-డి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి

**దేవరుప్పుల, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక):**

అన్ని రకాల అర్హతులను కలిగి, ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్న కె జి బి వి ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా మంగళవారం దేవరుప్పుల లోని కస్తూర్బా గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా పని చేస్తున్నప్పటికీ కేజీబీవీ ఉపాధ్యాయులకు తక్కువ వేతనం చెల్లించడం అన్యాయమన్నారు. ప్రభుత్వ



ఉపాధ్యాయులతో సమానంగా అన్నిరకాల సెలవులు వాడుకునే అవకాశం కూడా లేకపోవడం దారుణమన్నారు. వారికి టైమ్ స్కేల్ వర్తింపజేస్తూ మినిమం బేసిక్ పే చెల్లించాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులకు సి ఆర్ టి లతో సమానంగా వేతనం చెల్లించాలన్నారు. కె జి బి వి పాఠశాలల్లో కేర్ టేకర్లను నియమించాలన్నారు. సమస్యలను పరిష్కరించాలని కె జి బి వి ఉపాధ్యాయులు చేసిన సమ్మె కాలానికి వేతనం చెల్లించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వారికి 010 పద్దు కింద వేతనం చెల్లించాలని, సర్వీస్ రూల్స్ రూపొందించి అమలు చేయాలన్నారు. అంతేకాకుండా వారికి పదోన్నతులివ్వాలని, కారుణ్య నియామకాలకు అవకాశం కల్పించాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం డి షరీఫ్, ప్రధాన కార్యదర్శి ఇప్ప రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చొక్కయ్య, శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి దూడయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాసాచారి, పాలకుర్తి మండల బాధ్యులు కమలాకర్ రెడ్డి, దేవరుప్పుల మండల బాధ్యులు ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ








-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి సెప్టెంబర్ 16 తెలంగాణ పత్రిక**

నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలించిన కలెక్టర్, భోజనం నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు సేకరించారు. అనంతరం లాబొరేటరీ, స్కానింగ్ కేంద్రం, ఇన్‌వార్డు, అవుట్‌వార్డు, ఆపరేషన్ థియేటర్, ఓపి వార్డు, బాలింతల వార్డులను సందర్శించి రోగుల పరిస్థితి, అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులకు పలు సూచనలు చేస్తూ గర్భిణీలకు, బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలు సమయానికి అందించాలన్నారు. ప్రసవాల సమయంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగులతో మృదువుగా, శ్రద్ధగా వ్యవహరించి, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి రోగుల విశ్వాసాన్ని నిలబెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆసుపత్రి పర్యవేక్షకులు సరోజ, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

-కొత్తగూడెంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే కూనంనేని తో కలిసి పంపిణీ చేసిన కొత్వాల

**కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి,ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు చేసి వారి సొంతింటి కలను నెరవేర్చిందని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ,కొత్తగూడెం మున్సిపాలిటీల,ఇందిరమ్మ ఇంటి, లబ్ధిదారులకు నియోజకవర్గ శాసనసభ్యులు,కూనంనేని సాంబశివరావు, తో కలిసి,కొత్వాల, పంపిణీ చేశారు.,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. 5 లక్షల రూ// ఇందిరమ్మ ఇంటికి మంజూరు చేసి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చారిత్రాత్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు, మున్సిపల్ కమిషనర్ కే, సుజాత,ఆర్ డి ఓ మధు, ఎమ్మార్వో. పుల్లయ్య,జిల్లా సిపిఐ కార్యదర్శి షాబీర్ పాషా, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,వై వెంకటేశ్వరరావు,ఉండేటి శాంతి వర్ధన్,దారా చిరంజీవి, సొసైటీ డైరెక్టర్ ఎర్రంశెట్టి మధు,లక్ష్మణ్ సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి



**వెల్గటూర్ సెప్టెంబర్ 16(తెలంగాణ పత్రిక )**

ఉమ్మడి వెల్గటూర్ మండలంలో సంక్షేమ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక -జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోటిలింగాల కోటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పుదారి రమేష్,ధర్మకర్త గుమ్ముల వెంకటేష్,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, అధికారులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసిన కొడిమ్యాల మండల నాయకులు

-శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పలు అభ్యర్థనలు

**కొడిమ్యాల సెప్టెంబర్ 16. తెలంగాణ పత్రిక.**



కొడిమ్యాల మండలానికి చెందిన నాయకులు జగిత్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా ఇటీవలే నియమితులైన బి. రాజా గౌడ్ ని.మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా సహచట్టం అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్, బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి కిషన్ గౌడ్ లు జాయింట్ కలెక్టర్ కు శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటం బహూకరించి సత్కరించారు.అనంతరం నాయకులు జాయింట్ కలెక్టర్‌కు పలు అభ్యర్థనలు చేశారు.ముఖ్యంగా సమాచార హక్కు చట్టం. కింద మండల కార్యాలయాలలో ప్రజలు దాఖలు చేసే దరఖాస్తులకు అనవసరంగా ఆలస్యము కాకుండా, అవసరమైన సమాచారం సకాలంలో అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, రాబోయే బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా గ్రామాలలో వీధి దీపాల ఏర్పాటు,పండుగల క్రమంలో పారిశుద్ధ్యంపై దృష్టి వీటి కోసం పంచాయతీ కార్యదర్శులతో పాటు సంబంధిత అధికారులను ముందస్తుగా ఆదేశించాలని కోరారు.జాయింట్ కలెక్టర్ రాజా గౌడ్ ఈ సందర్భంగా నాయకులకు శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించేలా కార్యాలయాల పనితీరును మరింత ప్రభావవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి శిక్షణ

-ఈనెల 25లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.



**రాయికల్ సెప్టెంబర్ 16(తెలంగాణ ప్రతిక):**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో ప్రతిమ ఫౌండేషన్,జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సంయుక్తంగా మహిళలకు అందిస్తున్న టైలరింగ్, హోమ్ ఎయిడ్ హెల్త్,పురుషులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సుల్లో 3 నెలల పాటు ఉచిత వసతి,భోజన సౌకర్యంతో శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు.టైలరింగ్ కోర్సులో చేరడానికి చదవడం రాయడం వచ్చి ఉండాలని, హోం ఎయిడ్ హెల్త్,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి పదవ తరగతి ఉత్తీర్ణులై,వయస్సు 18 నుండి 30 సంవత్సరాలలోపు గల వారు ఈనెల 25వ తేదీలోపు 9963347142 ఫోన్ నెంబర్ యందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

## మండల పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక అధికారి పర్యటన

**సెప్టెంబర్ 16(తెలంగాణ ప్రతిక):**



ఏన్కూరు మండలంలో డిప్యూటీ సీఈఓ మండల పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక అధికారిని పీహెచ్ సి కొదుమూరి నాగ పద్మజ , మండల పరిధిలో సందర్శించి ఓపి రిజిస్టర్ లను మరియు రోజువారి టెస్ట్ ఫీవర్ సర్వే వివరాలను పరిశీలించడమైనది.డ్రై డే కార్యక్రమాలలో భాగంగా టిఎల్ పేట నందు జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు తరువాత పీకే బంజర గ్రామపంచాయతీ మరియు పైనంపల్లి తండా ను సందర్శించి గ్రామ ప్రజలలో పారిశుద్ధ్య నిర్వహణ విషయమై అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కె.గోపి, పంచాయతీ కార్యదర్శి, ఏన్కూరు సుస్మిత, పంచాయతీ కార్యదర్శి, పి.కె.బంజర గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా పాలన దినోత్సవం వేడుక



ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16:
ఏన్కూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు నేడు అనగా 17.09.2025 నా ఉదయం 09:45 నీ'' ప్రజా పాలన దినోత్సవం. పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమమునకు అందరూ సకాలంలో హాజరై కార్యక్రమమును జయప్రదము చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రంజిత్ కుమార్ తెలిపారు.అలాగే ప్రజా పాలన దినోత్సవం 2025 పురస్కరించుకొని ఉదయం 09: 50 నీ''తహసిల్దార్ కార్యాలయం నందు జాతీయ పతాక ఆవిష్కరణ జరుపబడును అందరూ సకాలంలో హాజరై కార్యక్రమమును జయప్రదము చేయాలని తహసిల్దార్ సి హెచ్ శేషగిరిరావు తెలిపారు.

## నాగన్నని పరామర్శించిన మట్టా దయానంద్



తల్లాడ, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)
తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమిశెట్టి నాగన్నని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి స్వగృహం నందు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య విషయాలను గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని చెప్పి ప్రభుత్వపరంగా ఎలాంటి సహాయమైనా చేస్తామని ఆరోగ్యపరంగా తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, కటికి కిరణ్ కుమార్, కేతేపల్లి భాస్కరరావు, నంబూరి మోహన్ రావు తదితరులు, పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణ తరగతుల వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

- యువతి యువకులు రాజకీయాలలోకి రావాలి.



దుబ్బాక, సెప్టెంబర్16(తెలంగాణ పత్రిక):
దుబ్బాక పట్టణ కేంద్రంలోని రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో అఖిల రాజు ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, రైస్ మిల్ అసోసియేషన్ దుబ్బాక ఆర్యవైశ్య సంఘం, మేడ్చల్ డిసిపి మధుకర్ స్వామి నేతృత్వంలో దుబ్బాకలో రాజకీయ నాయకత్వ శిక్షణ తరగతుల వాల్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20, 21 న రెండు రోజులు దుబ్బాక జరిగే రాజకీయ నాయకత్వ శిక్షణ తరగతులు పార్టీలకతీతంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. యువత రాజకీయాలకు రావాలి, రాజకీయాల్లో యువతీ యువకులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కూకట్ పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ, దుబ్బాక రైస్ మిల్ అసోసియేషన్ దుబ్బాక ప్రముఖ వ్యాపారవేత్త చింతరాజు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పడకంటి చింత నాగేందర్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మంద అనిల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుండెల్లి ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు నర్మేట యేసురెడ్డి, బిజెపి దుబ్బాక పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, బిఎస్పి దుబ్బాక నియోజకవర్గం ఉపాధ్యక్షులు బండ నర్సింలు, జర్నలిస్ట్ లు కుంబాల రవీందర్, కాల్వ లింగం, ఫౌండేషన్ ప్రతినిధి ఇనుప రవి, కంకణాల చంద్రం, కాసారం కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.ు

## నాగరాజ్ నాయక్ తల్లి దండ్రులని అభినందించిన ఎమ్మెల్యే

కల్లూరు, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)



కల్లూరు మున్సిపాలిటీ లోని వచ్చా నాయక తండాకు చెందిన బానోత్ పంతులు నాయక్, మారోణి దంపతుల జేష్ట కుమారుడు 2024 సివిల్స్ లో ఆల్ ఇండియా 697 వ ర్యాంక్ సాధించి ఐఆర్ఎస్ కీ ఎంపిక కావడంతో మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నాగరాజు నాయక్ పంతులు నాయక్ ని అభినందించారు. నాగరాజు నాయక్ విజయంలో రాజీవ్ సివిల్స్ అభయహస్తం పాత్ర కూడా ఉందని, యువత మంచిగా చదువుకొని, నాగరాజు నాయక్ ని ఆదర్శంగా తీసుకొని, తల్లిదండ్రులకి కల్లూరు కీ, పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## వృద్ధుల బాగోగులు చూడటం లేదని ఆర్డిఓ కి ఫిర్యాదు

- మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని అధికారులు విచారణ
- వృద్ధుల చట్టంపై అవగాహన

హుజురాబాద్ సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)
జమ్మికుంట మండల మాచినపల్లి గ్రామానికి చెందిన పర్లపెల్లి శంకర్ తండ్రి పర్లపెల్లి ఎల్లయ్య గత నాలుగు సంవత్సరాల క్రితం శంకర్ చనిపోవడం జరిగింది. శంకర్ భార్య గత సంవత్సరం నుండి ఎల్లయ్య పోషణ బాగోగులు చూడటం లేదని ఆర్డిఓ



కి ఫిర్యాదు చేయడం జరిగింది. నెలకు 5000/- రూపాయలు పోషణ నిమిత్తం ఇవ్వాలని కోడలు కి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయమై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని అధికారులు విచారణ చేపట్టారు. తన కోడలు ఆర్డీవో ఆదేశాలు అనుసరించడం లేనందున అధికారులు, ఆర్డీవో ఆదేశాలు అనుసరించాలి అని,తెలియజేస్తూ వృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఐ. సత్యనారాయణ, డివిసి కౌన్సిలర్ పద్మావతి మహిళా సాధికారత కేంద్రం,జెండర్ స్పెషలిస్ట్ ఈ శైలజ, పోలీస్ కానిస్టేబుల్స్ ఓ రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్
-ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలపై నర్సింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 16
జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ఐ ఎం ఏ హాల్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.విద్యార్థులు ర్యాగింగ్ వంటి అనైతిక చర్యలకు పాల్పడకూడదని, అలా జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు.విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని,ఒకరికి ఒకరు సహకరించుకోవాలని పిలుపునిచ్చారు.సీనియర్లు జూనియర్లకు ప్రోత్సాహం, మార్గనిర్దేశం చేయాలని కానీ భయపెట్టరాదని సూచించారు. ర్యాగింగ్ చేయడం ఒక పెద్ద నేరమని,అది బాధిత విద్యార్థుల మానసిక స్థితిపై తీవ్ర




ప్రభావం చూపుతుందని,ర్యాగింగ్ చేయడం వల్ల ఎంతోమంది విద్యార్థులు తమ చదువు,భవిష్యత్తు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు.అలాంటి పరిస్థితులు జగిత్యాల జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు.ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్‌లో పాల్గొన్న విద్యార్థులపై క్రిమినల్ కేసులు, జైలు శిక్ష,కాలేజీ నుండి బహిష్కరణ, స్కాలర్షిప్ రద్దు, ఉద్యోగ అవకాశాలు కోల్పోవడం వంటి తీవ్ర శిక్షలు తప్పవని విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రాంగణం సురక్షితంగా ఉండేందుకు ప్రతి విద్యార్థి సహకరించాలని,ర్యాగింగ్ అనే దుష్ప్రవర్తనకు చెక్ పెట్టి స్నేహపూర్వక వాతావరణంలో చదువు కొనసాగించాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్ బాధితులుగా మారితే ఎలాంటి భయం లేకుండా వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. అదేవిధంగా కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధ్యాపకులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ విద్యార్థులను ప్రశ్నలు అడిగి ర్యాగింగ్ వల్ల కలిగే పరిణామాలపై అవగాహనను పరీక్షించారు.సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, నర్సింగ్ కళాశాల సూపరింటెండెంట్ రాజ్ గోపాల్,అధ్యాపకులు,200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపవరం లో శ్రీ కృష్ణ ఉట్లు కొట్టు సంబరాలు

కోదాడ : సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)
శ్రీకృష్ణ దహి హండి ఉట్టి పండుగను సోమవారం కోదాడ మండలం గణపవరం గ్రామంలోని పెద్ద గొల్ల మరియు శ్రీ వరవర రంగనాయక స్వామి ఆలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఉట్లు కొట్టు పండుగ వేడుకల సంబరాలను నిర్వహించుటకు పెద్ద గొల్ల ఇంటి వద్ద నుంచి బయలుదేరి శ్రీ వరవర రంగనాయక స్వామి ఆలయం ముందు ప్రాంగణంలో శ్రీకృష్ణ ఉత్సవ సంబరాలను వేడుకలను ఘనంగా ఏర్పాటుచేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో కోలాటాలాడుతూ గ్రామంలో ఊరేగించారు. ఈ వేడుకల సందర్భంగా యువకులకు ఒక కర్రపై నూనె రాసి ఆ కర్రపై గారెలు కడతారు ఆ కర్రపై ఎక్కి గారెలు ఎవరు అందుకుంటారో ఆ విజేతలకు బహుమతులను అందజేస్తారు. ఈ వేడుకలో విజేతలు అయినటువంటి యువకులు కంపసాటి సంతోష్, గుండెబోయిన లక్ష్మీనారాయణ లకు ఆలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా గొల్ల పెద్దలు ఆలయ





అర్చకులను, మరియు ఆలయ చైర్మన్, గ్రామ పెద్దలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెద్ద గొల్లలు మాట్లాడుతూ. ఈ విధంగా కృష్ణాష్టమి పండుగ శ్రీకృష్ణుని జన్మదినాన్ని ఆయన లీలలు గుర్తు చేసుకుంటూ భక్తి ఉత్సాహాలతో ఘనంగా జరుపుకుంటామని, ఆ కృష్ణుని ఆశీస్సులతో గ్రామ ప్రజలు అందరూ బాగుండాలని కోరారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ వేడుకల సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని గోపికల వేషధారణలో ఉన్న పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, కోదాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి, గ్రామ ఇర్ల నారప్ప రెడ్డి, పోతురాజు గంగయ్య, కుంటి గొర్ల రవి, కుంటి గొర్ల భీముడు, కంపసటి నాగరాజ్, కుంటి గొర్ల నాగభూషత్, గడ్డం సతీష్, వట్టికూటి వెంకటేశ్వర్లు, మట్టపల్లి సైదులు,గడ్డం మొగిలి, కుంటి గొల్ల లింగరాజ్, గొర్ల భీముడు, నాగరాజు, రవి మరియు జాబిశెట్టి నాగ ప్రసాద్, బండి చిన్న కోటయ్య, సుమన్ రెడ్డి తదితరులు పెద్దలు నాయకులు యువకులు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## వైద్య విద్య సీటు సాధించిన రైతు బిడ్డ

-పేపర్ బాయ్ గా పనిచేస్తూ చదివి పేదింటి బిడ్డ

నంగునూరు, సెప్టెంబరు 16(తెలంగాణ పత్రిక):
పేపర్ బాయ్ గా పని చేసి చదువుకున్న కుర్రాడు వైద్య విద్యలో సీటు సాధించాడు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని మగ్ధుంపూర్ గ్రామానికి చెందిన బస్వరాజు అరవింద్ నీట్ లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ కోర్సు ప్రవేశాలకు సంబంధించిన తుది జాబితాలో అర్హత సాధించాడు. కష్టపడి చదివి తన కలని నిజం చేసుకున్నాడు. పేదరికం, కష్టాలు తన లక్ష్యానికి అడ్డు కాదని నిరూపించాడు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే చదివి వైద్య విద్య ప్రవేశ పరీక్ష నీట్ లో ఎంబీబీఎస్ సీటు సాధించి అందరికీ ఆదర్శంగా




నిలిచాడు. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అరవింద్ పదవ తరగతిని అక్కెనపల్లి మోడల్ స్కూల్‌లో చదివి 9.3 జీపీఏతో ఉత్తీర్ణత సాధించాడు. సిద్దిపేటలోని మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్మీడియట్లో 970 మార్కులతో కాలేజీలో రెండో ర్యాంక్ సాధించాడు. చిన్నతనం నుంచి డాక్టర్ కావాలనే లక్ష్యంతో పట్టుదలతో చదివాడు. రోజువారీ దినపత్రికలు గ్రామంలో వేస్తూ.. కుటుంబానికి చేదోడుగా నిలిచాడు. కష్టపడి చదివి నీట్ పరీక్షలో అర్హత సాధించి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సంపాదించాడు. మగ్ధుంపూర్ గ్రామం నుంచి డాక్టర్ కాబోతున్న మొదటి వ్యక్తి అరవింద్ కావడం విశేషం. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ, తాను డాక్టర్ అయ్యాక పేదలకు వైద్యం అందించి సేవ చేస్తానని తెలిపాడు. అరవింద్ విజయం పట్ల అతని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## బహుజనులకు గృహాల నిర్మాణం చేపట్టండి



సత్తుపల్లి, సెప్టెంబర్ 16 (తెలంగాణ పత్రిక)
భారతీయ యువ సేవా సంఘ్ (బివైఎస్ఎస్) యువ మోర్చా జాతీయ అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు గిరిజనులు, బహుజనులకు గృహాల నిర్మాణం కోసం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, భారత రాష్ట్రపతి కి విన్నప పత్రం సమర్పించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోని గిరిజన మరియు బహుజన మండలాల్లో సుమారు 70% కుటుంబాలు గుడిసెల్లో, వర్షాలతో దెబ్బతిన్న తాత్కాలిక ఇళ్లలో నివసిస్తున్నారని, భారీ వర్షాల వల్ల అనేక కుటుంబాలు ఇళ్లు కోల్పోయి, చాలా మంది ప్రమాదకర పరిస్థితుల్లో జీవిస్తున్నారని, ఇప్పటివరకు జిల్లా కలెక్టర్లు, మండల రెవెన్యూ అధికారులు, జిల్లా పరిషత్ అధికారులు, రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్, జాతీయ గిరిజన సంఘం వద్ద పలు వినతులు సమర్పించినా తగిన చర్యలు చేపట్టలేదని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మాత్రమే స్పందించి సంబంధిత అధికారులకు రాశారు, కానీ ఆ తరువాత ఎటువంటి చర్యలు ప్రారంభం కాలేదని, రాష్ట్ర ప్రభుత్వం తమ పార్టీ అనుచరులకు గృహాలు మంజూరు చేస్తూ, నిజమైన అర్హులైన గిరిజనులు, బహుజనులను నిర్లక్ష్యం చేస్తోందని విన్నపంలో ప్రస్తావించారని అందువల్ల మద్దిశెట్టి సామేలు కేంద్ర ప్రభుత్వాన్ని గౌరవప్రదంగా కోరారు.